


సురభారతీ సాంస్కృతిక గ్రంథమాల : త్రయోదశకుసుమము

సంస్కృత సూక్తిముక్తావళీ

సంకలనము :

డా॥ ఆర్. శ్రీహరి



సురభారతీసమితి

ఉస్మానియా యూనివర్సిటీ కాంపస్

హైదరాబాదు - 500 007

సంస్కృత సూక్తి ముక్తావళి
ప్రథమముద్రణము : 1986
ప్రతులు : 1000
వెల : రూ. 12 = 00

Samskrita Sukti Muktavali
First Edition 1986
1000 Copies
Price Rs. 12 = 00

కాపీలకు :
కార్యదర్శి
సురభారతీ సమితి,
ఉస్మానియా యూనివర్సిటీ కాంపస్
హైదరాబాదు-500 007

For Copies :
Secretary
Surabharati Samiti
Osmania University Campus
Hyderabad -500 007

ముద్రణ :
ఆర్. కె. ప్రింటర్స్
9-71, ద్వారకాపురం కాలనీ,
దిల్‌సుఖ్‌నగర్
హైదరాబాదు-500 660.

Printed at :
R. K. Printers
Dwarakapuram Colony
Dilsukhnagar
Hyderabad-500 660.

PREFACE

Surabharati Samiti proudly presents to the public the nineteenth publication. In this we have a collection of quotations from works of repute in Sanskrit. Even without realising it most of us in every life draw upon the wisdom of our ancient scholars and writers and quote their sayings. The Samiti felt that it would be of immense use to the students if many of these sayings are collected and printed in a single volume. The Samiti also feels that this will be useful not only to the students but public speakers and writers who will have a ready reference to the important quotations in this book. The quotations are arranged in alphabetical order so as to facilitate reference to the particular quotation needed.

In conformity with the policy of the Samiti that works in Sanskrit must be made available even to those who are not familiar with the Devanagari script the quotations are set down in Telugu script followed immediately by a translation. The work is the result of the untiring efforts of Dr. R. Sri Hari, Reader in Telugu, Universtiy of Hyderabad, who is also the Asst Secretary of the Samiti. The Samiti is grateful to him.

The Samiti hopes that this collection will be welcomed by the discerning public.

The Samiti hopes to bring out, in course of time, a much bigger collection of quotations with translation in English.

Hyderabad
6-3-1986

Alladi Kuppuswamy
president
Surabharati Samiti.

సురభారతీ సాంస్కృతిక గ్రంథమాల : త్రయోదశకుసుమము

సంస్కృత సూక్తిముక్తావళి

సంకలనము :

డా॥ ఆర్. శ్రీహరి



సురభారతీ సమితి

ఉస్మానియా యూనివర్సిటీ కాంపస్

హైదరాబాదు - 500 007

సంస్కృత సూక్తి ముక్తావళి

ప్రథమముద్రణము : 1986

ప్రతులు : 1000

వెల : రూ. 12 = 00

Samskrita Sukti Muktavali

First Edition 1986

1000 Copies

Price Rs. 12 = 00

కాపీలకు :

కార్యదర్శి

సురభారతీ సమితి,

ఉస్మానియా యూనివర్సిటీ కాంపస్

హైదరాబాదు-500 007

For Copies :

Secretary

Surabharati Samiti

Osmania University Campus

Hyderabad -500 007

ముద్రణ :

ఆర్. కె. ప్రింటర్స్

9-71, ద్వారకాపురంకాలనీ,

దిల్‌సుఖ్‌నగర్

హైదరాబాదు-500 660.

Printed at :

R. K. Printers

Dwarakapuram Colony

Dilsukhnagar

Hyderabad-500 660.

PREFACE

Surabharati Samiti proudly presents to the public the nineteenth publication. In this we have a collection of quotations from works of repute in Sanskrit. Even without realising it most of us in every life draw upon the wisdom of our ancient scholars and writers and quote their sayings. The Samiti felt that it would be of immense use to the students if many of these sayings are collected and printed in a single volume. The Samiti also feels that this will be useful not only to the students but public speakers and writers who will have a ready reference to the important quotations in this book. The quotations are arranged in alphabetical order so as to facilitate reference to the particular quotation needed.

In conformity with the policy of the Samiti that works in Sanskrit must be made available even to those who are not familiar with the Devanagari script the quotations are set down in Telugu script followed immediately by a translation. The work is the result of the untiring efforts of Dr. R. Sri Hari, Reader in Telugu, Universtiy of Hyderabad, who is also the Asst Secretary of the Samiti. The Samiti is grateful to him.

The Samiti hopes that this collection will be welcomed by the discerning public.


The Samiti hopes to bring out, in course of time, a much bigger collection of quotations with translation in English.

Hyderabad
6-3-1986

Alladi Kuppuswamy
president
Surabharati Samiti.

శ్రీః

సంస్కృత సూక్తిముక్తావళీ



అంకమారుహ్య సుప్తం హి హత్వా కిం నామ పౌరుషమ్ ? (హితో. 4)

ఒడిలో నిద్రపోతున్న వాణ్ణి చంపడం పౌరుషమా?

అంకురనిహితకుఠారః కతరో హి తరోః ఫలం లభతే (సూ.ము. 3-2)

మొక్కగా ఉన్నప్పుడే చెట్టును నరికివేస్తే పండ్లు ఎలా లభిస్తాయి!

అంగారః శతధౌతేన మలినత్వం న ముంచతి

బొగ్గును వందసార్లు కడిగినా దాని నలుపు పోదు కదా!

అంగుల్యగ్రం న తేనైవాంగుల్యగ్రేణ స్పృశ్యతే

ఒక వేలి కొనను ఆ వేలికొనతోనే స్పృశించలేము కదా!

అంగుష్ఠోదకమాత్రేణ భేకో మకమకాయతే

బొటనవ్రేలెడి నీళ్లకే కప్ప బెకబెకలాడుతుంది.

అంతర్గుడగుడాయతే బహిర్వక్తుం న శక్యతే

లోపలేమో గుడగుడలాడుతుంది. పైకి మాత్రం చెప్పలేడు.

అంతస్తాపో బహిః శీతమ్

లోపల వేడిమి. బయట చలువ (పైకి పత్తి, లోపల కత్తి)

అంధం తమః ప్రవిశంతి యేఽవిద్యాముపాసతే (ఈశో.)

అవిద్యను ఉపాసించేవాళ్లు కారు చీకటిలో ప్రవేశిస్తారు.

అంబుగర్భో హి జీమూతశ్చాతకైరభినంద్యతే (ర.వం. 17-60)

నీరు నిండుగా ఉన్న మేఘాన్నే చాతకపక్షులు ఆదరిస్తాయి.

అంబుని మజ్జంత్యలాబూని గ్రావాణః ప్లవంతే

నీటిలో సొరకాయలు మునిగిపోతున్నాయి. రాళ్లేమో తేలుతున్నాయి.
(గుండ్లు తేలుతున్నాయి. బెండ్లు మునుగుతున్నాయి.)

అంశుమానపి నోదేతి వినా నైశతమోహృతిమ్

రాత్రి అంధకారాన్ని భేదించకుండా సూర్యుడుకూడా ఉదయించలేడు.

అకాండపాతోపనతం కం న లక్ష్మీర్విమోహయేత్ ?

అనుకోకుండా వచ్చిన సంపద ఎవరికి కళ్లు కప్పదు ?

అకారణం విద్విషంతో లజ్జంతే న కథం ఖలు ?

నిష్కారణంగా ఇతరులను ద్వేషించేవాళ్లు ఎందుకు సిగ్గుపడరో !

అకారణద్వేషి మనోఽస్తి యస్య వై కథం జనస్తం పరితోషయిష్యతి ?

అకారణంగా ద్వేషించేవాణ్ణి సంతోషపెట్టడం ఎవరికి సాధ్యం?

అకాలమేఘవద్విత్తమకస్మాదేతి యాతి చ

సంపద, అకాలమేఘం మాదిరిగా అకస్మాత్తుగా వస్తూ ఉంటుంది. పోతూ ఉంటుంది.

అకాలే కృతమకృతం స్యాత్

అకాలంలో చేసినపని చేయనట్లే.

అకాలే దుర్లభో మృత్యుః (వా.రా. 5-25:12)

అకాలంలో మృత్యువు రావడం కష్టం.

అకించనః సుఖం శేతే

దరిద్రుడు సుఖంగా నిద్రపోతాడు.

అక్షీణః ఖలు దాక్షిణ్యకోశో మహతామ్. (హ.చ. 1 ఆ)

మహాత్ముల ఔదార్యమనే నిధికి తరుగు లేదు.

అక్షీణో విత్తతః క్షీణో వృత్తతస్తు హతో హతః. (మ.భార. 5-36-60)

ధనహీనుడు హీనుడు కాదు. చరిత్రహీనుడే హీనుడు.

అర్కే చేన్మధు విందేత కిమర్థం పర్వతం వ్రజేత్ ?

ఇంటిమూలనే తేనె దొరుకుతున్నప్పుడు కొండమీదికి ఎందుకు పోవాలి!

అగచ్ఛన్ వైనతేయోఽపి పదమేకం న గచ్ఛతి. (చా.నీ.)

నడవకపోతే గరుత్మంతుడైనా ఒక అడుగు ముందుకు పోలేడు.

అగ్నిదాహాదపి విశిష్టం వాక్పారుష్యమ్.

కఠినమైన మాట నిప్పుకన్నా ఎక్కువ బాధిస్తుంది.

అగ్నివైద్యమతః పరమ్.

అన్నివైద్యాలూ ఐన తరువాత అగ్నివైద్యం.

అఘం స కేవలం భుంక్తే యో పచత్యాత్మకారణాత్. (మ.స్మృ.)

తనకోసం మాత్రమే వండుకునేవాడు కేవలం పాపాన్నే భుజిస్తున్నట్లు.

అచేష్టమపి చాసీనం శ్రీః కంచిదుపతిష్ఠతి. (మ.భార. 3-209-11)

కొందరు ఏమీ చేయకుండా కూర్చున్నా వాళ్లను లక్ష్మి వరిస్తుంది.

అజితాత్మా నరపతిర్విజయేత కథం రిపూన్ ? (మ.భార; భీష్మ.)

తనను తాను అదుపులో ఉంచుకోలేని రాజు శత్రువులనెలా అదుపులో పెట్టగలుగుతాడు?

అజీర్ణే భోజనం విషమ్. (హితో.)

జీర్ణం కానప్పుడు భోజనం విషప్రాయమౌతుంది

అజ్ఞానినో జ్ఞానవిదో భవంతు. (స్కాంద.)

అజ్ఞానులు జ్ఞానవంతులౌదురుగాక !

అతథ్యస్తథ్యో వా హరతి మహిమానం జనరవః. (క.సా.)

జనంలో వ్యాపించిన అపవాదు సత్యమైనా, అసత్యమైనా గొప్పతనాన్ని దెబ్బ తీస్తుంది.

అతనుషు విభవేషు జ్ఞాతయః సంతు నామ. (అభి.శా. 5-8)

సంపదలున్నప్పుడు బంధువులుండటంలో విశేషం లేదు.

అతిథిదేవో భవ.

అతిథిని దేవునిగా భావించు.

అతిదుఃఖో నిర్దుఃఖః

చాలా దుఃఖాలున్నవాడు దుఃఖమే లేనివాడు. (నిండా మునిగినవానికి చలి ఉండదు.)

అతిపరిచయాదవజ్ఞా

అతిపరిచయం వల్ల అవమానం కలుగుతుంది.

అతిభుక్తిరతీవోక్తిః సద్యః ప్రాణాపహారిణీ.

అతిగా తినడం, అతిగా మాట్లడటం-ఇవి వెంటనే ప్రాణాలను తీసేస్తాయి.

అతివినయో ధూర్తలక్షణమ్.

అతివినయం చూపడం మోసగాని లక్షణం.

అతి సర్వత్ర వర్జయేత్.

అన్నింటా అతిని వర్జించాలి.

అతిస్నేహః పాపశంకీ.

అతిస్నేహం చెడును శంకిస్తూ ఉంటుంది.

అత్యుచ్ఛ్రయః పతనహేతుః.

పెరుగుట విరుగుట కొరకే.

అథ ప్రచ్ఛన్నపాపానాం శాస్తా వైవస్వతో యమః. (మ.భార. 5-3.)

రహస్యంగా పాపకార్యాల చేసే వాళ్లను యముడే శిక్షిస్తాడు.

అదానదోషేణ భవేద్దరిద్రః.

దానం చేయని దోషంవల్ల దరిద్రుడౌతాడు.

అద్యైవ కురు యచ్ఛ్రేయో వృద్ధః సన్ కిం కరిష్యసి ? (యోగ.)

మంచిపనిని ఇప్పుడే చెయ్యి. ముసలితనంలో ఏం చేస్తావు?

అధర్మవిషవృక్షస్య పచ్యతే స్వాదు కిం ఫలమ్ ? (క.సా.)

అధర్మమనే విషవృక్షానికి రుచ్యమైన పండ్లు పండుతాయా ?

అధనాః సధనాః సంతు.

దరిద్రులు ధనవంతులౌదురు గాక !

అధమాంస్తు న సేవేత య ఇచ్ఛేద్భూతిమాత్మనః. (మ.భా. 5-4-20)

ఉన్నతిని కోరేవాడు అధములను సేవించగూడదు.

అధీతేఽపి మహాభాష్యే వ్యర్థా సా పదమంజరీ.

"మహాభాష్యం" చదివితే ఇక "పదమంజరి" వ్యర్థమే.

అనతిక్రమణీయాని శ్రేయాంసి.

వచ్చిన మేలును కాదనగూడదు.

అనతిక్రమణీయా హి నియతిః

విధిని అతిక్రమించడం సాధ్యంకాదు.

అనధీతే మహాభాష్యే వ్యర్థా స్యాత్పదమంజరీ.

"మహాభాష్యం" చదవకపోతే "పదమంజరి" వృథా.

అనభ్యసనతో నశ్యత్యధీతం ధీమతామపి.

ఎంత మేధ ఉన్నా అభ్యాసం చేయకపోతే చదువుకున్న విద్య నశిస్తుంది.

అనభ్యాసే విషం శాస్త్రమ్. (చా.నీ.)

అభ్యాసం లేకపోతే శాస్త్రం విషతుల్యంగా కనిపిస్తుంది.

అనర్ఘమపి మాణిక్యం హేమాశ్రయమపేక్షతే.

ఎంత విలువైన మాణిక్యమైనా బంగారాన్ని ఆశ్రయించినప్పుడే శోభిస్తుంది.

అర్థినః ఖలు జనస్య అమృతమపి నిషిచ్యమానం ప్రాయేణ పరికల్పతే సంతాపాయ.

అవసరంలేనివానికి అమృతం పోసినా అది వానికి బాధనే కలిగిస్తుంది.

అనిత్యత్వాత్తు చిత్తానాం ప్రీతిరల్పేఽపి భిద్యతే. (వా.రా.)

మనస్సు అతిచంచలమైనది కనుక చిన్నవిషయాల్లో కూడా స్నేహం భంగం కావచ్చు.

అనాత్మని శ్రుతం నష్టమ్. (మ.భా. 5-7-40)

ఇంద్రియాలను జయించలేని వాని విద్య దండగ.

అనాథో దేవరక్షకః.

దిక్కులేని వానికి దేవుడే దిక్కు.

అనశనమతిథిం గృహే న వాసయేత్. (వి.స్మృ.)

భోజనం పెట్టకుండా అతిథిని ఇంట్లో ఉంచుకోగూడదు.

అనాశ్వాసితదుఃఖితే మనసి సర్వమసహ్యమ్.
ఊరట లేక మనస్సు బాధపడుతున్నప్పుడు ప్రతిదీ దుర్భరంగానే ఉంటుంది.
(అభి.శా. 5 అం.)

అనిర్వర్ణనీయం పరకళత్రం నామ.
ఇతరుల భార్యలను చూడరాదు.
(వా.రా.)

అనిర్వేదో హి సతతం సర్వార్థేషు ప్రవర్తకః.
నిరుత్సాహం లేనివాడే అన్నిపనుల్లో ప్రవర్తిస్తాడు.

అనిషిద్ధమనుమతమ్.
కాదనకపోతే అంగీకరించినట్లే.
(మ.భార.)

అనుకూలే హి దాంపత్యే ప్రతికూలం న కించన.
దాంపత్యం అనుకూలంగా సాగితే ప్రతికూలమనేదే ఉండదు.

అనుక్తమప్యూహతి పండితో జనః.
చెప్పని విషయాన్నికూడా పండితులు ఊహించగలుగుతారు.

అనుగృహ్ణాత్యసమర్థమేవ రాజా.
రాజు అసమర్థులనే దగ్గరికి తీస్తాడు.

అనుత్సేకః ఖలు విక్రమాలంకారః.
గర్వం లేకపోవడమే పరాక్రమానికి అలంకారం కదా!

అనుద్ధతాః సత్పురుషాః సమృద్ధిభిః.
సంపదలు కలిగినా సత్పురుషులు గర్వాన్ని పొందరు.

అనుపాసితవృద్ధానాం విద్యా నాతిప్రసీదతి.
పెద్దలను సేవించనిదే విద్య పూర్తిగా ప్రసన్నం(వశం) కాదు.

అనుహుంకురుతే ఘనధ్వనిం న హి గోమాయురుతాని కేసరీ. (శిశు.వ.16-25)
సింహం మేఘధ్వనిని విని గర్జిస్తుంది కాని నక్కల అరవులను విని కాదు కదా!

అమాద్యాని వాసో వసీత. (ఆ.ధ.సూ. 1-30-12)

అతిగా మెరిసే వస్త్రాలను ధరించగూడదు.

అనృతం జీవితస్యార్థే వదన్న స్పృశ్యతేఽనృతైః. (మ.భార. 7-190-47)

ప్రాణరక్షణ కోసం అసత్యమాడితే దోషం లేదు.

అన్నం న నింద్యాత్. (తై.త్తి.)

అన్నాన్ని నిందించగూడదు.

అన్నం న పరిచక్షీత. (తై.త్తి.)

అన్నాన్ని పరిహరించగూడదు.

అన్నస్య క్షుధితం పాత్రమ్.

ఆకలిగొన్నవాడే అన్నదానానికి పాత్రుడు.

అన్నేన క్షణికా ప్రీతి ర్యావజ్జీవం చ విద్యయా.

అన్నంవల్ల కలిగే తృప్తి క్షణికమైంది. విద్యవల్ల కలిగే తృప్తి జీవితాంతం ఉండేది.

అన్యదుప్తం జాతమన్యదిత్యేతన్నోపపద్యతే (మ.స్మృ. 5-63)

ఒక జాతి విత్తు విత్తితే మరోజాతిమొక్క మొలవడమనేది కుదరని మాట.

అన్యద్భుక్త మన్యద్వాంతమ్.

తిన్నదొకటి. వాంతి చేసుకున్నది మరొకటి.

అన్యవేశ్మస్థితాద్ధూమాన్న వేశ్మాంతరమగ్నిమత్. (తం.వా.)

ఇతరుల ఇండ్లలో పొగ ఉంటే మన యింట్లో నిప్పు ఉన్నట్లు కాదుకదా!

అపథే పదమర్పయంతి హి శ్రుతవంతోఽపి రజోనిమీలితాః. (ర.వం. 9-74)

ఎంతగా చదివినవాళ్లైనా రజోగుణప్రభావంవల్ల చెడుమార్గాన్ని తొక్కుతారు.

అపంథానం తు గచ్ఛంతం సోదరోఽపి విముంచతి. (అ.రా. 1-4)

చెడుమార్గంలో నడిచేవాణ్ణి సోదరుడు కూడా త్యజిస్తాడు.

అపయశో యద్యస్తి కిం మృత్యునా (సు.త్రి. 1-54)

అపకీర్తి మృత్యువుతో సమానం.

అపి చాపి హితః శ్వభ్రే కృతవిద్యః ప్రకాశతే. (మ.భా;శాంతి. 287-31)

విద్వాంసుడు ఎక్కడో మారుమూలన ఉన్నా ప్రకాశిస్తాడు

అపి ధన్వంతరిర్వైద్యః కిం కరోతి గతాయుషి !

ఆయుర్దాయం లేనప్పుడు వైద్యుడు సాక్షాత్తు ధన్వంతరియే ఐనా ఏం చేయగలడు?

అపుత్రస్య గతిర్నాస్తి.

పుత్రులు లేనివానికి ఊర్ధ్వలోకగతులు లేవు.

అపుత్రతా మనుష్యాణాం శ్రేయసే న కుపుత్రతా. (మా.పు. 72-7)

చెడ్డకుమారుడు ఉండడం కంటె కుమారులు లేకపోవడమె మేలు.

అపుత్రస్య గృహం శూన్యమ్.

పుత్రులు లేనివానికి ఇల్లంతా శూన్యమే,

అపృష్టోఽపి హితం వదేత్.

అడుగకున్నా హితం చెప్పాలి.

అప్రాప్తమనుశోచంస్తు ప్రాప్తేన న హి తుష్యతి.

మానవుడు లభించినదానికి సంతోషించక లభించనిదానికే బాధ పడుతుంటాడు.

అప్రియస్య చ పథ్యస్య వక్తా శ్రోతా చ దుర్లభః. (మ.భార. 5-5-15)

అప్రియమైనా హితాన్ని చెప్పేవాడూ, వినేవాడూ అరుదుగా ఉంటారు.

అభావే విరక్తిః.

లేనప్పుడు విరక్తి.

అభిగమ్యోత్తమం దానమ్

ఎదురుగావెళ్ళి ఇచ్చే దానం ఉత్తమమైంది.

అభినందంతి భూతాని వినాశే పాపకర్మణః. (వా.రా. 5-21.14)

పాపాత్ముడు మరణిస్తే అందరూ సంతోషిస్తారు.

అభివ్యక్తాయాం చంద్రికాయాం కిం దీపికాపౌనరుక్త్యేన ? (వి.క్ర. 3 అం)

వెన్నెల వచ్చిన తరువాత ఇక దీపమెందుకు?

అమంత్రమక్షరం నాస్తి.

మంత్రబీజముకాని అక్షరం లేదు.

అమితగుణోఽపి పదార్థో దోషేణైకేన నిందితో భవతి. (భా.వి. 1-79)

మంచిగుణాలు ఎన్ని ఉన్నా ఒక్కదోషంతో చెడ్డపేరు వస్తుంది.

అమిత్రాదపి సద్వృత్తమ్. (మ. స్మృ. 2-239)

సచ్ఛీలాన్ని శత్రువునుండైనా నేర్చుకోవాలి.

అమృతం క్షీరభోజనం

పాలతోడి భోజనం అమృతతుల్యం.

అమృతే కస్యారుచిర్భవేత్ ! (అ. సప్త.)

అమృతమంటే ఎవరికి అనిష్టం ?

అమేధ్యో వై పురుషో యదనృతం వదతి (శత.బ్రా. 1-1-1-1.)

అసత్యం చెప్పేవాడు అపవిత్రుడు.

అయం పటాటోపః కౌపీనరక్షణార్థః

ఈ పటాటోపమంతా గోచీని రక్షించుకోవడంకోసమే.

అయుజాక్షరం కుమార్యాః (ఆ.గృ.సూ. 6-15-11)

స్త్రీలపేర్లలోని అక్షరాలు బేసి సంఖ్యలో ఉండాలి.

అయోగ్యః పురుషో నాస్తి

దేనికీ పనికిరాని వాడు (లోకంలో) ఉండడు.

అరసికజనసంభాషణతో రసికజనేన వరం వాక్కలహః

సహృదయుడు కానివానితో మాట్లాడడం కన్నా సహృదయునితో వాదులాడుకోవడం మేలు.

అరసికేషు కవిత్వనివేదనం శిరసి మా లిఖ మా లిఖ మా లిఖ

రసికత లేనివాళ్ళకు కవిత్వం వినిపించే దుఃస్థితిని నా నుదుటిపై రాయకు రాయకు, రాయకు.

అర్కే చేన్మధు విందేత కిమర్థం పర్వతం వ్రజేత్ ?

జిల్లేడుచెట్టుపైనే తేనె దొరుకుతున్నప్పుడు పర్వతం వరకు ఎందుకు పోవాలి?

అర్థః సర్వ జగన్మూలమ్.

ధనమే లోకానికంతా మూలం.

అర్థమనర్థం భావయ నిత్యమ్. (భజ. 29)

ధనం అనర్థాలకు దారి దీస్తుందనే విషయం ఎప్పుడూ జ్ఞాపకముంచుకో.

అర్థవచ్చ విచిత్రం చ న శక్యం బహు భాషితుమ్ ! (మ.భా. 5-2-76)

అర్థవంతంగానూ, అందంగానూ ఎక్కువ మాట్లాడడం కష్టం.

అర్థస్య పురుషో దాసో దాసస్త్వర్థో న కస్యచిత్ (మ.భా. 6.43-71)

పురుషుడే ధనానికి దాస్యం చేస్తాడు. కాని ధనమెవ్వరికీ దాస్యం చేయదు.

అర్థాతురాణాం న గురుర్న బంధుః

ధనంపై ఆశ ఉన్నవాళ్లు గురువును కానీ, బంధువులను కానీ లెక్కించరు.

అర్థాతురో న గణయత్యపకర్ష దోషమ్.

ధనం మీద ఆశ ఉన్నవాడు నిందను లెక్కించడు.

అర్థో హి కన్యా పరకీయ ఏవ. (అభి.శా. 4 అం.)

ఆడపిల్ల ఇతరుల సొత్తే.

అర్థో హి యౌవనం పుంసాం తదభావశ్చ వార్ధకమ్. (క.సా. 1-6-116)

మానవులకు ధనమే యౌవనం. ధనం లేకపోవడమే ముసలితనం.

అర్ధో ఘటో ఘోషముపైతి నూనమ్.

సగం కుండ ఎప్పుడూ ధ్వనిస్తూనే ఉంటుంది (నిండుకుండ తొణకదు.)

అలమున్మత్తవచసి కావ్యదూషణోద్భావనేన

పిచ్చివాని మాటల్లో కావ్యదోషాలను చూపితే ఏం ప్రయోజనం?

అల్పం తుల్య శీలాని ద్వంద్వాని సృజ్యంతే. (ప్ర.నా. 1 అం.)

ఒకే స్వభావంకల దంపతులను బ్రహ్మ అరుదుగా సృష్టిస్తాడు.

అలసస్య కుతో విద్యా ? (చా.నీ.సా.)

సోమరికి చదువు వస్తుందా ?

అల్పక్లేశం మరణం, దారిద్ర్యమనంతకం దుఃఖమ్. (మృ.క.)

మరణించేప్పుడు కలిగే బాధ కొద్దిపాటిది, కాని దారిద్ర్యం వల్ల కలిగే బాధ అంతులేనిది.

అల్పవిద్యో మహాగర్వీ

కొద్దిగా చదువుతున్నవానికి గర్వమెక్కువ.

అల్పశ్చ కాలో బహవశ్చ విఘ్నాః

కాలమేమో కొద్ది. విఘ్నాలేమో అనేకం.

అల్పారంభః క్షేమకరః

కొద్దిగా ఆరంభించడం మంచిది.

అవస్థయా బలమబలోఽపి నీయతే (ఆ.చూ. 5 అం)

ఒక దశలో బలహీనుడుకూడా బలవంతుడౌతాడు.

అవిదితగుణాపి సత్కవిభణితిః కర్ణేషు వమతి మధుధారామ్.

సత్కవి పలుకులలోని గుణం తెలియకున్నా అది చెవిలో మధుధారను వర్షిస్తూనే ఉంటుంది.

అవిద్యః పురుషః శోచ్యః (మ.భా. 5-7)

విద్యరాని పురుషుడు శోచింపదగినవాడు.

అవిద్యాజీవనం శూన్యమ్.

విద్యరాని బ్రతుకు వ్యర్థం.

అవినీతా రిపుర్భార్యా

వినయం లేని భార్య శత్రువు.

అవ్యవస్థితచిత్తానాం ప్రసాదోఽపి భయంకరః. (స.వ.మా. 6-18)

నిలుకడలేని మనస్సు కలవాళ్ళు అనుగ్రహించినా భయమే.

అశక్తః సతతం సాధుః

చేతకానివాడు ఎప్పుడూ సజ్జనుడే.

అశక్తా ఏవ సర్వత్ర నరేంద్రం పర్యుపాసతే.

అన్నిటా అసమర్థులైనవాళ్లే రాజును సేవిస్తూ ఉంటారు.

అశక్తా గృహనిర్మాణే శక్తాస్తు గృహభంజనే (హి.తో.)

ఇల్లుకట్టే సామర్థ్యం లేదు కాని దాన్ని కూల్చే సామర్థ్యం మాత్రం వుంది.

అశాంతస్య కుతః సుఖమ్ ?

మనశ్శాంతి లేనివానికి సుఖమెక్కడిది?

అశుశ్రూషా త్వరా శ్లాఘా విద్యాయాః శత్రవస్త్రయః (మ.భా. 5-8.)

వినాలనే కోరిక లేకపోవడం, తొందర, ఆత్మశ్లాఘ-ఈ మూడూ విద్యకు శత్రువులు.

అశ్వారూఢాః కథం చాశ్వాన్ విస్మరేయుః సచేతనాః

గుర్రాన్ని ఎక్కినవాళ్లు గుర్రాన్ని ఎలా మరచిపోతారు.

అశ్మాపి యాతి దేవత్వం మహద్భిః సుప్రతిష్ఠితః (హితో.)

మహాత్ములు ప్రతిష్ఠించిన రాతికి కూడా దేవత్వం సిద్ధిస్తుంది.

అశ్వోఽపి మందురాబద్ధః సద్యో గర్దభతాం వ్రజేత్ (పా.లో.)

అదృష్టం చాలక పోతే గుర్రపుశాలలో కట్టిన గుర్రం కూడా గాడిదై పోతుంది.

అష్టాధ్యాయీ జగన్మాతాఽమరకోశో జగత్పితా

అష్టాధ్యాయి లోకానికి తల్లి. అమరకోశం తండ్రి.

అసంతోషస్య నాస్త్యంతః (మ.భా. 3-216-23)

అసంతృప్తికి అంతమనేది ఉండదు.

అసజ్జనాత్ కస్య భయం న జాయతే

దుర్జనులవల్ల అందరికీ భయమే.

అసత్యం జనరంజనమ్,

అసత్యం జనులను రంజింపజేస్తుంది.

అసదుచ్చైరపి ప్రోక్తః శబ్దః సముపశామ్యతి (మ.భా; భీష్మ)

ఎంత గట్టిగా అరచినా అసత్యం నిలువజాలదు.

అసమర్థోఽపి మహతామాశ్రయేణ విభాత్యలమ్.

పెద్దల ఆశ్రయం ఉన్నప్పుడు అసమర్థుడుకూడా శోభిస్తాడు.

అసాధ్యం సాధయత్యర్థం హేలయాభిముఖో విధిః (క.సా.)

విధి అనుకూలంగా ఉంటే అసాధ్యమైన పనికూడా సులభంగా సాధించవచ్చు.

అస్థిరే ధనయౌవనే.

ధనము, యౌవనము—ఈ రెండూ ఎప్పుడూ ఉండేవి కావు.

అహింసా పరమో ధర్మః (మ.భా. 3-207-74)

అహింసయే శ్రేష్ఠమైన ధర్మము.

అహింసైకా సుఖావహా (మ.భా. 5-1)

అహింస ఒక్కటే సుఖాన్ని కలుగజేసేది.

అహిరేవ హ్యహేః పాదాన్ విజానాతి న సంశయః (వా.రా. 5-42-9)

పాముకాళ్ళు పాముకే తెలుసు.

అహో తృష్ణా గరీయసీ

ఆశ ఎంతో బలీయమైనది.

అహో దురంతా బలవద్విరోధితా (కిరా. 1-23)

బలవంతులతోడి విరోధం కీడుకు కారణం.

అహో నిధనతా సర్వాపదామాస్పదమ్ (మృచ్ఛ. 1-14)

దారిద్ర్యమనేది అన్ని కష్టాలకూ మూలం.

అహృదయవచసామహృదయముత్తరమ్

హృదయం లేని ప్రశ్నలకు సమాధానాలు కూడా హృదయం లేనివే.

ఆంధ్రత్వమాంధ్రభాషా చ నాల్పస్య తపసః ఫలమ్. అప్ప.దీ.

ఆంధ్రుడుగా జన్మించడం, ఆంధ్రభాష నేర్చుకోవడం - గొప్ప తపస్సుకు ఫలము.

ఆకంఠజలమగ్నోఽపి శ్వా లిహత్యేవ జిహ్వయా

మెడబంటి నీళ్ళలో మునిగివున్నా కుక్క గతుకుతూనే నీళ్ళు త్రాగుతుంది.

ఆచారః కులమాఖ్యాతి వపురాఖ్యాతి భోజనమ్.

ప్రవర్తన వంశాన్ని, శరీరం ఆహారాన్ని తెలుపుతాయి,

ఆచారః ప్రథమో ధర్మః.

నియమంతో ఉండటమే మొదటి ధర్మం.

ఆచార్యదేవో భవ. (తైత్తి.)

ఆచార్యుణ్ని దేవునిగా భావించు.

ఆచార్యాణాం శతం పితా. (వ.ధ.సూ.)

తండ్రి వందమంది ఆచార్యులతో సమానం.

ఆచార్యోఽప్యనాచార్యో భవతి శ్రుతాత్పరిహరమాణః. (ఆ.ధ.సూ. 2-28)

ఏదో కారణం చూపుతూ బోధన చేయని ఆచార్యుణ్ణి వదిలిపెట్టాలి.

ఆజ్ఞా గురూణాం హ్యవిచారణీయా.

పెద్దల ఆజ్ఞ విచారింపవగనిది.

ఆతురే నియమో నాస్తి.

రోగికి నియమాలతో పని లేదు.

ఆత్మకృతానాం హి దోషాణాం నియతమనుభవితవ్యం ఫల
మాత్మనైవ కాదం.

తాను చేసిన తప్పుల ఫలితాన్ని తానే తప్పక అనుభవించాల్సి ఉంటుంది.

ఆత్మచ్ఛిద్రం న పశ్యంతి పరచ్ఛిద్రానుసారిణః.

ఇతరుల తప్పులెన్నేవాళ్ళు తమ తప్పులను గుర్తించరు.

ఆత్మజ్ఞానం పరం జ్ఞానమ్. మ.భార. 3-213-30

ఆత్మజ్ఞానమే ఉత్తమమైన జ్ఞానం.

ఆత్మవర్గహితమిచ్ఛతి సర్వః

ప్రతివాడూ తనవాళ్ళ హితాన్ని కోరుకుంటాడు.

ఆత్మార్థే కో న జీవతి ! (వేద .స్మృ. 4-21)

తనకోసం ఎవడు బ్రతుకడు !

ఆత్మా హ్యేవాత్మనో బంధురాత్మైవ రిపురాత్మనః. (మ.భా.5-2.)

తనకు తానే బంధువు, తనకు తానే శత్రువు.

ఆత్మేచ్ఛయా న శక్యముచ్ఛ్వసితుమపి.

ఏ ప్రాణీ తన యిష్టంతో ఊపిరికూడా పీల్చలేదు.

ఆనృశంస్యం పరో ధర్మః.

క్రూరత్వం చూపకపోవడమే ఉత్తమధర్మం.

ఆపదర్థం ధనం రక్షేత్. (మ.భార. 5-37-18)

కష్టాలు వచ్చినపుడు గట్టెక్కడానికి ధనాన్ని రక్షించుకోవాలి.

ఆపద్యపి చ కష్టాయాం భవేద్దీనో న కస్యచిత్. (వ్యాసుడు)

ఎంత కష్టకరమైన ఆపద వచ్చినా ఎవరిదగ్గరా దైన్యంతో ప్రవర్తించ గూడదు.

ఆపన్నార్తిప్రశమనఫలాః సంపదో హ్యుత్తమానామ్. (మే.సం. 1-57)

ఆపన్నుల బాధలను తీర్చడమే ఉత్తముల సంపదలకు ఫలం.

ఆపాతరమ్యా విషయాః పర్యంతపరితాపినః (కిరా. 11-12)

విషయసుఖాలు పైకి మనోహరంగానే కనిపించినా చివరికి బాధనే కలిగిస్తాయి.

ఆబ్రహ్మణః కృతాంతాదకుతోభయమస్పృహారాజ్యమ్

నిస్పృహ అనే రాజ్యంలో బ్రహ్మనుండి యమునిదాకా ఎవ్వరికీ భయపడాల్సిన అవసరముండదు.

ఆమ్రం ఛిత్వా కుఠారేణ నింబం పరిచరేత్తు కః ? (వా. రా. 2-35-16)

మామిడిచెట్టును గొడ్డలితో నరికివేసి ఎవడైనా వేపచెట్టును పెంచుతాడా?

ఆమ్రాన్ పృష్టః కోవిదారానాచష్టే

మామిడిచెట్టును గురించి అడిగితే కోవిదారవృక్షాన్ని గురించి చెపుతున్నాడు.

ఆయాతః ప్రవాహః కేన వార్యతే?

వచ్చిన వరదను ఎవరాపగలరు?

ఆయురన్నం ప్రయచ్ఛతి

ఆయుర్దాయమే జీవిక చూపుతుంది.

ఆయుర్యాతి క్షణే క్షణే

క్షణక్షణమూ ఆయుస్సు క్షీణిస్తూనే ఉంటుంది.

ఆరంభశూరాః ఖలు దాక్షిణాత్యాః.

దక్షిణదేశీయులు ఆరంభశూరులు.

ఆరాధితోఽపి నృపతిః పరిశంకనీయః

ఎంత సంతృప్తినొందిన రాజునైనా ఒకకంట అనుమానిస్తూనే ఉండాలి.

ఆరోగ్యం భాస్కరాదిచ్ఛేత్

ఆరోగ్యాన్ని సూర్యునినుండి కోరుకోవాలి.

ఆర్జవం హి కుటిలేషు న నీతిః

కుటిలుల విషయంలో ఋజుభావం చూపడం న్యాయం కాదు.

ఆర్తా దేవాన్ నమస్యంతి

ఆపదలు వచ్చినపుడు దేవతలను కొలుస్తారు.

ఆలస్యాదమృతం విషమ్

ఆలస్యం చేస్తే అమృతంకూడా విషమౌతుంది.

ఆవృత్తిః సర్వశాస్త్రాణాం బోధాదపి గరీయసీ

శాస్త్రాలను అర్థంచేసుకోవడంకంటే వాటిని నిరంతరం మననంచేస్తుండ
డమే గొప్పవిషయం.

ఆశయా కిమివ న క్రియతే ?

ఆశ కారణంగా మానవుడు చేయనిదేమిటి?

ఆశా యేషాం దాసీ తేషాం దాసాయతే లోకః

ఆశ ఎవరికి దాసి అవుతుందో వారికి లోకమంతా దాసులౌతారు.

ఆశావధిం కో గతః?

ఆశ యొక్క అంతాన్ని ఎవరు పొందినారు?

ఆశ్వాసితః పిశాచోఽపి భోజనేన — విక్ర. 2అం.

పిశాచం కూడా భోజనంతో తృప్తి పొందుతుంది.

ఆసంసారం జగత్యస్మిన్నేకా నిత్యా హ్యనిత్యతా (క. సా. 1-5-103)

ఈ లోకంలో శాశ్వతంగా నిలిచి ఉండేది అనిత్యత్వమే.

ఆహారే వ్యవహారే చ త్యక్తలజ్జః సుఖీ భవేత్

ఆహారవిషయంలోనూ, వ్యవహారవిషయంలోనూ సిగ్గుపడనివాడే సుఖపడతాడు.

ఇంద్రియాణామనుత్సర్గో మృత్యునోఽపి విశిష్యతే. (మ.భార. 5-7-51)

మృత్యువును జయించడంకన్నా ఇంద్రియాలను జయించడం గొప్ప విషయం.

ఇంద్రోఽపి లఘుతాం యాతి స్వయం ప్రఖ్యాపితైర్గుణైః. (పం.తం.)

తన గుణాలను తానే చెప్పుకుంటే ఇంద్రునంతటివాడు కూడా చులకనౌతాడు.

ఇంద్రియాణి ప్రమాథీని హరంత్యపి యతేర్మనః. (మ.భాగ. 7-12-7)

కలతపరచే స్వభావంకల ఇంద్రియాలు మహర్షుల మనస్సును కూడా ఆకర్షిస్తాయి.

ఇతరేంధనజన్మా యో ధూమః సోఽగురుసంభవో ధూపః. (ఆ.సప్త.)

అగురుగంధంవచ్చే పొగను మాత్రమే ధూపమంటాం. తక్కినవాటి పొగను కేవలం పొగ అంటాం.

ఇతో భ్రష్టస్తతో భ్రష్టః

ఇక్కడా చెడినాడు. అక్కడా చెడినాడు.(రెంటికీ చెడిన రేవడు.)

ఇతో వ్యాఘ్రస్తతో తటీ.

ఇటు పులి, అటు కొండచరియ (ఇటు నుయ్యి, అటు గొయ్యి)

ఇష్టం ధర్మేణ యోజయేత్.

ఇష్టమైనవాటిని ధర్మమార్గంతో కూర్చుకోవాలి.

ఇష్టాలాభే లబ్ధమేవేష్టమస్తు. (అభి.మా.)

ఇష్టమైనది లభించనప్పుడు ఉన్నవస్తువునే ప్రేమించాలి.

ఈశస్య కంఠలగ్నోఽపి వాసుకిర్వాయుభక్షకః.

శంకరుని కంఠంలో ఉన్నా వాసుకికి వాయువే భోజనం.

ఉత్సాహవంతః పురుషా నావసీదంతి కర్మసు.

ఉత్సాహవంతులకు కార్యసాధనలో కష్టమనేదే ఉండదు.

ఉదరనిమిత్తం బహుకృతవేషః. (భజ. 14)

మానవుడు వేసే నానావేషాలు పొట్టనింపుకోవడం కోసమే.

ఉదారచరితానాం తు వసుధైవ కుటుంబకమ్. (హితో.)

ఉదారహృదయులకు లోకమంతా తమ కుటుంబమే.

ఉత్తమస్య క్షణం కోపః.

ఉత్తముని కోపం క్షణికం,

ఉత్తరోత్తరేషాం మహోత్సవానాం కదాచిదపి న తృప్యంతి పుంసాం హృదయాని. (అ.రా. 1 అం)

నిరంతరం అభ్యుదయం కలుగుతూనే ఉన్నా మానవుల హృదయాలకు సంతృప్తి ఉండదు.

ఉత్తిష్ఠత, జాగ్రత, ప్రాప్య వరాన్నిబోధత.

అజ్ఞానం నుండి లేవండి. మేల్కొనండి. జ్ఞాన సంపన్నులను చేరి జ్ఞానాన్ని పొందండి.

ఉత్తీర్ణే చ పరే పారే నౌకాయాః కిం ప్రయోజనమ్ ?

అవతలి ఒడ్డు దాటిన తరువాత నావతో ఏం ప్రయోజనమ్?

ఉత్పద్యంతే ప్రలీయంతే దరిద్రాణాం మనోరథాః.

దరిద్రులకు కోరికలు కలుగుతూనే ఉంటాయి. అణగిపోతూనే ఉంటాయి.

ఉదరే భృతే కోశో భృతః.

ఆశలేనివానికి కడుపు నిండితే చాలు ఖజానా నిండినట్లే.

ఉద్యోగః పురుషలక్షణమ్.

ప్రయత్నంచేయడం పురుషుని లక్షణం.

ఉద్యోగినం పురుషసింహముపైతి లక్ష్మీః. (హితో.)

సంపద ప్రయత్నశీలుడైన పురుషశ్రేష్ఠున్నే వరిస్తుంది,

ఉద్వేజయతి సూక్ష్మోఽపి చరణం కంటకాంకురః. (ప్రచం. 2-26)

ముల్లు చిన్నదైనా కాలిని బాధిస్తుంది.

ఉన్నతో న సహతే తిరస్క్రియామ్.

గొప్పవాడు అవమానాన్ని సహించడు.

ఉపకారఫలం మిత్రమపకారోఽరిలక్షణమ్. (వా.రా. 4-8-21)

ఉపకారం చేయడం మిత్రుని లక్షణం. అపకారం చేయడం శత్రువుల లక్షణం.

ఉపకారస్య ధర్మత్వే వివాదో నాస్తి కస్యచిత్. (క.సా. 6-1-24)

ఉపకారం చేయడం ధర్మమనే విషయంలో ఎవరికీ వివాదం లేదు.

ఉపదేశో హి మూర్ఖాణాం ప్రకోపాయ న శాంతయే. (పం.తం.)

మూర్ఖులకు చేసే ఉపదేశం కోపాన్నే కలిగిస్తుంది కాని శాంతిని కలిగించదు.

ఉపనామయతి కరోఽన్నం రసాంస్తు జిహ్వైవ జానాతి.

అన్నం వందేది చేతులు. దాని రుచిని గ్రహించేది నాలుక.

ఉపయోగం తు ప్రీతిర్న విచారయిష్యతి. (హ.చ.)

ప్రేమ ఉపయోగాన్ని గురించి ఆలోచించదు.

ఉపాయమాస్థితస్యాపి నశ్యంత్యర్థాః ప్రమాద్యతః. (శి.వ. 2-60)

కార్యసాధనలో మంచి మార్గాన్నే అనుసరిస్తున్నా జాగరూకత లేకపోతే కార్యం ఫలించదు.

ఉపార్జితానాం విత్తానాం త్యాగ ఏవ హి రక్షణమ్. (హితో. 1-168)

సంపాదించిన ధనానికి త్యాగమొక్కటే రక్ష.

ఉప్యతే యద్ధి యద్బీజం తత్తదేవోపజాయతే. (మ.స్మృ. 5-63)

ఏ విత్తుకు ఆ మొక్కే మొలుస్తుంది.

ఉష్ట్రాణాం లగ్నవేలాయాం గర్దభాః స్తుతిపాఠకాః.

ఒంటెల పెండ్లికి గాడిదలు స్తోత్రపాఠకులు.

ఋణం కృత్వా ఘృతం పిబేత్.

అప్పు చేసైనా నెయ్యి తాగాలి.

ఋణకర్తా పితా శత్రుః.

అప్పుచేసిన తండ్రి కుమారునికి శత్రువు.

ఋద్ధియుక్తా హి పురుషా న సహంతే పరస్తవమ్. (వా.రా. 2-26-25)

ఉన్నతిని పొందిన పురుషులు ఇతరుల ప్రశంసను సహించరు.

ఋద్ధిశ్చిత్తవికారిణీ.

ఐశ్వర్యం చిత్తవికారాన్ని కలిగిస్తుంది.

ఏకః స్వాదు న భుంజీత. (మ.భార. 5-2-51)

రుచికరమైన పదార్థాన్ని ఒక్కడే తినగూడదు.

ఏకః సూతే కనకముపల స్తత్పరీక్షాక్షమోఽన్యః.

బంగారం పుట్టే శిల ఒకటి. దాన్ని పరీక్షించే శిల మరొకటి.

ఏకతః సర్వపాపాని మద్యపానం తథైకతః.

అన్ని పాపాలూ ఒక యెత్తు. మద్యపానం ఒకయెత్తు.

ఏకపుత్రమపుత్రం వై ప్రవదంతి మనీషిణః. (మ.భార. 5-147-18)

ఒకే పుత్రుడున్నవాడు పుత్రులు లేని వాడే అని పండితుల అభిప్రాయం.

ఏకమనుసంధిత్సతోఽపరం ప్రచ్యవతే.

ఒక వస్తువుకోసం ప్రయత్నం చేస్తుంటే మరొకటి జారిపోతుంది.

ఏకమాత్రాలాఘవేన పుత్రోత్సవం మన్యంతే వైయాకరణాః.

సూత్రరచనలో ఒక్క మాత్రాకాలం లాఘవం సిద్ధించినా వైయాకరణులు పుత్రుడు పుట్టినంతగా సంతోషిస్తారు.

ఏకశ్చార్థాన్న చింతయేత్. (మ.భా.5-1)

ఒక్కడే వ్యవహారాలను గురించి ఆలోచించగూడదు.

ఏకస్తపో ద్విరధ్యాయీ త్రిభిర్గీతం చతుఃపథమ్.

ఒంటరిగా తపస్సు చెయ్యాలి. ఇద్దరు కలిసి చదవాలి. ముగ్గురు కలిసి గానం చెయ్యాలి. నలుగురు కలిసి ప్రయాణం చెయ్యాలి.

ఏకస్తు కురుతే పాపం స్వజాతిస్తేన హన్యతే. (మ.భార. 4-15-4)

చెడు చేసేది ఒక్కడే ఐనా దానివల్ల జాతి అంతా నాశనమౌతుంది.

ఏకస్య శాటికయా కార్యమపరస్య మూల్యేన (ప్ర.యా. 3 అం.)

ఒకనికి వస్త్రం కావాలి. మరొకనికి ధనం కావాలి.

ఏకా క్రియా ద్వ్యర్థకరీ.

ఒకపని వల్ల రెండు లాభాలు.

ఏకామిషాభిలాషో హి బీజం వైరమహాతరోః.

పలువురికి ఒకే వస్తువుపై కోరిక ఉండడమే వైరమనే మహావృక్షానికి మూలం.

ఏకో న గచ్ఛేదధ్వానమ్.

ఒంటరిగా ప్రయాణం చేయగూడదు.

ఏష లోకస్వభావః, బహుపుత్రాణామేకస్మిన్పక్షపాతః.

తండ్రికి కుమారుల్లో ఒకనిమీద ఎక్కువప్రేమ ఉండటం లోకస్వభావం.

ఐశ్వర్యమదమత్తో హి నాపతిత్వా విబుధ్యతే. (మ.భార. 5-2-53)

ఐశ్వర్యమదంతో మునిగి ఉన్నవాడు పతనమైన తరువాతనే తెలివి తెచ్చుకుంటాడు.

కంకోలనింబకుటజా అపి చందనాః స్యుః? (సు.త్రి. 1-84)

కంకోలము, వేప కొండమల్లె-ఇవి చందనవృక్షాలౌతాయా?

కం శ్రీర్న దర్పయతి?

సంపదవల్ల ఎవరికి గర్వం రాకుండా ఉంటుంది.?

కః కం శక్తో రక్షితుం మృత్యుకాలే? (స్వ ద. 6 అం.)

మరణసమయం ఆసన్నమైనప్పుడు ఎవడు ఎవణ్ణి రక్షించగలుగుతాడు?

కః క్రీడతి సరోషేణ పంచవక్త్రేణ భోగినా? (వా.రా. 6-67-8)

కోపంతో ఉన్న సర్పంతో ఎవడు ఆడుకుంటాడు?

కః పరః ప్రియవాదినామ్? (హితో. 2-13)

ప్రియంగా మాట్లాడే వాళ్ళకు శత్రువులుంటారా?

కః శక్తిమానపి మృగాంకమూర్తిం శిలాపట్టకే పినష్టి? (బా.రా.)

ఎంత శక్తిమంతుడైనా చంద్రుణ్ని తెచ్చి శిలపై నూరగలడా?

కః సూనుర్వినయం వినా?

వినయంలేని పుత్రుడు వ్యర్థుడు.

క ఉష్ణోదకేన నవమాలికాం సించతి ? (అభి.శా.)

ఎవడు లేత మల్లెతీగెను వేడినీళ్ళతో తడుపదలుచుకుంటాడు?

కథం దీపికాం తమః కళంకయతి ?

చీకటి దీపాన్ని కళంకితపరుస్తుందా?

కథాఽపి ఖలు పాపానామలమశ్రేయసే. (శి.వ. 5-40)

పాపాత్ములను గురించి ముచ్చటించడం కూడా అనర్థానికి దారితీస్తుంది.

కథాఽపి ఖలు కామినీనాం చేతో విభ్రమయతి.

స్త్రీలను గురించిన ముచ్చటకూడా మనస్సును కలవరపరుస్తుంది.

కన్యాపితృత్వం ఖలు నామ కష్టమ్.

ఆడపిల్లతండ్రియై ఉండడంవల్ల ఎన్ని కష్టాలో!

కరీ చ సింహస్య బలం న మూషికా.

మృగరాజుబలం ఏనుగుకు తెలుస్తుందికాని ఎలుకకు తెలుస్తుందా?

కర్తవ్యం హి సతాం వచః. (క.సా. 3-1-11)

సజ్జనుల మాటను పాటించాలి.

కర్తవ్యమకృతం కర్మ సతాం మన్యుముదీరయేత్. (వా.రా. 5-5-102)

చేయవలసిన పనిని చేయకపోతే సజ్జనులకు కోపం కలుగుతుంది.

కర్మ జ్యాయో హ్యకర్మణః. (భ.గీ. 3-8)

ఏమీ చేయకుండా ఉండడం కంటే ఏదో ఒకపని చేస్తూ ఉండడం మేలు.

కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన. (భ.గీ. 2-47)

కర్మాచరణంలోనే నీకు అధికారం. ఫలాపేక్షలో ఎప్పుడూ అధికారం లేదు.

కలహే న సహాయః స్యాత్. (శు.నీ.)

కలహం పెరగడానికి సహాయపడవద్దు.

కవయః కిం న పశ్యంతి ?

కవులు దేనిని దర్శించజాలరు?

కలౌ పారాశరస్మృతిః.

కలియుగంలో పరాశరస్మృతిని అనుసరించాలి.

కశ్చిత్కర్మాణి కుర్వన్ హి న ప్రాప్యమధిగచ్ఛతి. (మ.భా. 3-209-11)

కష్టపడి పనిచేసినా కొందరు తమకు రావలసినదాన్ని పొందలేకపోతారు.

కష్టాదపి కష్టతరం పరగృహవాసః పరాన్నం చ

పరుల ఇండ్లలో నివసించడం, పరుల అన్నం తినడం-ఈ రెండూ చాలా కష్టాన్ని కలిగిస్తాయి.

కష్టః ఖలు పరాశ్రయః

ఇతరులను ఆశ్రయించి బ్రతకడం కష్టం కదా!

కస్మాద్భజంతి కవయో ధనదుర్మదాంధాన్ ? (మ.భాగ.)

ధనమదంతో కన్నుగానని వాళ్ళను కవులెందుకు సేవిస్తారో!

కస్మిన్ గ్రామే పునరనడుహాం కర్షణక్లేశహానిః ? (విశ్వ.చం. 52)

ఎద్దులకు భూమిని దున్నే బాధ ఏ ఊళ్ళోనైనా తప్పుతుందా!

కవ్యం న జనయతి హర్షం సత్కావ్యం మధురవచనం చ. (ఆ.సప్త.)

మంచి కావ్యమూ, తియ్యనిమాటా ఎవరికి ఆనందాన్ని కలిగించవు!

కస్య న భవతి చలాచలం ధనమ్ ? (మృ.క. 2-15)

అస్థిరమైన సంపద ఎవరికి కలుగదు?

కశ్చిదామ్రవణం ఛిత్వా పలాశాంశ్చ నిషించతి. (వా.రా. 2-73-8)

మామిడితోటను నరికి ఎవడైనా మోదుగుచెట్లను నాటుతాడా!

కష్టం ఖల్వనపత్యతా.

సంతానం లేకపోవుటం దుర్భరం కదా!

కష్టే ఫలీ.

కష్టపడేవాడే ఫలితాన్ని పొందుతాడు.

కస్తూరీ న మృగోదరవాసవశాద్విస్రతామేతి. (ఆ. సప్త.)

లేడి కడుపున ఉన్నంతమాత్రాన కస్తూరికి దుర్గంధం అబ్బదు కదా!

కస్య న స్వార్థ ఇష్టః ?

స్వార్థాన్ని ఎవరు కోరుకోరు ?

కస్య నేష్టమ్ హి యౌవనమ్ ?

యౌవనం ఎవరు కోరుకోరు?

కస్యైకాంతం సుఖముపనతం దుఃఖమేకాంతతో వా ?

లోకంలో ఎవరికి సుఖం మాత్రమే కలిగింది? ఎవరికి దుఃఖం మాత్రమే కలిగింది?

కాకాః కిమపరాధ్యంతి హంసైర్జగ్ధేషు శాలిషు ? (క.సా.)

హంసలు శాలిధాన్యాన్ని తింటే కాకులదా నేరం ?

కాచః కాచో, మణిర్మణిః.

గాజు గాజే, రత్నం రత్నమే.

కాణాదం పాణినీయం చ సర్వశాస్త్రోపకారకమ్.

కాణాదమూ (తర్కశాస్త్రమూ) పాణినీయమూ (వ్యాకరణమూ) అన్ని శాస్త్రాలకూ ఉపయోగపడే శాస్త్రాలు.

కాణేన చక్షుషా కిం వా ?

గుడ్డికన్ను ఉండి ఏం ప్రయోజనం ?

కా నామ మాతా పుత్రస్య అపరాధం న మర్షిష్యతి ? (ప్ర.నా.)

ఏ కన్నతల్లి కుమారుని తప్పును క్షమించకుండా ఉంటుంది?

కామరాగాగ్నిదగ్ధే తు ధర్మో హృది న రోహతి. (బు.చ. 23-29)

కామంతోనూ, రాగంతోనూ కలుషితమైన హృదయంలో ధర్మబీజం మొలకెత్తదు.

కామాః కష్టా హి శత్రవః. (కిరా. 11-35)

కోరికలు కష్టాలకు లోనుచేసే శత్రువులు.

కామాతురాణాం న భయం న లజ్జా. (సు.త్రి.)

కామాసక్తులకు భయమూ, సిగ్గూ ఉండవు.

కామార్తా హి ప్రకృతికృపణాశ్చేతనాచేతనేషు. (మే. సం.)

కామార్తులై [redacted] శ్శకు చేతనాచేతనజ్ఞానం ఉండదు.

కాయః కస్య న వల్లభః ?

ఎవరికి తమ శరీరం పట్ల ప్రీతి ఉండదు.

కారణాత్ ప్రియతామేతి ద్వేష్యో భవతి కారణాత్. (సు.భా.)

స్నేహితులూ, శత్రువులూ ఏదో ఒక నిమిత్తంవల్లనే ఏర్పడుతారు.

కార్యం బహుజనాయత్తం న హి ప్రాయేణ సిద్ధ్యతి. (అ.భి.మా.)

చాలామంది చేతుల్లో పడిన వ్యవహారం సాధారణంగా ఫలించదు.

కార్యం లఘు, ప్రయోజనం గురు.

పని కొద్దిది, కార్యం పెద్దది.

కాలే శ్రీ సాహసాంకస్య కే న సంస్కృతవాదినః ?

సాహసాంకుని (విక్రమార్కుని) కాలంలో సంస్కృతం మాట్లాడని వాళ్లెవరు?

కాలో హి దురతిక్రమః. (వా.రా. 5-16-3; 3-72-16; 3-69-21)

కాలమహిమను అతిక్రమించడం కష్టం.

కాలో హి బలవత్తరః.

కాలం బలీయమైనది.

కాలో హ్యయం నిరవధిర్విపులా చ పృథ్వీ.

కాలం అనంతమైనది. జగత్తు విశాలమైనది.

కా విద్యా కవితాం వినా ?

కవిత చెప్పలేని విద్య ఏమి విద్య?

కాశీగమనమాత్రేణ నాన్నంభట్టాయతే ద్విజః.

కాశికి పోయినంతమాత్రాన ప్రతి బ్రాహ్మణుడూ అన్నంభట్టు కాలేడు.

కాశ్మీరజస్య కటుతాఽపి నితాంతరమ్యా. (భా.వి. 1-70)

కుంకుమపువ్వు చేదుగా ఉన్నా అందంగానే ఉంటుంది.

కిం కుర్మః కం ప్రతి బ్రూమో గరదాయాం స్వమాతరి ?

కన్నతల్లే విషం పెడితే ఇక ఎవరితో చెప్పుకుంటాం? ఏం చేస్తాం?

కించిత్కాలోపభోగ్యాని యౌవనాని ధనాని చ.

యౌవనమూ, ధనమూ కొద్దికాలం మాత్రమే అనుభవించదగ్గవి?

కిం జీర్ణం తృణమత్తి మానమహతామగ్రేసరః కేసరీ? (సు.త్రి. 1-28)

అభిమానం ముప్పిరిగొన్న సింహం ఎండుగడ్డి తింటుందా?

కిం జీవితేన పురుషస్య నిరక్షరేణ ?

చదువురాని పురుషుని జీవితం వ్యర్థం.

కిం తదస్తి హి సంసారే పర్యంతవిరసం న యత్? (క.సా.)

అంతంలో విరసంగా మారనిది ప్రపంచంలో ఏదైనా ఉందా ?

కిం మర్దితోఽపి కస్తూర్యాం లశునో యాతి సౌరభమ్ ?

కస్తూరిలో వేసి మర్దనచేసినా ఉల్లిపాయకు సువాసన అబ్బుతుందా ?

కిం మహోరగవిసర్పివిక్రమో రాజిలేషు గరుడః ప్రవర్తతే ?

గొప్ప విషసర్పాలపైన పరాక్రమం చూపే గరుడుడు విషంలేని సాధారణ సర్పాలపై పరాక్రమం చూపుతాడా ?

కిన్ను ఖలు దర్దురా వ్యాహరంతీతి పృథివ్యాం దేవో వర్షితుం విరమతి ?

కప్పలు అరుస్తాయని ఇంద్రుడు భూమిపై వర్షించడం మానుకుంటాడా ?

కిమదూష్యం దుర్జనవచసామ్ ? (బా.రా. 2 అం.)

దుర్జనులకు దూషించదగనిదంటూ ఏముంటుంది ?

కిమదేయం మహాత్మనామ్ ? (మ.భార.)

మహాత్ములు ఈయలేనిది ఏమిటి ?

(బా.రా. 6 అం.

కిమసాధ్యం వై దక్షస్య ?

చాతుర్యంతో సాధింపలేనిదంటూ ఏముంటుంది ?

కిమార్ద్రకవణిజో వహిత్రచింతయా?

అల్లమమ్ముకునే వ్యాపారికి ఓడలతో ఏం పని ?

కిమివ హి మధురాణాం మండనం నాకృతీనామ్ ? (అభి. శా. 1-20)

సహజంగానే సుందరమైనవాటికి ఏది అలంకారం కాదు ?

కిమేతదపి వక్తవ్యం నివిష్టా నవతిః శతే ? (హి.తో. 51)

నూటిలో 'తొంభై' ఉంటాయని వేరే చెప్పాలా ?

కుకవిత్వం పునః సాక్షాన్మృతిమాహుర్మనీషిణః.

అర్థంలేని కవితలురాసే కవికావటం మరణం కాక మరేమిటి ?

కుకృత్యే కో న పండితః. (హితో.)

పాడుపనులు చేయటంలో ప్రజ్ఞ ఎవరికుండదు ?

కుగేహినీం ప్రాప్య గృహే కుతః సుఖమ్ ?

గయ్యాళి భార్యవల్ల సుఖమెక్కడిది ?

కుఠారచ్ఛేద్యతాం కుర్యాన్నఖచ్ఛేద్యం న పండితః.

గోళ్లతో పోయేదాన్ని గొడ్డలితో నరికేదాకా తేవడం విజ్ఞుని లక్షణం కాదు.

కుతో విద్యార్థినః సుఖమ్ ?

విద్యార్థికి సుఖమెక్కడిది ?

కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా న భవతి.

చెడ్డకుమారుడు ఉండవచ్చునేమోకాని చెడ్డ తల్లి మాత్రం ఉండదు.

కుప్యేత్ కో న యాచితః ?

యాచిస్తే ఎవరికి కోపం రాదు ?

కుబ్జక్లీబముఖో జనోఽపి భజతే పూజాం హి రాజాశ్రయాత్.

రాజాశ్రయం ఉంటే గూనివాడైనా, నపుంసకుడైనా, జనం గౌరవిస్తారు.

కుశిష్యమధ్యాపయతః కుతో యశః ?

జిజ్ఞాసలేని విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయునికి కీర్తి ఎక్కడిది?

కూపే పశ్య పయోనిధావపి ఘటో గృహ్ణాతి తుల్యం జలమ్. (సు.త్రి. 1-48)

కుండను బావిలో ముంచినా, సముద్రంలో ముంచినా నీరు సమంగానే వస్తుంది.

కృతఘ్నే నాస్తి నిష్కృతిః. (మ.భార; శాంతి. 172-25)

కృతఘ్నునికి ప్రాయశ్చిత్తం లేదు.

కృతార్థః స్వామినం ద్వేష్టి. (పం.తం.)

పని తీరినతరువాత యజమానితో కలహం పెట్టుకుంటారు.

కృతే కార్యే కిం ముహూర్తప్రశ్నేన ?

పని ముగిసినతరువాత ముహూర్తమడగటం ఎందుకు ?

కృతే చ ప్రతికర్తవ్యమ్. (వా.రా. 6-1-114)

ఉపకారం పొందినపుడు ప్రత్యుపకారం చేయాలి.

కృత్స్నమేకత్ర దుర్లభమ్.

అన్నీ ఒకచోట ఉండడం కష్టం.

కృశతాఽభిమతా దేహే పీనతా న తు శోఫతః.

శరీరంలో శోఫరోగం వల్ల వచ్చే బలుపు కన్నా సహజమైన కార్శ్యమే మెరుగు.

కృశే కస్యాస్తి సౌహృదమ్ ?

బలహీనునిమీద ఎవరికి ప్రేమ ఉంటుంది ?

కృషితో నాస్తి దుర్భిక్షమ్.

వ్యవసాయంవల్ల కరవు ఉండదు.

కేవలాఘో భవతి కేవలాదీ. (ఋగ్వే. 10–7–6)

తన పొట్టను మాత్రమే నింపుకునేవాడు పాపాన్నే ఒడిగట్టుకుంటాడు.

క్రైరజీర్ణభయాద్భ్రాతర్భోజనం పరిహీయతే ?

అజీర్ణమౌతుందని అన్నం తినడం ఎవరైనా మానేస్తారా ?

కో న తృప్యతి విత్తేన ?

ధనంవల్ల ఎవరికి సంతోషం కలుగదు ?

కో న యాతి వశం లోకే ముఖే పిండేన పూరితః?

నోట్లో ఇంత ముద్ద వడేస్తే ఎవడు మన వశం కాడు?

కోపో నేత్రేణ గమ్యతే.

కోపం కంటిలో తెలిసిపోతుంది.

కో భవతి రత్నకంటకమ్ ? (ఆ.సప్త.)

రత్నాలను ఎవడు ఏవగించుకుంటాడు?

కోఽర్థః పుత్రేణ జాతేన యో న విద్వాన్ న భక్తిమాన్. (పం.తం. 1)

చదువూ, భక్తీ లేని పుత్రుడు పుట్టి ఏం ప్రయోజనం?

కో లోకమారాధయితుం సమర్థః?

అందరినీ సంతోషపెట్టడం ఎవరికి సాధ్యమౌతుంది?

కోఽవకాశో వివేకస్య హృది కామాంధచేతసః? (క.సా.)

కామాంధుని హృదయంలో వివేకానికి చోటెక్కడిది?

(హితో. 2-18)

కో విదేశః సవిద్యానామ్.

విద్యావంతులకు పరదేశమంటూ ఉండదు.

కోశవానాచార్యః.

నిఘంటువులు తెలిసినవాడే ఆచార్యుడు.

కో హి జానాతి కస్యాద్య మృత్యుకాలో భవిష్యతి?

ఎవరీరోజు మరణించనున్నారో ఎవరికి తెలుసు?

కో హి స్వశిరసశ్ఛాయాం విధేశ్లోల్లంఘయేద్గతిమ్? (క.సా.)

తన తలనీడను, తన అదృష్టాన్ని ఎవడు తప్పించుకోగలుగుతాడు?

కో హి స్వార్థముపేక్షతే?

స్వార్థాన్ని ఎవడు వదలుకుంటాడు?

కౌపీనవంతః ఖలు భాగ్యవంతః.

సన్యాసులే కదా నిజంగా భాగ్యవంతులు.

కౌముదీ యది కంఠస్థా వృథా భాష్యే పరిశ్రమః.

సిద్ధాంతకౌముది కంఠస్థంగా ఉంటే మహాభాష్యం మరీ తేలిక.

కౌముదీ యద్యకంఠస్థా వృథా భాష్యే పరిశ్రమః.

సిద్ధాంతకౌముది కంఠస్థంకాకపోతే మహాభాష్యంలో చేసిన శ్రమ దండగే.

క్రియాణాం ఖలు ధర్మ్యాణాం సత్పత్న్యో మూలకారణమ్. (కు.సం.5-13)

ధర్మకార్యాలకు ధర్మపత్నులే మూలకారణం.

క్రియాసిద్ధిః సత్త్వే భవతి మహతాం నోపకరణే.

మహాత్ములకు వారి మహత్త్వం వల్లనే కార్యసిద్ధి కలుగుతుంది కాని సాధనాల వల్ల కాదు.

క్రుద్ధః పాపం న కుర్యాత్ కః ? (వా.రా. 5-16-3)

కోపి పాపకార్యం చేయకుండా ఉండగలడా?

క్రోధమూలో మనస్తాపః.

మనస్తాపానికి కోపమే మూలం.

క్రోధో మూలమనర్థానామ్.

అన్ని అనర్థాలకూ కోపమే మూలం.

క్లేశః ఫలేన హి పునర్నవతాం విధత్తే.

పడిన శ్రమ ఫలించినప్పుడు శ్రమగా తోచదు.

క్వ పునః సుధాదీధితిరాతపస్యందీ ? (వా.రా. 6 అం.)

చంద్రుడు ఎండ కాయడమనేది ఎక్కడైనా ఉంటుందా?

క్వోష్ట్రిః? క్వ చ నీరాజనా?

ఒంటె ఎక్కడ? నీరాజనమెక్కడ?

క్షణశః కణశశ్చైవ విద్యామర్థం చ సాధయేత్.

క్షణక్షణమూ విద్యను ఆర్జించాలి. కణకణమూ ధనాన్ని ఆర్జించాలి.

క్షతే ప్రహారా నిపతంతి నూనమ్.

గాయం మీదనే మళ్లీ దెబ్బలు తగులుతుంటాయి.

క్షమయా కిం న సిద్ధ్యతి ?

ఓర్పువల్ల సిద్ధించని కార్యం ఉండదు.

క్షమా హి పరమా శక్తిః.

ఓర్పే గొప్ప బలం

క్షయోఽపి బహు మంతవ్యో యః క్షయో వృద్ధిమావహేత్. (మ.భార. 5-7)

అభివృద్ధికి తోడ్పడే నష్టాన్ని లెక్కచేయరాదు.

క్షీణే కస్యాస్తి సౌహృదమ్ ?

దరిద్రునితో ఎవరు స్నేహం చేస్తారు ?

క్షీరాశ్రితముదకం క్షీరమేవ జాయతే.

పాలల్లో పోసిన నీళ్ళు పాలే ఔతాయి.

క్షీరాహుతిం చితాగ్నిః కథమర్హతి ? (ఆ.చూ. 7 అం.)

మండుతున్న కాష్ఠానికి పాలను ఆహుతిగా అర్పిస్తామా ?

క్షుత్ స్వాదుతాం జనయతి. (మ.భార. 5-2-50)

ఆకలి రుచిని కలిగింపజేస్తుంది.

క్షుధాతురాణాం న రుచిర్న పక్వమ్.

ఆకలిగొన్నవాళ్ల రుచి ఉన్నదీ లేనిదీ, ఉడికిందీ లేనిదీ పట్టించుకోరు.

ఖలః సజ్జనదుఃఖదః.

దుర్జనుడు సజ్జనులకు బాధ కలిగిస్తుంటాడు.

ఖలే ఖలతరా గుణాః.

మూర్ఖునిలో మరీ మూర్ఖమైన గుణాలే ఉంటాయి.

గంగాస్నానం, తుంగాపానమ్.

గంగలో స్నానమూ, తుంగభద్రలో పానమూ శ్రేష్ఠమైనవి.

గండస్యోపరి పిటకః సంవృత్తః. (అభి.శా. 2 అం.)

గడ్డమీద కురుపు ఏర్పడింది.

గండూషజలమాత్రేణ శఫరీ ఫర్ఫరాయతే.

పుడిసెడు నీటికే చేప ఎగిరెగిరిపడుతుంది.

గంతవ్యం రాజపథే.

రాజమార్గంలో నడవాలి.

గచ్ఛతః స్ఖలనమ్.

నడిచేవాడే జారిపడతాడు,

గతం తు నానుశోచంతి. (వా.రా. 5)

గతించినదానికి విచారించరు.

గతజీవస్య పునః కిమౌషధైః ?

చచ్చినవానికి మందులెందుకు?

గతస్య శోచనం నాస్తి.

గతించినదానికి విచారించగూడదు.

గతానుగతికో లోకో న లోకః పారమార్థికః.

జనులు ఆలోచించకుండానే గుడ్డిగా అనుసరిస్తారు. పరమార్థాన్ని ఆలోచించరు.

గద్యం కవీనాం నికషం వదంతి.

కవులను పరీక్షించడానికి గద్యమే ఒరిపిడిరాయి.

గర్దభః కిం హయో భవేత్ ?

గాడిద గుర్రమౌతుందా?

గవ్యం దుగ్ధమపాస్య పాస్యతి జనః కో వా యవాగూరసమ్. (విశ్వ.చం. 83)

ఆవుపాలను వదలి ఎవడైనా యవాగూరసాన్ని తాగుతాడా?

గహనా కర్మణో గతిః (భ.గీ.)

కర్మల గతిని తెలుసుకోవడం కష్టం.

గాత్రాణి శిథిలాయంతే తృష్ణైకా తరుణాయతే.

అవయవాల్లో సత్వం తగ్గిపోతున్నా తృష్ణ మాత్రం అధికమౌతుంది.

గిరిశిఖరగతాఽపి కాకపంక్తిః పులినగతైర్న సమా హి రాజహంసైః.

కాకులు ఎత్తైన పర్వతశిఖరం మీద కూర్చున్నంతమాత్రాన ఇసుకతిన్నెల మీది రాజహంసలకు సాటి కాలేవు కదా!

గుణభ్రష్టః క్రియాహీనో నోద్వేగం యాతి సేవకః. (సేవ్య.)

గుణహీనుడూ, పని చేతకానివాడూ అయిన సేవకునికి కోపం రాదు.

గుణమాత్మనామధర్మం ద్వేషం చ గృణంతి కణాదాః. (ఆ.సప్త.)

వైశేషికులు అధర్మాన్ని, ద్వేషాన్ని ఆత్మ గుణాలుగా పేర్కొంటారు.

గుణయుక్తో దరిద్రోఽపి నేశ్వరైరగుణైః సమః. (మృచ్ఛ. 4-22)

గుణహీనుడైన ధనికునికన్నా గుణవంతుడైన దరిద్రుడే మెరుగు.

గుణవానపి నోపయాతి పూజాం పురుషః సత్పురుషైరకథ్యమానః.

ఎంత గుణవంతుడైనా సజ్జనులు చెప్పుకోనిదే గౌరవం పొందలేడు.

గుణాః పూజాస్థానం గుణిషు న చ లింగం న చ వయః.

గుణాలే గౌరవానికి కారణం. గుణవంతుల విషయంలో లింగభేదంకానీ, వయోభేదంకానీ పాటింపబడదు.

గుణినో న విదేశోఽస్తి. (క.సా. 1-6-121)

గుణవంతునికి విదేశమనేది ఉండదు.

గుణీ గుణం వేత్తి న వేత్తి నిర్గుణః.

గుణవంతుడే గుణాన్ని గ్రహించగలుగుతాడు కాని గుణహీనుడు కాడు.

గుణేషు యత్నః క్రియతాం కిమాటోపైః ప్రయోజనమ్? (శా.ప.)

గుణాలకోసం ప్రయత్నం చేయండి. ఆడంబరాలతో ఏం ప్రయోజనం ?

గుణేషు యత్నః పురుషేణ కార్యః. (మృచ్ఛ. 4-23)

మానవుడు సద్గుణాలను సంపాదించడానికి ప్రయత్నం చేయాలి.

గుణైః సర్వజ్ఞకల్పోఽపి సీదత్యేకో నిరాశ్రయః. (రవిగుప్తుడు)

సద్గుణాలలో సర్వజ్ఞునితో సమానుడే ఐనా ఆశ్రయం లేకపోతే కష్టాలలో చిక్కుకుంటాడు.

గృహదౌఃస్థిత్యమాగంతుకానాం పురతో న ప్రకాశయేత్. (ఆ.ధ.సూ.)

ఇంటి దుఃస్థితిని ఆగంతుకుల ముందర బట్టబయలు చేయరాదు.

గృహీత ఇవ కేశేషు మృత్యునా ధర్మమాచరేత్. (హితో.)

మృత్యుదేవత జుట్టు పట్టుకొని బెదరిస్తున్నట్లుగా భావించి ధర్మాన్ని ఆచరించాలి.

చందనం న వనే వనే.

ప్రతి అడవిలో చందనవృక్షం ఉండదు.

చందనప్రభవో న దహతి కిమనలః ?

చందనంలో పుట్టిన నిప్పైనా కాల్చే తీరుతుంది కదా.

చక్షుఃపూతం న్యసేత్ పాదమ్.

కళ్లతో చూచి అడుగు పెట్టాలి.

చత్వార ఏకతో వేదా భారతం చైకమేకతః.

నాలుగు వేదాలు ఒక వైపు భారతం ఒక్కటి ఒకవైపు.

చలా హి ప్రాణినాం మతిః.

ప్రాణుల బుద్ధి చంచలమైనది.

చారిత్రేణ విహీన ఆఢ్యోఽపి చ దుర్గతో భవతి. (మృచ్ఛ. 1-43)

మంచినడవడి లేనివాడు ధనికుడైనా దరిద్రుడే.

చులుకేనాంభః పాతుం ఖనితవ్యః కిం తటాకోఽపి ? (వై.శ;అప్ప. 46)

పుడిసెడు నీళ్లు తాగటానికి చెరువు తవ్వించుకోవాలా?

చోరాణామనృతం బలమ్.

దొంగలకు అబద్ధమాడడమే బలం.

చోరే గతే వా కిము సావధానమ్?

దొంగ పోయింతరువాత జాగ్రత్త పడితే ఏం ప్రయోజనం?

ఛిన్నహస్తో మత్స్యే పలాయితే నిర్విణ్ణో ధీవరో భణతి 'ధర్మో మే భవిష్యతి.

చేతిలోని చేప జారిపోగా నిర్విణ్ణుడైన బెస్తవాడు 'నాకు పుణ్యమే కలుగుతుంది' అని అంటాడట.

ఛిన్నే కర్ణే, లూనే పుచ్ఛే శ్వా శ్వైవ నాశ్వో న చ గర్దభః.

చెవులూ, తోకా కోసివేసినా కుక్క కుక్కేకాని గుర్రమూ కాదు గాడిదా కాదు.

ఛిన్నే మూలే నైవ శాఖా న పత్రమ్. (బా.సీ. 19-13)

తరుమూలమే నశించినప్పుడు ఆకులెక్కడ? కొమ్మలెక్కడ?

ఛేదేఽపి చందనతరుః సురభయతి ముఖం కుఠారస్య.

తనను నరుకుతున్న గొడ్డలికి కూడా చందనవృక్షం పరిమళాలను అంటిస్తుంది.

జఠరం కో న బిభర్తి కేవలమ్?

ఉదరపోషణమాత్రం చేసుకోనివాడెవడు?

జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపి గరీయసీ.

కన్నతల్లి, జన్మభూమి-ఈ రెండూ స్వర్గంకన్నా గొప్పవి.

జనయతి హి ప్రభుప్రసాదలవోఽపి ప్రాగల్భ్యమధీరప్రకృతేః. (కాదం.)

కొద్దిపాటి రాజానుగ్రహమైనా పిరికివానికి బలాన్ని చేకూరుస్తుంది.

జనాననే కః కరమర్పయిష్యతి? (నై.చ.)

లోకంనోటిని ఎవడు మూసివేయగలడు?

జన్మాంతరకృతం హి కర్మ ఫలముపనయతి పురుషస్యేహ జన్మని. (కాదం.)

పూర్వజన్మలో చేసుకున్న కర్మ ఈ జన్మలో ఫలితాన్ని ఇస్తుంది.

జన్మినో మానహీనస్య తృణస్య చ సమా గతిః. (కిరా. 11-59)

అభిమానం లేనివాడు గడ్డిపోచతో సమానం

జాతస్య హి ధ్రువో మృత్యుః. (భ.గీ. 2-27)

పుట్టినవానికి చావు తప్పదు.

జాతిమాత్రేణ కిం కశ్చిద్ధన్యతే పూజ్యతే క్వచిత్ ?

జాతిమాత్రమే కారణంగా ఎవరినైనా హింసించడంకానీ, పూజించడంకానీ ఎక్కడైనా జరుగుతుందా?

జాతిసులభం చాపలమప్రతీకార్యమ్. (మహా.చ. 6 అం.)

జాతిలక్షణమైన చాపల్యానికి ప్రతీకారం లేదు.

జితేంద్రియో హి శక్నోతి వశే స్థాపయితుం ప్రజాః.

ఇంద్రియాలను జయించినవాడే ప్రజలను సన్మార్గంలో నడుపగలుగుతాడు.

జిహ్వే! ప్రమాణం జానీహి భోజనే భాషణేఽపి చ. (స.వ.మా. 29-1

ఓ నాలుకా! భోజనం చేసేప్పుడూ, మాట్లాడేప్పుడూ నీ పరిమితిని గుర్తుంచుకో!

జీర్ణమంగే సుభాషితమ్. (సు.త్రి.1-1)

ఆచరించేవాళ్లు లేకపోవడంతో సుభాషితం నాలోనే జీర్ణమై పోతుంది.

జీర్యంత్యపి హి కాష్ఠాని దరిద్రాణాం మహీపతే (మ.భార. 5-2-51)

దరిద్రులకు కట్టెలు తిన్నా జీర్ణంచుకునే శక్తి ఉంటుంది.

జీవత్యర్థదరిద్రోఽపి ధీదరిద్రో న జీవతి.

ధనం లేనివాడైనా జీవించగలుగుతాడు కాని బుద్ధి లేనివాడు మాత్రం జీవించ లేడు.

జీవన్ భద్రాణి పశ్యతి. (వా.రా. 13-47)

బ్రతికియుండిన సుఖముల బడయవచ్చు.

జ్ఞాతసారోఽపి ఖల్వేకః సందిగ్ధే కార్యవస్తుని (శి.వ. 2-12)

తత్త్వమెరిగినవాళ్లు కూడా అప్పుడప్పుడు కర్తవ్యవిషయంలో సందేహిస్తుంటారు.

జ్ఞాతిశ్చేదనలేన కిమ్?

జ్ఞాతి ఉంటే ఇక నిప్పెందుకు?

జ్ఞానం భారః క్రియాం వినా.

ఆచరణలేని పాండిత్యం వట్టి బరువు మాత్రమే.

జ్ఞానలవదుర్విదగ్ధం బ్రహ్మాపి న రంజయతి (సు.త్రి. 1-2)

కొద్దిపాటి తెలివికే మిడిసిపడే వాణ్ని బ్రహ్మకూడా సంతోషపరచలేడు.

జ్ఞాయతే సర్వవిద్యానాం ముఖం వ్యాకరణం నరైః (క.సా. 1-6-144)

సమస్తవిద్యలకూ వ్యాకరణం ముఖస్థానం.

జ్యాయాంసమపి శీలేన విహీనం నైవ పూజయేత్

శీలం లేనివాణ్ణి ఎంతగొప్పవాడైనా పూజించరాదు.

జ్యేష్ఠో భ్రాతా పితృసమః.

పెద్దన్న తండ్రితో సమానుడు.

టీకా టీకామపేక్షతే

వ్యాఖ్యానానికి మరో వ్యాఖ్యానం కావలసివస్తుంది.

తక్షకేణాపి దష్టస్య ఆయుర్మర్మాణి రక్షతి.

ఆయుర్దాయం ఉంటే తక్షకుడు కరచినా బ్రతుకవచ్చు.

తత్రస్య కిమపి ద్రవ్యం యో హి యస్య ప్రియో జనః (ఉ.చ.)

ఇష్టుడైన వ్యక్తి ఇట్టిదని చెప్పరాని ఒక విలువైన ద్రవ్యం-

తత్త్వావబోధః శబ్దానాం నాస్తి వ్యాకరణాదృతే (వా.ప. 1-13)

వ్యాకరణం రానిదే శబ్దస్వరూపం బోధపడదు

తన్నాస్తి యన్న రసభావముపైతి లోకే (ద.రూ.)

రసభావాన్ని పొందని వస్తువంటూ లోకంలో ఉండదు.

తప్తేన సంధానముపైతి తప్తమ్.

కరిగిన పదార్థం కరిగిన పదార్థంతో అతుకుతుంది.

తవాప్యర్ధమ్, మమాప్యర్ధమ్.

నీకు సగం, నాకు సగం (దొంగలు దొంగలు కలిసి ఊళ్లు పంచుకున్నారట)

తస్కరస్య కుతో ధర్మః ?

దొంగకు నీతి ఉంటుందా?

తస్య భాసా సర్వమిదం విభాతి (ముండకో.)

ఆ బ్రహ్మ ప్రకాశంతోనే ఈ ప్రపంచమంతా ప్రకాశిస్తుంది.

తాతస్య కూపోఽయమితి బ్రువాణాః క్షారం జలం కాపురుషాః పిబంతి.

మా తండ్రిగారు తవ్వించిన బావి కదా అని మూర్ఖులు అందులోని ఉప్పు నీళ్లనే తాగుతారు.

తిర్యంచోఽపి పరిచయమనురుధ్యంతే. (ఉ.చ.)

జంతువులు కూడా పరిచయాన్ని మరువవు.

తిర్యగ్యోనయోఽప్యుపకృతమవగచ్ఛంతి (ప్ర.నా. 6 అం)

పశుపక్ష్యాదులుకూడా ఉపకారాన్ని జ్ఞాపకముంచుకుంటాయి.

తిలతైలమేవ మిష్టం యేన న దృష్టం ఘృతం క్వాపి.

ఎప్పుడూ నెయ్యి చూడనివానికి నువ్వులనూనే మధురపదార్థం.

తీర్థోదకం చ వహ్నిశ్చ నాన్యతః శుద్ధిమర్హతః (ఉ.చ.)

సహజంగానే పవిత్రమైన తీర్థోదకానికీ, అగ్నికీ ఇతర వస్తువులచే శుద్ధి అవసరం లేదు.

తుల్యేఽపి స్నిగ్ధతాయోగే తైలం తైలం ఘృతం ఘృతమ్.(క.సా. 10-5-235)

నూనె నెయ్యి - ఈ రెండూ నునుపుగానే ఉన్నా నూనె నూనే. నెయ్యి నెయ్యే.

తుష్టేన కిం కదర్యేణ ? (క్షేమేంద్రుడు)

పిసినారికి సంతోషం కలిగినా ఏం ప్రయోజనం ?

తుహినవ్యథానివృత్త్యై న హి వేశ్మని పావకో దేయః. (వై.శ; నీల.)

చలిబాధ పోగొట్టుకోవడంకోసం ఇంటికి నిప్పంటించుకుంటామా?

తృణేన కార్యం భవతీశ్వరాణామ్.

సమర్థులకు కూడా గడ్డిపరకతో పని పడుతుంది.

తేజసాం హి న వయః సమీక్ష్యతే (ర.వం.)

తేజస్సువిషయంలో వయస్సు లెక్కింపబడదు.

తేజస్వి నావధీతమస్తు.

మన (గురుశిష్యుల) అధ్యయనం తేజోవంతం అగుగాక?

తేన త్యక్తేన భుంజీథాః (ఈశో.)

త్యాగం చేస్తూ అనుభవించు.

తే హి నో దివసా గతాః

ఆ మంచిరోజులు గడిచిపోయాయి కదా!

త్రైలోక్యదీపకో ధర్మః

ధర్మం మూడు లోకాలనూ ప్రకాశింపజేస్తుంది.

దండో దశగుణో భవేత్

దండంవల్ల పది గుణాలు అబ్బుతాయి.

దంతైర్నోత్పాటయేన్నఖాన్ (మ.స్మృ.)

పళ్లతో గోళ్లను కొరుకకూడదు.

దత్తభుక్తఫలం ధనమ్. (మ.భార. 5-7)

దానంచేయడం, అనుభవించడం – ఈ రెండే ధనానికి ప్రయోజనాలు.

దద్భిరపూపస్య నావచ్ఛింద్యాత్ (ఆ.ధ.సూ. 1-15-16-17)

రొట్టెను పండ్లతో ముక్కలు చేయరాదు

దధిత్రపుసం ప్రత్యక్షో జ్వరః

పెరుగూ, చేదుదోసా వెంటనే జ్వరాన్ని కలిగిస్తాయి.

దమ్యత, దయత, దయధ్వమ్ (బృహదా.)

ఇంద్రియాలను నిగ్రహించండి. దానం చేయండి. దయ చూపండి.

దయా మాంసాశినః కుతః ?

మాంసం తినేవాళ్లకు దయ ఎక్కడిది?

దయితం జనః ఖలు గుణీతి మన్యతే (శి.వ.)

ఇష్టమైన వ్యక్తినే గుణవంతునిగా భావిస్తుంది లోకం.

దర్దురా యత్ర వక్తారస్తత్ర మౌనం హి శోభనమ్

కప్పలు వక్తలుగా ఉన్నచోట మౌనంగా ఉండడమే మేలు.

దశపుత్రసమో ద్రుమః

ఒక వృక్షం పదిమంది పుత్రులతో సమానం.

దశమాతా హరీతకీ

కరక్కాయ పదిమంది తల్లులపెట్టు.

దారిద్ర్యనాశనం దానమ్

దానం దారిద్ర్యాన్ని నశింపజేస్తుంది.

దారిద్ర్యమితి యత్ ప్రోక్తం పర్యాయమరణం హి తత్ (మ.భార. 5-134-13)

దారిద్ర్యమన్నా, మరణమన్నా ఒకటే.

దివసేనైవ తత్కుర్యాద్యేన రాత్రౌ సుఖం వసేత్ (మ భార. 5-3-)

రాత్రిపూట నిశ్చింతగా గడపాలంటే పగలే దానికోసం శ్రమపడాలి.

దివాస్వాపం న కుర్వీత (చాదు.97)

పగటిపూట నిద్ర పోరాదు.

దిష్టమేవ ధ్రువం మన్యే పౌరుషం తు నిరర్థకమ్ (మ.భార. 5-8-)

అన్నింటికీ విధియే కారణం. పురుషప్రయత్నం నిరర్థకమే.

దీనాంధపంగుబధిరా నోపహాస్యాః కదాచన

దీనులు, గుడ్డివాళ్లు, కుంటివాళ్లు, చెవిటివాళ్లు-వీళ్లనెప్పుడూ వెక్కిరించగూడదు.

దీనేభ్యో దీయతామన్నం యది ధర్మమభీప్ససి

ధర్మం కోరుకున్నట్లయితే అన్నార్తులను ఆదుకో.

దీప్యతే త్వేవ లోకేషు శనైరపి సుభాషితమ్ (మ.భార;భీష్మ)

ఎంత ఒదిగి ఒదిగి చెప్పినా సుభాషితం వెలుగును క్రుమ్మరిస్తూనే ఉంటుంది.

దుఃఖం జీవంతి మంత్రిణః

మంత్రుల జీవితం కష్టమయం.

దుఃఖం త్యక్తుం బద్ధమూలోఽనురాగః (స్వ.ద. 4-7)

గాఢమైన అనురాగాన్ని వదలుకోవడం కష్టం.

దుఃఖం న్యాసస్య రక్షణమ్ (స్వ.ద. 1-10)

ఇతరులు భద్రపరిచిన వస్తువును రక్షించడం కష్టం.

దుఃఖితమనుదుఃఖితో భూయాత్

దుఃఖంలో ఉన్న ప్రాణిని చూసి దుఃఖించాలి.

దుగ్ధం పశ్యతి మార్జారో న తథా లగుడాహితమ్

పిల్లికి పాలే కనిపిస్తాయి కాని ప్రక్కనే ఉన్న మనిషి చేతిలోని కఱ్ఱ మాత్రం కనిపించదు.

దుగ్ధధౌతోఽపి కిం యాతి వాయసః కలహంసతామ్?

పాలల్లో కడిగినా కాకి కలహంసవౌతుందా?

దురధీతా విషం విద్యా (హితో)

చెడుగా అభ్యసించిన విద్య విషంతో సమానం.

దురారాధా రాజ్యలక్ష్మీరనవహితచిత్తం చలయతి. (బా.రా.1-24)

రాజ్యలక్ష్మి స్థిరచిత్తం లేనివాణ్ణి చలింపజేస్తుంది. దానిని ఆరాధించడం కష్టం.

దురారాధా రాజ్యలక్ష్మీరాత్మవద్భిరపి రాజభిః (ము.రా.3అం)

రాజులు ఎంత జితేంద్రియులైనా రాజ్యలక్ష్మిని స్వాధీనపరచుకోవడం కష్టం.

దుర్జనః పరిహర్తవ్యో విద్యయాఽలంకృతోఽపి సన్ (సు.త్రి. 1-52)

దుర్జనుడెంత విద్యావంతుడైనా పరిహరింపదగినవాడే.

దుర్జనః సుజనం ద్వేష్టి.

దుర్జనుడు సుజనుణ్ణి ద్వేషిస్తాడు.

దుర్జనా గుణమత్సరాః (క.సా. 5-1-204)

దుర్జనులు సద్గుణాలను ద్వేషిస్తారు.

దుర్బలస్య బలం రాజా

బలహీనునికి రాజే బలం.

దుర్భిక్షమల్పం, స్మరణం చిరాయ

కరువు కొద్దికాలమే ఉంటుంది. కాని అది చిరకాలం జ్ఞాపకముంటుంది.

దుర్మంత్రీ రాజ్యనాశాయ. (పం.తం.)

మంత్రి చెడ్డవాడైతే రాజ్యం నశిస్తుంది.

దుర్లక్షచిహ్నా మహతాం హి వృత్తిః (కిరా. 17-23)

మహాత్ముల చిత్తవృత్తిలక్షణాలను గుర్తించడం కష్టం.

దుర్లభం భారతే జన్మ

భారతభూమిలో జన్మించడం దుర్లభం.

దుర్లభః స గురుర్లోకే శిష్యచింతాపహారకః

శిష్యుల సందేహాలను పోగొట్టే గురువులు చాలా విరళంగా ఉంటారు.

దుర్లభో హి శుచిర్నరః (మ.స్మృ. 2-22)

అన్నివిధాలా శుచియైనవాడు సాధారణంగా ఉండడు.

దుర్వృత్తమపి కః పుత్రం త్యజేద్భువి విచక్షణః ? (వా.రా. 2-64-64)

పుత్రుడెంత చెడ్డవాడైనా విచక్షణుడైన తండ్రి వదలుకుంటాడా ?

దూరతః పర్వతా రమ్యాః

దూరపుకొండలు నునుపు.

దృశ్యం తమసి న పశ్యతి దీపేన వినా సచక్షురపి (మాళ.మి. 1-9)

కన్నులున్నా దీపం లేనిదే చీకట్లో వస్తువులను చూడలేం.

దృష్టం కిమపి లోకేఽస్మిన్ న నిర్దోషం న నిర్గుణమ్

లోకంలో దోషంలేనిదీ లేదు. గుణంలేనిదీ లేదు. (ప్రతిదానిలో గుణదోషాలు ఉంటాయి.)

దేహస్నేహో హి దుస్త్యజః

శరీరంమీది ప్రేమను వదలుకోవడం కష్టం.

దైవే దుర్జనతాం గతే తృణమపి ప్రాయేణ వజ్రాయతే.

దైవం వక్రించినప్పుడు గడ్డిపోచకూడా వజ్రాయుధమౌతుంది.

దైవస్య చిత్రా గతిః

దైవగతి చిత్రమైనది.

దోషా వాచ్యా గురోరపి.

గురువుదోషాలనైనా చెప్పవలసిందే.

దోషోఽపి గుణతాం యాతి ప్రభోర్భవతి చేత్ కృపా.

యజమాని అనుగ్రహం ఉంటే దోషం కూడా గుణంగా పరిగణింపబడు తుంది.

ద్రవ్యేణ సర్వే వశాః.

ధనానికి అందరూ దాసులే.

ద్వారమేవ యదా నాస్తి కార్యం కిం ద్వారపాలకైః ? (పా.లో. 110)

ద్వారమే లేనప్పుడు ఇక ద్వారపాలకులేం చేస్తారు?

ధనక్షయే వర్ధతి జాఠరాగ్నిః.

డబ్బు లేనప్పుడు ఆకలి ఎక్కువౌతుంది.

ధనమూలమిదం జగత్.

ఈ లోకవ్యవహారానికంతా ధనమే మూలం.

ధనాగమేఽధికం పుంసాం లోభమభ్యేతి మానసమ్.

ధనం వస్తూవుంటే మానవులకు లోభమెక్కువౌతుంది.

ధర్మః కీర్తిర్ద్వయం స్థిరమ్.

ధర్మమూ, కీర్తి స్థిరంగా ఉండేవి.

ధర్మం చర.

ధర్మాన్ని ఆచరించు.

ధర్మ ఏవ హతో హంతి.

ఎవని అధర్మం వాణ్ణి నశింపజేస్తుంది.

ధర్మక్షయకరః క్రోధః.

కోపం ధర్మాన్ని నశింపజేస్తుంది.

ధర్మపరాయణానాం సదా సమీపసంచారిణ్యః కల్యాణసంపదో భవంతి.

ధర్మపరాయణులకు శుభసంపదలు సర్వదా సన్నిహితంగానే ఉంటాయి.

ధర్మసారమిదం జగత్.

ఈ జగత్తంతా ధర్మముయొక్క సారరూపమే.

ధర్మస్య త్వరితా గతిః.

ధర్మగతి చాలా వేగం కలది .(ధర్మాచరణంలో ఆలస్యం కూడదని భావం.)

ధర్మస్య సూక్ష్మా గతిః.

ధర్మగతి సూక్ష్మమైనది.

ధర్మాచారవిహీనానాం ద్రవిణం మలసంచయః.

ధర్మాచరణంలేనివాళ్లు సంపాదించే ధనం ధనం కాదు. మలం,

ధర్మేణ లభతే సర్వమ్. (వా.రా. 3-9-30)

ధర్మంతో అన్నింటినీ పొందవచ్చు.

ధర్మేణ హీనాః పశుభిః సమానాః.

ధర్మాచరణ లేనివాళ్లు పశువులతో సమానం.

ధర్మో మిత్రం మృతస్య చ.

మరణించినవానికి కూడా వాడు చేసుకున్న ధర్మమే మిత్రునిలాగా సహకరిస్తుంది.

ధర్మో రక్షతి రక్షితః.

ఎవడి ధర్మం వాణ్ణి రక్షిస్తుంది.

ధర్మో హి పరమో లోకే ధర్మే సత్యం ప్రతిష్ఠితమ్. (వా.రా.)

లోకంలో ధర్మమే శ్రేష్ఠమైనది. ధర్మంలోనే సత్యం నిలిచి ఉంది.

ధాతుషు క్షీయమాణేషు శమః కస్య న జాయతే !

శరీరంలోని ధాతువులు క్షీణిస్తూ ఉంటే శాంతి ఎవరికి కలుగదు!

ధిక్పుత్రమవినీతం చ.

వినయంలేని పుత్రుడు వ్యర్థం.

ధిగాశా సర్వదోషభూః

అన్ని దోషాలకూ మూలమైన ఆశ చెడ్డది.

ధిగ్గృహం గృహిణీశూన్యమ్.

ఇల్లాలు లేని ఇల్లు శూన్యం.

ధిగ్జీవితం శాస్త్రకళోజ్ఝితస్య.

శాస్త్రాలు కానీ, కళలు కానీ నేర్వనివాని జీవితం వ్యర్థం.

ధిగ్జ్యోతిషమజాతకమ్.

జాతకం లేని జ్యోతిషం వ్యర్థం.

ధీమాన్ మద్యం న సేవేత.

బుద్ధిమంతుడు మద్యాన్ని సేవించగూడదు.

ధురి ధుర్యో నియుజ్యతే.

సమర్థునికే కార్యభారం అప్పగిస్తారు.

ధృతోఽంధముఖదర్పణో యదబుధో జనః సేవితః. (సు.త్రి.)

మూర్ఖుణ్ణి సేవించడం గుడ్డివానికి అద్దంలో ముఖం చూపించినట్లు.

ధైర్యే సాహసే చ లక్ష్మీః.

ధైర్యం, సాహసం ఉంటేనే సంపద.

నందో రాజా భవిష్యతి.

నందుడే రాజు కావచ్చు.

న ఋతే శ్రాంతస్య సఖ్యాయ దేవాః. (ఋగ్వే.)

శ్రమించనివానితో దేవతలు స్నేహం చేయరు.

న కంచన వసతౌ ప్రత్యాచక్షీత. (తైత్తి.)

ఆశ్రయం కోసం వచ్చినవాణ్ణి నిరాకరించగూడదు.

న కశ్చిన్నాపరాధ్యతి. (వా.రా. 6-113-43)

తప్పులు చేయనివాడు ఉండడు.

న కాచస్య కృతే జాతు యుక్తా ముక్తామణేః క్షతిః. (క.సా.4-2-216)

గాజుముక్కకోసం ముత్యాన్ని వదలకోవడం యుక్తం కాదు.

న కామవృత్తిర్వ్చనీయమీక్షతే. (కు.సం. 5-82)

యథేచ్ఛగా ప్రవర్తించేవాడు నిందను గమనించడు.

న కాషాయైర్యతిర్భవేత్.

కాషాయవస్త్రాలు ధరించినంతమాత్రాన సన్యాసి కాలేడు.

న కించిదపి కుర్వాణః ఫలం భుంక్తే హి కశ్చన.

పనేమీ చేయకుండానే కొందరు ఫలితాన్ని అనుభవిస్తారు.

న కుత్సితం కర్మ కుర్వీత.

నలుగురు నిందించే పనిని చేయగూడదు,

న కూపఖననం యుక్తం ప్రదీప్తే వహ్నినా గృహే.

ఇల్లు కాలుతున్నప్పుడు బావి తవ్వటమా!

నక్రః స్వస్థానమాసాద్య గజేంద్రమపి కర్షతి. (హితో.)

మొసలి తన స్థానంలో (నీటిలో) ఉండి ఏనుగునుకూడా లాగివేస్తుంది.

న ఖద్యోతో హుతాశనః. (వా.వ. 2-140)

మిణుగురుపురుగు నిప్పు కాదు.

న ఖలు బహిరుపాధీన్ ప్రీతయః సంశ్రయంతే. (మా.మా.)

ప్రేమ బాహిరమైన కారణాలను అపేక్షించదు.

న ఖలు వయస్తేజసో హేతుః. (ను.త్రి. 1-37)

తేజస్సుకు వయస్సు కారణం కాదు.

న ఖలు సుశిక్షితోఽపి సర్వ ఉపదేశదర్శనే నిష్ణాతో భవతి. (మాళ.మి. 1అం.)

ఎంత సుశిక్షితుడైనా అందరూ తమ విజ్ఞానాన్ని ప్రదర్శించుకోలేరు.

న ఖల్వాక్షిదుఃఖితోఽభిముఖే దీపశిఖాం సహతే. (విక్ర. 2 అం.)

కన్నురోగంతో బాధపడే వ్యక్తి ఎదుట దీపకాంతిని భరించలేడు.

న ఖల్వేకేన హస్తేన శబ్ద ఉత్పద్యతే క్వచిత్. (పా.లో. 338)

ఒక చేతితో శబ్దం పుట్టదు కదా!

న గచ్ఛేద్బ్రాహ్మణత్రయమ్.

ముగ్గురు బ్రాహ్మణులు కలిసి పోగూడదు.

న గర్దభా వాజిధురం వహంతి.

గుర్రాలు మోసే బరువును గాడిదలు మోయలేవు.

న గర్దభో గాయతి శిక్షితోఽపి. (కవి. 1 సంధి.)

ఎంత నేర్పినా గాడిద పాట పాడలేదు గదా!

న గాయత్ర్యాః పరం మంత్రమ్.

గాయత్రీమంత్రం కన్న శ్రేష్ఠమైన మంత్రం లేదు.

నగ్నక్షపణకే దేశే రజకః కిం కరిష్యతి ?

ఊళ్లో అందరూ దిసమొలతో ఉండే భిక్షువులే ఐతే ఇక చాకలి ఏం చేస్తాడు?

న ఘటస్య కూపపాతే రజ్జురపి తత్ర ప్రక్షేప్తవ్యా.

కుండ బావిలో పడితే తాడును కూడా అందులో పడవేయాల్సిన అవసరం లేదు.

న చ క్రోధసమో రిపుః.

కోపంతో సమానమైన శత్రువు లేదు.

న చ జ్ఞానాత్ పరం చక్షుః.

జ్ఞానం కన్న ఉత్తమమైన కన్ను లేదు.

న చ మృగాః సంతీతి యవా నోప్యంతే. (మ. భాష్య. 6 ఆ.)

జంతువులున్నాయి కదా అని యవలను విత్తకుండా ఉంటామా?

న చ విద్యాసమో బంధుః.

విద్యతో సమానమైన బంధువు లేదు.

న చ వ్యాధిసమో రిపుః.

రోగంతో సమానమైన శత్రువు లేదు.

న చ సందేహే దండం కుర్యాత్. (ఆ.ధ.సూ. 2-5-11-2)

నేరం చేసింది ఖచ్చితంగా తెలియనప్పుడు శిక్ష విధించగూడదు.

న చ స్వకృతిం బహు మన్యేత.

తన రచనను తానే ప్రశంసించుకోగూడదు.

న చాతిప్రణయః కార్యః. (వా.రా. 4-22-23)

అతిస్నేహం చేయగూడదు.

న చాపత్యసమః స్నేహః.

సంతానంమీది ప్రేమతో సమానమైన ప్రేమ మరొకటి లేదు.

న చాపి తృప్తిః కామానాం విద్యతేఽద్యాపి కస్యచిత్. (మ.భార. 6-9-74)

కోరికలననుభవించి తృప్తి పొందినవాడు ఈనాటికీ లోకంలో ఒక్కడైనా లేడు.

న జాతు కామః కామానాముపభోగేన శామ్యతి. (మ.స్మృ.)

కోరికలననుభవించినాకొద్దీ ఇంకా పెరుగుతాయేకాని తరగవు.

న జాతు కామాన్న భయాన్న లోభాద్ధర్మం జహ్యాజ్జీవితస్యాపి హేతోః. (మ.భార. 5-20-12)

కామంవల్ల కానీ, భయంవల్లకానీ, లోభంవల్లకానీ ప్రాణాల కోసమైనా ధర్మాన్ని వదలిపెట్టగూడదు.

న జ్ఞాయతేఽమాత్యజనస్య వృత్తిః. (యశ.చం.3ఆ.)

మంత్రుల వ్యవహారం తెలియరాదు.

న తత్ పరస్య సందధ్యాత్ ప్రతికూలం యదాత్మనః. (మ.భార.5-83-72)

తన విషయంలో కష్టంగా తోచే పనిని ఇతరుల విషయంలో ఆచరించ గూడదు.

న తితిక్షాసమమస్తి సాధనమ్. (కిరా. 2-43)

ఓర్పుతో సమానమైన సాధనం లేదు.

న తు ప్రతినివిష్టమూర్ఖజనచిత్త మారాధయేత్.

మూర్ఖుని మనస్సును రంజింపజేయలేము.

న తేజస్తేజస్వీ ప్రసృతమపరేషాం విషహతే. (ఉత్త.చ. 6-7)

తేజస్వియైనవాడు ఇతరుల తేజస్సును సహించడు.

న తేన వృద్ధో భవతి యేనాస్య పలితం శిరః. (మ.స్మృ.)

తల నెరసినంత మాత్రాన పెద్దవాడు కాలేడు.

న తే వృద్ధా యే న వదంతి ధర్మమ్. (మ.భార. 5-3-57)

ధర్మాన్ని బోధించనివాళ్లు పెద్దలు కారు.

న దత్వా పరికీర్తయేత్. (మ.స్మృ.)

దానం చేసి నలుగురికి చెప్పుకోగూడదు.

న దరిద్ర స్తథా దుఃఖీ లబ్ధక్షీణధనో యథా.

సంపాదించినధనాన్ని పోగొట్టుకున్నవాడు దరిద్రునికన్నా ఎక్కువ బాధ పడతాడు.

న దిష్టమభ్యతిక్రాంతుం శక్యం భూతేన కేన చిత్ (మ.భార. 5-8-)

విధిని అతిక్రమించడం ఎవ్వరికీ సాధ్యం కాదు.

నదీనాం సాగరో గతిః

నదులకు సముద్రమే గతి.

న నశ్యతి తమో నామ కృతయా దీపవార్తయా.

దీపాన్ని గురించి ముచ్చటించినంతమాత్రాన చీకటి తొలగిపోదు గదా!

న నిశ్చితార్థాద్విరమంతి ధీరాః (సు.త్రి. 1-79)

సంకల్పించిన పనిని ధీరులెప్పుడూ వదలిపెట్టరు.

నను సుధా కవితా. (భా.వి. 1-127)

కవిత్వం అమృతమే కదా!

న నృశంసవాదీ స్యాత్

క్రూరంగా మాట్లాడగూడదు.

న న్యాయ్యం పరదోషమభిధాతుమ్. (ప్ర.నా.4అం)

ఇతరుల తప్పులెన్నడం న్యాయ్యం కాదు.

నన్నుపసర్పోపసర్పణీయా రాజానః (అభి.శా.6అం)

తగిన సమయం చూచుకొని రాజుల దగ్గరికి పోవాలి.

న పర్వతాగ్రే నళినీ ప్రరోహతి (మృచ్ఛ.4-17)

కొండకొమ్మున తామర మొలవదు.

న పుత్రాత్ పరమో లాభః

పుత్రలాభం కన్నా శ్రేష్ఠమైనది లేదు.

న ప్రమాద్యంతి ప్రమదాసు విపశ్చితః (మ.స్మృ. 2-21-3)

బుద్ధిమంతులు స్త్రీలవిషయంలో పొరపాటు చేయరు.

న ప్రవాతేఽపి నిష్కంపా గిరయః

ఎంత గాలికైనా పర్వతాలు చలించవు.

న బాహవః ప్రమాణం పౌరుషస్య

పరాక్రమానికి బాహువులు ప్రమాణం కావు.

న బ్రూయాత్ సత్యమప్రియమ్ (మ.స్మృ. 4-138

సత్యమైనా అప్రియం పలుకకూడదు.

న భయం చాస్తి జాగ్రతః

జాగరూకతతో ఉన్నవానికి భయం ఉండదు.

న భార్యాయాః పరం సుఖమ్.

భార్యకన్న మరో సుఖహేతువు లేదు.

న భూతో న భవిష్యతి

ఇంతకుముందు లేదు. ఇక ఉండబోదు.

న భేకః కోకనదినీకింజల్కాస్వాదకోవిదః (క.సా)

కప్పకు కెందామరకేసరాల రుచి తెలుస్తుందా?

న మాతా శపతే పుత్రమ్.

ఏ తల్లీ తన కుమారుణ్ని శపించదు.

న మాతుః పరదేవతా

తల్లిని మించిన దైవం లేదు.

న యుక్తం ప్రాకృతమపి రిపుమవజ్ఞాతుమ్. (ముద్రా.)

మామూలు శత్రువునైనా ఉపేక్షించడం మంచిది కాదు.

న రత్నమన్విష్యతి మృగ్యతే హి తత్ (కు.సం. 5-45)

రత్నం మనను వెదుక్కుంటూ రాదు. దాన్ని వెదుక్కుంటూ మనమే పోవాలి.

న రత్నమాయాతి హి నిర్మలత్వం శాణోపలారోపణమంతరేణ (శ్రీ.చ. 2-7)

ఒరిపిడిరాయితో రాపిడి చేయనిదే రత్నానికి మెరుగు రాదు.

న రసాన్ గృహే భుంజీతానవశేషమతిథిభ్యః (ఆ.ధ.సూ.2-4-8-౪)

ఇంట్లో పాలు, పెరుగు మొ॥ అతిథులకు మిగల్చకుండా పూర్తిగా వాడుకోరాదు.

న రమ్యమాహార్యమపేక్షతే గుణమ్. (కిరా.4-23)

సహజంగానే అందమైన వస్తువుకు కృత్రిమమైన అందంతో పనిలేదు.

నరస్య శోకదగ్ధస్య సుహృద్దర్శనమౌషధమ్. (మ.భార.)

దుఃఖాగ్నిచే దగ్ధుడైనవానికి మిత్రదర్శనమే ఔషధం.

న రాజ్యం ప్రాప్తమిత్యేవ వర్తితవ్యమసాంప్రతమ్ (మ.భార.5-2-12)

రాజ్యాధికారం లభించింది కదా అని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించ కూడదు.

న లతాః పల్లవచ్ఛేదమర్హంత్యుపవనోద్భవాః (మృచ్ఛ. 8-21)

ఉద్యానలతల చిగుళ్లను తుంచటం యుక్తం కాదు.

న లతా వర్ధతే జాతు మహాద్రుమమనాశ్రితా. (మ.భార. 5-5-63)

మహావృక్షాన్ని ఆశ్రయించందే తీగె పెరుగదు.

న లోకః పారమార్థికః

జనులు యథార్థాన్ని ఆలోచించరు.

నవసర్గగతే మాఘే నవశబ్దో న విద్యతే

మాఘకావ్యంలో తొమ్మిది సర్గలు చదివిన తరువాత కొత్త శబ్దమంటూ ఉండదు.

న వసంత్యేకత్ర సర్వే గుణాః (మహా.చ. 1-33)

అన్ని గుణాలూ ఒక్కచోట ఉండవు.

నవా వాణీ ముఖే ముఖే.

ఒక్కొక్కరిలో ఒక్కొక్క వాగ్విశేషం ఉంటుంది.

న వ్యాఘ్రం మృగశిశవః ప్రధర్షయంతి (ప్ర.నా. 6-18)

లేడి పిల్లలు పులిని బెదిరించజాలవు కదా!

న వదతి సుజనః కరోత్యేవ (ఆర్యా)

సజ్జనుడు మాట్లాడడు. కార్యాన్ని సాధిస్తాడు.

న వసేద్బహునాయకే

చాలామంది పెత్తనం ఉన్న చోట ఉండగూడదు.

న వర్ధమానోఽగ్నిరుపేక్షితుం క్షమః (వా.రా. 5-47-29)

రాజుకుంటున్న నిప్పును ఉపేక్షించరాదు.

న వారిణా శుద్ధ్యతి చాంతరాత్మా.

నీటిలో స్నానం చేసినంతమాత్రాన అంతరాత్మ పరిశుద్ధం కాదు కదా!

న విశ్వసేదవిశ్వస్తే, విశ్వస్తే నాతివిశ్వసేత్ (మ.భార. 5-6.)

తనయందు నమ్మకం లేనివాణ్ణి నమ్మగూడదు. నమ్మకం ఉన్నవాణ్ణి అతిగా నమ్మగూడదు.

న వేత్తి రామః పరుషాణి భాషితుమ్. (వా.రా. 2-3-109)

శ్రీరాముడు కఠినంగా మాట్లాడడం ఎరుగడు.

న వైద్యః ప్రభురాయుషః

వైద్యుడు ఆయుస్సుకు యజమానుడు కాడు.

న శక్యో వాయురాకాశే పాశైర్బద్ధుం మహాజవః (వా.రా. 3-55-24)

మిక్కిలి వేగంగా వీచే గాలిని ఆకాశంలో ఎవరైనా తాళ్ళతో బంధించగలరా!

న శరీరమలత్యాగాన్నరో భవతి నిర్మలః

శరీరమాలిన్యం పోయినంతమాత్రాన మానవుడు పరిశుద్ధుడు కాలేడు.

న శాలేః స్తంబకరితా వప్తుర్గుణమపేక్షతే (ము.రా.1అం)

శాలిధాన్యం ఏపుగా పెరగడమనేది విత్తనం నాటినవాని గుణాలపై ఆధారపడి ఉండదు.

న శాస్త్రం వేదతః పరమ్.

వేదాన్ని మించిన శాస్త్రం లేదు.

నశ్వరదవస్థాపన్నం కః క్రీణీతే ధనైరశ్వమ్ (వై.శ; నీల.64)

చావడానికి సిద్ధంగా ఉన్న గుర్రాన్ని డబ్బుపెట్టి ఎవడు కొంటాడు?

న సంశయమనారుహ్య నరో భద్రాణి పశ్యతి (హితో.)

సంశయాలకు తావులేకుండా మానవులు శుభాలను పొందలేరు.

న సంశయే ప్రత్యక్షవద్బ్రూయా (ఆ.ధ.సూ. 2-5-12 21)

సందిగ్ధమైన విషయాన్ని ప్రత్యక్షవిషయంగా చెప్పగూడదు.

న సగోత్రాం సమానార్ష ప్రవరాం భార్యాం విందేత్ (వి.స్మృ.)

ఒకే గోత్రం, ఒకే ఋషి, ఒకే ప్రవర కలిగిన స్త్రీని వివాహమాడరాదు.

న సతో న గురూన్ పరివదేత్ (చ.సం;సూత్ర.8అ)

సజ్జనులను, గురువులను నిందించగూడదు.

న సర్వవిస్రంభీ, న సర్వాభిశంకీ (చ.సం.)

అందరినీ నమ్మవద్దు. అందరినీ అనుమానించవద్దు.

న సర్వస్య సర్వదా సదృశో దశావిపాకః (బా.రా.1అం.)

అందరికీ, అన్నివేళలా పరిస్థితులొక్కరీతిగా ఉండవు

న సా సభా యత్ర న సంతి వృద్ధాః (మ.భార. 5-3-57)

పెద్దలు లేనిది సభ కాదు.

న సాహసమనారుహ్య నరో భద్రాణి పశ్యతి.

సాహసం చేయనిదే మానవుడు శుభాలను పొందలేడు.

న సిద్ధావౌత్సుక్యం గచ్ఛేత్, నాసిద్ధౌ దైన్యమ్. (చ.సం.)

కార్యం ఫలించినప్పుడు సంతోషపడగూడదు విఫలమైనప్పుడు దుఃఖపడ గూడదు

న సీదన్నపి ధర్మేణ మనోఽధర్మే నివేశయేత్ (మ.స్మృ. 4-171)

ధర్మమార్గంలో బాధలకు గురి ఔతున్నా మనస్సును అధర్మంవైపు మరల్చ కుండా చూడాలి.

న స్పర్ధేత బలీయసా (శ.నీ.3అ)

బలవంతునితో వైరం పెట్టుకోవద్దు.

నహి కపాలే నష్టే తదన్వేషణార్థా ఇష్టిర్యుక్తా

కపాలం పోతే దాన్ని వెదకడంకోసం యాగం చేయడం యుక్తం కాదు.

నహి కమలం మధుపాః పరిత్యజంతి (మృచ్ఛ.8-32)

తుమ్మెదలు తామరపువ్వును వదలిపెట్టవు కదా.

నహి కమలినీం దృష్ట్వా గ్రాహమవేక్షతే మతంగజః (మాళ.మి.3అం.)

పద్మలతను చూచిన ఏనుగు మొసలిని గురించి ఆలోచించదు.

నహి కరకంకణదర్శనాయ ఆదర్శాపేక్షా

ముంజేతికంకణానికి అద్దమెందుకు?

నహి కల్యాణకృత్కశ్చిద్దుర్గతిం తాత గచ్ఛతి (భ.గీ.)

సత్కర్మలను చేసేవాడెవడూ దుర్గతిని పొందడు.

నహి కశ్చిత్ క్షణమపి జాతు తిష్ఠత్యకర్మకృత్ (భ.గీ. 3-5)

ఏకర్మ చేయకుండా ఎవ్వరూ క్షణకాలం కూడా ఉండజాలరు.

నహి కాకిన్యాం నష్టాయాం తదన్వేషణం కార్షాపణేన క్రియతే

చిన్న చామరం పోతే దాన్ని వెదకడానికి కార్షాపణం ఖర్చు చేస్తామా?

నహి కోపకలుషితా విమృశతి మతిః కర్తవ్యమకర్తవ్యం వా (హ.చ;1ఆ)

కోపకలుషితమైన బుద్ధికి ఇది చేయదగింది, ఇది చేయదగంది అనే ఆలోచన ఉండదు.

నహి ఖదిరగోచరే పరశౌ పలాశే ద్వైధీభావో భవతి

గొడ్డలితో చండ్రచెట్టును నరికితే మోదుగుచెట్టు ముక్కలౌతుందా?

నహి చూడామణిః పాదే నూపురం మూర్ధ్ని ధార్యతే

చూడామణిని పాదాలలోనూ, నూపురాన్ని శిరస్సుపైనా అలంకరించుకోం కదా?

నహి సర్వవిదః సర్వే

అందరికీ అన్ని విషయాలు తెలియవు.

నహి సుప్తస్య సింహస్య ప్రవిశంతి ముఖే మృగాః (హితో)

సింహం నిద్రపోతూఉంటే మృగాలు దాని ఆహారం కోసం నోట్లో వచ్చి పడవు కదా!

నహి గణయతి క్షుద్రో జంతుః పరిగ్రహఫల్గుతామ్ (సు త్రి. 1-8)

నీచుడు తాను పరిగ్రహించే వస్తువుయొక్క తుచ్ఛతను పరిగణించడు.

నహి జ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే (మ.భార. 6-28-38)

జ్ఞానంతో సాటియైన పవిత్రవస్తువు ఈ లోకంలో లేదు.

నహి తుంబీఫలవికలో వీణాదండః ప్రయాతి మహిమానమ్ (ఛా.వి. 1-78)

తుంబీఫలం లేనిదే వీణాదండానికి గొప్పదనం లేదు.

నహి ధర్మమవిజ్ఞాయ యుక్తం గర్హయితుం పరమ్. (మ.భార. 7-143-41)

ధర్మమేదో తెలుసుకోకుండా ఇతరులను నిందించటం తగదు.

నహి నహి రక్షతి డుకృఞ్ కరణే (భ.గో

శాస్త్రపాండిత్యం మానవుణ్ణి రక్షించజాలదు.

నహి నింబాత్ స్రవేత్ క్షౌద్రమ్. (వా.రా. 2-)

వేపచెట్టునుండి తేనె స్రవించదు కదా?

నహి నిర్వేదమాగమ్య కించిత్ ప్రాప్నోతి శోభనమ్ (మ.భార. 3-216-26

నిర్వేదాన్ని పొందినవాడు ఏ శుభాన్నీ పొందలేడు.

నహి పద్భ్యాం పలాయితుం పారయమాణో జానుభ్యాం రంహితుమర్హతి

కాళ్లతోనే పరుగెత్త లేనివాడు మోకాళ్లతో పరుగెత్త గలడా?

నహి ప్రతిజ్ఞామాత్రేణ అర్థసిద్ధిః

వట్టి గప్పాలవల్ల కార్యసిద్ధి కలుగదు.

నహి ప్రఫుల్లం సహకారమేత్య వృక్షాంతరం కాంక్షతి షట్పదాళిః (ర.వం.)

పూతదొడిగిన మామిడి చెట్టుమీది తుమ్మెదలు మరోచెట్టును ఇష్టపడవు కదా?

నహి భిక్షుకాః సంతీతి స్థాల్యో నాధిశ్రీయంతే (మ.భాష్య. 6ఆ)

బిచ్చగాళ్లు ఉన్నారు కదా అని అన్నం వండుకోకుండా ఉంటామా?

నహి భిక్షుకో భిక్షుకాంతరం యాచితుమర్హతి సత్యన్యస్మిన్నభిక్షుకే.

మరో బిచ్చగాడు లేనప్పుడు ఒక బిచ్చగాడు మరో బిచ్చగాణ్ని యాచించడమనేది ఉండదు.

నహి మృత్యుః ప్రతీక్షేత కృతం వాప్యథవాఽకృతమ్. (గ.పు.)

మనం చేసిన పనులను గాని, చేయవలసిన పనులను గాని దృష్టిలో పెట్టు కొని మృత్యువు వేచియుంటదు.

నహి వంధ్యా విజానాతి గుర్వీం ప్రసవవేదనామ్.

దుర్భరమైన ప్రసవవేదన గొడ్రాలికేం తెలుస్తుంది?

నహి శక్యం దైవమన్యథాకర్తుమభియుక్తేనాపి (కాదం.)

ఎంత సమర్థుడైనా దైవాన్ని మార్చలేడు.

నహి శర్కరాభిలాషిభిరిక్షోః కాండాని పూజ్యంతే (వై.శ; నీల. 33)

పంచదార కావాలనుకునేవాళ్లు చెరుకుగడలను నలగగొట్టాలికాని పూజ చేస్తే ఏం ప్రయోజనం?

నహి శ్యామాకబీజం పరికర్మసహస్రేణాపి కలమాంకురాయ కల్పతే

ఎంత చేసినా శ్యామాకపువిత్తునుండి కలమాంకురం పుడుతుందా?

నహి సర్వః సర్వం జానాతి (బా.రా. 1అం)

ఎవరికీ అన్ని విషయాలు సమగ్రంగా తెలియవు.

నహి సహస్రేణాప్యంధైః పాటచ్చరేభ్యో గృహం రక్ష్యతే

గుడ్డివాళ్లు వందమందైనా దొంగలవల్ల ఇంటిని రక్షింపలేరు.

నహి స్వర్ణే ధ్వనిస్తాదృక్కాంస్యే యాదృక్ప్రజాయతే.

కంచు మోగినట్లు కనకం మోగదు కదా?

నహీంగితజ్ఞోఽవసరేఽవసీదతి (కిరా.4.20)

ఇంగితజ్ఞుడు కష్టసమయాల్లో బాధపడడు.

నహ్యజాతే పుత్రే నామధేయకరణమ్.

పుత్రుడు పుట్టందే పేరు పెట్టం కదా!

న హ్యయం స్థాణోరపరాధః యదేనమంధో న పశ్యతి.

ఎదుట ఉన్న రాతిని గుడ్డివాడు చూడక పడిపోతే అది ఆ రాతి తప్పు కాదు కదా?

న హ్యహాని నివర్తంతే. (మ.భార. 6)

గడిచిపోయిన కాలం తిరిగిరాదు.

నహ్యేకపక్షో విహగః ప్రయాతి. (వృ.స్మృ.)

ఒక రెక్కతో పక్షి ఎగురలేదు కదా?

నహ్యేకస్మాద్గురోర్జ్ఞానముత్థితం స్యాత్సుపుష్కలమ్.

ఒక్క గురువుదగ్గర మాత్రమే చదివితే జ్ఞానం పరిపూర్ణం కాదు.

నహ్యేకస్మిన్నతిశయవతాం సన్నిపాతో గుణానామ్

ఉత్తమగుణాలన్నీ ఒకచోట ఉండవు కదా!

నహ్యౌషధిపరిజ్ఞానాద్వ్యాధేః శాంతిః క్వచిద్భవేత్

ఓషధులు తెలిసినంత మాత్రాన రోగాలు శాంతించవు గదా!

నాకవిత్వమధర్మాయ మృతయే దండనాయ వా.

కవిత్వం వ్రాయనంతమాత్రాన పాపం కాదు. చావు రాదు. ఎవరూ శిక్షించరు.

నాకార్యమస్తి క్రుద్ధస్య నావాచ్యం విద్యతే క్వచిత్ (వా.రా. 6-55-6)

కోపిష్ఠికి చేయకూడనిదంటూ, పలుకరానిదంటూ ఏమీ ఉండదు.

నాకాలే కన్యచిన్నాశః (హితో. 2-17)

కాలం రానిదే ఏదీ నశించదు.

నాగ్నిరగ్నౌ ప్రవర్తతే (వా.రా. 5-55-22)

అగ్ని అగ్నిని కాల్చజాలదు.

నాత్మార్థమభిరూపమన్నం పాచయేత్ (ఆ.ధ.సూ. 2-4-8-4)

తన ఒక్కనికోసం పక్వాన్నాలు వండించుకోగూడదు.

నాదత్వా మిష్టమశ్నీయాత్

ఇతరులకు పెట్టకుండా ఒక్కరే మధురపదార్థాలు తినగూడదు.

నాధార్మికే వసేద్గ్రామే (మ.స్మృ.4.60)

ధర్మబుద్ధి లేనివాళ్లు ఉన్న గ్రామంలో నివసించగూడదు.

నానాఫలైః ఫలతి కల్పలతేవ విద్యా

విద్య కల్పలతవలె నానావిధఫలాలను ఇస్తుంది.

నానృతాత్ పాతకం మహత్

అసత్యంకన్నా మరో పాపం లేదు.

నానృషిః కురుతే కావ్యమ్

ఋషి కానివాడు కావ్యం వ్రాయలేడు.

నాన్నోదకసమం దానమ్

అన్నోదకాల దానంతో సమానమైన దానం మరొకటి లేదు.

నాన్యస్య గంధమపి మానభృతః సహంతే (అభి.శా. 6అం)

అభిమానవంతులు శత్రువుల వాసనను కూడా సహించరు.

నాన్యదృష్టం స్మరత్యన్యః

ఒకడు చూసింది మరొకడు స్మరణకు తెచ్చుకోలేడు.

నాపరీక్ష్య మహీపాలః కుర్యాత్ సచివమాత్మనః (మ.భార. 5-6-119)

రాజు జాగ్రత్తగా ఆలోచించకుండా ఎవరినీ తన మంత్రులుగా నియమించుకోరాదు.

నాపతిః సుఖమేధేత యా స్యాదపి శతాత్మజా (వా.రా. 2-30-29)

వందమంది సంతానమున్నా భర్త లేని స్త్రీ సుఖాన్ని పొందలేదు.

నామిశ్రం హిరణ్యం హిరణ్యరేతసమర్హతి

చొక్కమైన బంగారానికి అగ్నిశుద్ధి అనవసరం.

నాయం రత్నస్య దోషో దృషదితి యదిదం క్షిప్రమంధాః క్షిపంతి

గుడ్డివాడు రత్నాన్ని రాయి అనుకొని దూరంగా పారవేస్తే ఆదోషం రత్నానిది కాదు కదా!

నాలం సుఖాయ సుహృదో నాలం దుఃఖాయ శత్రవః

సుఖానికి స్నేహితులు కారణం కారు. దుఃఖానికి శత్రువులు కారణం కారు.

నావిష్ణుః పృథివీపతిః

విష్ణ్వంశ లేనివాడు రాజు కాలేడు.

నాశిష్యాయోపయుజ్యేత

అయోగ్యుడైన శిష్యునికి ఉపదేశించగూడదు.

నానమీక్ష్య పరం స్థానం పూర్వమాయతనం త్యజేత్ (హితో. 1-109)

పరస్థలాన్ని గురించి ఆలోచించుకోకుండా పూర్వస్థలాన్ని వదలుకోగూడదు.

(క.సా 1-6_121)

నాసాధ్యం వ్యవసాయినః

క్రియాశీలికి అసాధ్యమంటూ ఉండదు.

(ఆ.ధ సూ.)

నాసౌ మే సపత్న ఇతి బ్రూయాత్

ఇతడు నా శత్రువు' అని చెప్పుకోగూడదు.

(బు చ. 23-41)

నాస్తి కామసమో రిపుః

కామంతో సమ సమైన మరో శత్రువు లేదు.

నాస్తి క్షుధాసమం దుఃఖమ్

ఆకలితో సమానమైన దుఃఖం లేదు.

నాస్తి గ్రామః, కుతః సీమా

ఊరే లేదు. ఇక సరిహద్దు ఎక్కడుంటుంది.

నాస్తి చక్షుఃసమం తేజః

కంటితో సమానమైన వెలుగు లేదు.

నాస్తి జీవితాదన్యదభిమతతరమిహ జగతి సర్వజంతూనామ్. (కాదం.)

లోకంలో ఏ ప్రాణికీ ప్రాణంకంటె ఎక్కువ ఇష్టమైనది మరొకటి ఉండదు.

నాస్తి జ్ఞానాత్ పరం సుఖమ్

జ్ఞానంకన్న సుఖాన్ని కలిగించేది మరొకటి లేదు.

(మ.స్తో. 40)

నాస్తి తత్త్వం గురోః పరమ్.

గురువుకన్నా శ్రేష్ఠమైన తత్త్వం లేదు.

(మ.భార: శాంతి)

నాస్తి మాతృసమా ప్రియా

తల్లితో సమానమైన ప్రేమమూర్తి మరొకరు లేరు.

నాస్తి మూలమనౌషధమ్

ఔషధానికి పనికిరాని కందమూలాలు ఉండవు.

నాస్తి విద్యాసమం చక్షుః

విద్యను పోలిన కన్ను లేదు.

నాస్తి వేదాత్పరా కృతిః

వేదంకన్న శ్రేష్ఠమైన గ్రంథం లేదు.

నాస్తి వ్యసనినాం కించిద్భువి పర్యాప్తయే ధనమ్. (క.సా. 5-3-201)

దురభ్యాసాలు ఉన్నవాళ్ళకు ఎంత ధనమైనా సరిపోదు.

నాస్త్యచౌరః కవిజనః

చౌర్యం చేయని కవి ఉండడు.

నాస్త్యచౌరో వణిగ్జనః

చౌర్యం చేయని వర్తకుడుండడు.

నాహంకారాత్ పరః శత్రుః

అహంకారంకన్న మరో శత్రువు లేదు.

నికటస్థం గరీయాంసమపి లోకో న మన్యతే (హితో)

ఎంత గొప్పవాడైనా దగ్గరలో ఉంటే వాణ్ణి లోకం గౌరవించదు.

నిజధర్మార్జితానాం హి వినాశో నాస్తి సంపదామ్. (క.సా. 3-5-14)

స్వధర్మంతో ఆర్జించిన సంపదలకు వినాశం ఉండదు.

నిత్యం సన్నిహితో మృత్యుః కర్తవ్యో ధర్మసంగ్రహః

చావు ఎప్పుడూ పొంచి ఉంటుంది. కనుక నిరంతరం ధర్మాన్ని సంపాదించు కుంటూ ఉండాలి.

నిరంకుశాః కవయః

కవులు నిరంకుశులు.

నిరక్షరాస్యశ్ఛాత్రోఽయం మూర్ఖాచార్యం వినిందతి (పా.లో. 184)

అక్షరాలు రాని విద్యార్థి ఆచార్యునికేమీ రాదని నిందించినాడట.

నిరక్షరే వీక్ష్య మహాధనత్వం విద్యానవద్యా విదుషా న హేయా

అక్షరంముక్క రానివాళ్ళు కూడా గొప్ప ధనవంతులౌతూ ఉండటం చూచి విద్వాంసులు విలువైన విద్యను ఆర్జించటం మానకోగూడదు.

నిరస్తపాదపే దేశే హ్యేరండోఽపి ద్రుమాయతే (హితో)

ఏ చెట్టూ లేనిచోట ఆముదపుచెట్టే మహావృక్షంగా పరిగణింపబడుతుంది.

నిరామయస్య కిమాయుర్వేదవిదా!

ఆరోగ్యవంతునికి వైద్యునితో పనేమి?

నిరాహారాః ప్రజాః శోచ్యాః (మ.భార.5-7-76)

తిండిలేక కడుపు మాడే ప్రజలపై సానుభూతి చూపాలి.

నిరాశ్రయా న శోభంతే పండితా వనితా లతాః

లతలు, పండితులు, స్త్రీలు ఆశ్రయంలేనిదే శోభించరు.

నిరీక్షతే కేళీవనం ప్రవిశ్య క్రమేలకః కంటకజాలమేవ

ఒంటె క్రీడావనంలో ప్రవేశించి ముండ్లనే వెదకుతుంటుంది.

నిరీహాణామీశస్తృణమివ తిరస్కారవిషయః

ఏ కోరికలూ లేనివాళ్ళు రాజును గడ్డిపరక మాదిరిగా తిరస్కరిస్తారు.

నిర్దోషాప్యగుణా వాణీ న విద్యజ్జనరంజనీ (మ.వి. 1-19)

దోషాలు లేనంతమాత్రాన గుణరహితమైన వాక్కు విద్వాంసులను ఆనంద పరచజాలదు.

నిర్ధనతా ప్రకామమపరం షష్ఠం మహాపాతకమ్ (మృచ్ఛ. 37)

దారిద్ర్యం ఆరో మహాపాతకం.

నిర్ధనస్య కుతః సుఖమ్ ?

దరిద్రునికి సుఖమెక్కడిది?

నిర్వాణదీపే కిము తైలదానమ్ ?

దీపం ఆరిపోయినతరువాత నూనె పోసి ఏం ప్రయోజనం?

నిర్విశేషం న సామాన్యమ్.

విశేషధర్మం లేకుండా సామాన్యధర్మం ఉండదు.

నిర్వేద ఏవ ఖల్వనుక్తగ్రాహిణం స్వామినము పాశ్రితస్య భృత్యజనస్య (అ.భి.వా)

ఏది చెపితే అది వినే మనస్తత్వం ఉన్న అధికారిని ఆశ్రయిస్తే ఉద్యోగులకు దుఃఖం తప్పదు కదా?

నిష్ణాతోఽపి చ వేదాంతే సాధుత్వం నైతి దుర్జనః (భా.వి. 1-85)

వేదాంతంలో నిష్ణాతుడైనంతమాత్రాన దుర్జనుడు సుజనుడు కాలేడు.

నిఃస్పృహస్య తృణం జగత్

ఆశ లేనివానికి లోకం గడ్డిపరకతో సమానం.

నిస్సారస్య పదార్థస్య ప్రాయేణాడంబరో మహాన్

సారంలేని పదార్థానికి మెరుగులెక్కువ. (వట్టి గేదెకు అరపులెక్కువ.

నీచాః కలహమిచ్ఛంతి సంధిమిచ్ఛంతి సాధవః

నీచులు కలహం కోరుకుంటారు. సజ్జనులు సంధిని కోరుకుంటారు.

నీచాశ్రయో న కర్తవ్యః కర్తవ్యో మహదాశ్రయః

నీచుల నాశ్రయించ గూడదు. ఉత్తములనే ఆశ్రయించాలి.

నీచైర్గచ్ఛత్యుపరి చ దశా చక్రనేమిక్రమేణ (మే.సం.2-49)

చక్రపు పట్టావలె అదృష్టం ఒకప్పుడు ఉచ్చదశలో ఉంటుంది. మరొకప్పుడు నీచదశలో ఉంటుంది.

నీచో వదతి న కురుతే

నీచుడు మాటలు చెప్పడమే కాని పని చేయడు.

నీతే రత్నే భాజనే కో నియోగః? (ప్ర.యో. 2-49)

రత్నం పోయిన తరువాత రత్నపేటికను జాగ్రత్తపరిస్తే ఏం ప్రయోజనం?

నృణాం ప్రేమేతి కా మాత్రా ప్రాప్తం ప్రేమ ప్రభోర్యది (మ.సు.సం.)

భగవంతుని ప్రేమే లభించినప్పుడు ఇక మానవుల ప్రేమ ఎంతటిది?

నేశే బలస్యేతి చరేదధర్మమ్. (మ.భార.)

బలం ఉంది కదా అని అధర్మాన్ని ఆచరించ గూడదు.

నైకః ప్రపద్యేతధ్వానమ్ (మ.స్మృ. 4.60)

ఏకాకిగా ప్రయాణం చేయగూడదు.

నైకః సుఖీ. (చ.సం; సూ.స్థా.8అ)

ఒక్కడే సుఖం అనుభవించగూడదు.

నైకః సుప్తేషు జాగృయాత్. (పం.తం.)

అందరూ నిద్రలో ఉన్నప్పుడు ఒక్కడు మెలకువతో ఉండరాదు.

నైవాశ్రితేషు మహతాం గుణదోషశంకా.

పెద్దలు తమనాశ్రయించిన వాళ్ల గుణదోషాలను పట్టించుకోరు.

నైషధం విద్వదౌషధమ్

శ్రీహర్షుని నైషధకావ్యం విద్వాంసులకు ఔషధప్రాయం.

నో ఖల్వంధాః సహస్రమపి పాంథాః పంథానం విదంతి

గుడ్డివాళ్లు వెయ్యిమందైనా మార్గాన్ని తెలుసుకోలేరు.

నోచ్ఛిష్టం కస్యచిద్దద్యాత్ (మ.స్మృ. 2-56)

ఎంగిలిచేసినదాన్ని ఎవరికీ పెట్టగూడదు.

నోత్తరస్యాం ప్రతీచ్యాం వా కుర్వీత శయనే శిరః (చారుచర్య)

ఉత్తరంవైపు కానీ, పడమరవైపు కానీ తలచేసి నిద్రపోగూడదు.

నోదకే శకటో యాతి నచ నౌర్గచ్ఛతి స్థలే (హితో. 1-95)

నీటిలో బండి నడవదు. నేలపై నావ నడవదు.

న్యాయోపాత్తేన విత్తేన కర్తవ్యం హ్యాత్మరక్షణమ్. (వ.స్మృ. 12-2)

న్యాయ్యంగా సంపాదించిన ధనంతో తననూ, తన కుటుంబాన్నీ పోషించుకోవాలి.

న్యాయ్యాత్పథః ప్రవిచలంతి పదం న ధీరాః (సు.త్రి.)

ధీరులు న్యాయమార్గాన్ని ఏమాత్రమూ తప్పరు.

పంకో హి నభసి క్షిప్తః క్షేప్తుః పతతి మూర్ధని

పైకి బురద విసిరితే అది విసిరినవాని తలమీదే పడుతుంది.

పంచభిర్మిళితైః కిం యజ్జగతీహ న సాధ్యతే (నై.చ.)

ఐదుగురు కలిసి కలిసికట్టుగా పనిచేస్తే లోకంలో సాధించరానిదంటూ ఏముంటుంది.?

పండితః పండితం దృష్ట్వా శ్వానవద్గుర్గురాయతే.

ఒక పండితుడు మరో పండితుణ్ని చూసి కుక్కలాగా గుర్రుమంటాడు.

పక్షపాతో హి గుణదోషౌ విపర్యాసయతి. (కా.మీ)

పక్షపాతం గుణదోషాలను తలకిందులుగా చేస్తుంది.

పచ్యతాం రోటికా శీఘ్రం యావదుష్ణా హసంతికా (పా.లో. 197)

పొయ్యిలో నిప్పు ఉన్నప్పుడే రొట్టె కాల్చుకో.

పఠతో నాస్తి మూర్ఖత్వమ్.

చదువువల్ల మూర్ఖత్వం పోతుంది.

పఠన్ నాన్యమతిర్భవేత్ (యా.శి. 2-29)

చదువుతున్నప్పుడు మనస్సును ఇతరవిషయాలపై నిలువగూడదు.

పతనాంతాః సముచ్ఛ్రియాః.

పెరుగుట విరుగుట కొరకే.

పతివ్రతాప్యరూపా స్త్రీ పరిణేత్రే న రోచతే (మ.వి. 1-19)

శీలం ఉన్నా అందం లేకపోతే కన్యను ఏ వరుడు నచ్చుతాడు?

పత్తనే సతి గ్రామపరీక్షా ? (మాళ.మి. 1అం)

పట్టణముండగా పల్లెలోనా రత్నపరీక్ష?

పదం సహేత భ్రమరస్య పేలవం శిరీషపుష్పం న పునః పతత్రిణః(కు.సం.5-4)

మృదువైన దిరిసెనపువ్వు తుమ్మెదపాదాన్ని సహించగలుగుతుంది కాని పక్షి పాదాన్ని సహించలేదు కదా!

పయఃపానం భుజంగానాం కేవలం విషవృద్ధయే.

పాములకు పాలు పోయటం విషవృద్ధికోసమే.

పయోఽపి శౌండికీహస్తే మదిరాం మన్యతే జనః

కల్లు అమ్ముకునే స్త్రీచేతిలో పాలున్నా లోకం కల్లుగానే భావిస్తుంది.

పరదుఃఖేనాపి దుఃఖితా విరళాః

ఇతరుల దుఃఖాన్ని చూచి బాధపడేవాళ్లు అరుదుగా ఉంటారు.

పరబుద్ధిర్వినాశాయ.

పరుల ఆలోచన వినాశాన్ని కలిగిస్తుంది.

పరవృద్ధిమత్సరి హి మనో హి మానినామ్ (శి.వ.15-1)

అభిమానవంతుల మనస్సు తమ శత్రువుల వృద్ధిని సహించదు.

పరసదననివిష్టః కో లఘుత్వం న యాతి?

ఇతరుల ఇండ్లలో ఉండే ఎవడు చులకన కాడు?

పరసేవైకసక్తానాం కో హి స్నేహో నిజే జనే? (క.సా.)

ఇతరుల సేవలోనే ఆసక్తులైన వాళ్లకు తమవాళ్లపైన స్నేహమెక్కడుంటుంది?

పరహితనిరతానామాదరో నాత్మకార్యే.

పరుల హితమంటే ఆదరమున్నవాళ్లకు తమ పనులమీద ఆసక్తి ఉండదు.

పరహితనిరతా భవంతు భూతగణాః (మా.మాధ.)

ప్రాణులందరూ పరహితంలో ఆసక్తి చూపుదురు.

పరాన్నం ప్రాణసంకటమ్.

పరులు పెట్టే అన్నం ప్రాణసంకటాన్ని కలిగిస్తుంది.

పరావృత్తభాగధేయానాం దుఃఖం దుఃఖానుబంధి (విక్ర)

అదృష్టం వక్రించినవాళ్లకు కష్టాలు వెంటవెంట వస్తుంటాయి.

పరిత్యజేదర్థకామౌ యౌ స్యాతాం ధర్మవర్జితౌ (మ స్మృ. 4-176)

ధర్మవిరుద్ధమైన అర్థకామాలను పరిత్యజించాలి.

పరిపూర్ణేఽపి తటాకే కాకః కుంభోదకం పిబతి.

చెరువునిండా నీళ్లు ఉన్నప్పటికీ కాకి ఇండ్లలోని కుండల నీటినే తాగుతుంది,

పరిభవోఽరిభవో హి దుఃసహః (శి.వ. 6-45)

శత్రువులవల్ల కలిగే అవమానం భరింపరానిది.

పరిహాసవిహీనస్య జంతోర్జన్మ నిరర్థకమ్

నవ్వని వాని జీవితం దండగ.

పరే బ్రహ్మణి కోఽపి న సక్తః (భ.గో. 7)

పరబ్రహ్మపై ఆసక్తి చూపే వాళ్లు ఎవరూ లేరు.

పరోపకారః పుణ్యాయ పాపాయ పరపీడనమ్.

పరోపకారంవల్ల పుణ్యం, పరపీడనంవల్ల పాపం కలుగుతుంది.

పరోపకారాయ సతాం విభూతయః (హితో;స.వ మా. 46-23)

సజ్జనుల సంపదలు పరోపకారంకోసమే.

పరోపకారజం పుణ్యం న స్యాత్ క్రతుశతైరపి.

పరోపకారంవల్ల కలిగే పుణ్యం ఎన్ని యాగాలు చేసినా లభించదు.

పరోపకారార్థమిదం శరీరమ్.

ఈ శరీరం పరోపకారంకోసమే.

పరోపఘాతక్రియయా వర్జయేదర్జనం శ్రియః (వి.పు. 3-8-23)

ఇతరులకు హానికలిగించేవిధంగా ధనాన్ని ఆర్జించకూడదు.

పరోపదేశవేళాయాం శిష్టాః సర్వే భవంతి వై

ఇతరులకు ఉపదేశం చేసేప్పుడు అందరూ పెద్దవాళ్లే.

పరోపదేశే పాండిత్యం సర్వేషాం సుకరం నృణామ్. (హితో. 1-110)

ఇతరులకు ఉపదేశం చేయడంలో అందరూ తెలివిగలవాళ్లే.

పశ్చాత్తాపో హి సర్వేషామఘానాం నిష్కృతిః పరా (స్కం.పు.బ్రహ్మ 22-85)

అన్ని పాపాలకూ పశ్చాత్తాపమే ఉత్తమమైన ప్రతీకారం.

పశ్యస్యద్రౌ జ్వలదగ్నిం న పునః పాదయోరధః

పర్వతంమీద మండుతూఉన్న నిప్పును చూడగలవు కాని కాళ్ల కింద ఉన్న నిప్పును మాత్రం చూడలేవు.

పర్వతే పరమాణౌ చ పదార్థత్వం ప్రతిష్ఠితమ్.

పర్వతమూ పదార్థమే. పరమాణువూ పదార్థమే.

పశ్యతి పిత్తోపహతః శశిశుభ్రం శంఖమపి పీతమ్.

పైత్యదోషం ఉన్నవానికి తెల్లని శంఖం కూడా పచ్చగానే కనిపిస్తుంది.

పాటచ్చరలుంఠితే వేశ్మని కిము యామికజాగరణమ్?

ఇంటిని దొంగలు దోచుకానిపోయినతరువాత భటులు మేల్కొంటే ఏం ప్రయోజనం?

పాణౌ పయసా దగ్ధే తక్రం ఫూత్కృత్య పామరః పిబతి.

వేడిపాలతో చేతులు కాలితే పామరుడు మజ్జిగను కూడా ఊదుకొని తాగుతాడు.

పాతయితుమస్తి శక్తిర్వాయోర్వృక్షం న చోన్నమితుమ్.

గాలికి చెట్లను పడవేసే శక్తే కాని పైకి ఎత్తగలిగే శక్తి లేదు కదా!

పాతయితుమేవ శక్తిర్నాఖోరుద్ధర్తుమున్నమితుమ్ (పం.తం. 1-15)

ఎలుక అన్నపాత్రను కింద పడవేయగలదే కాని మళ్లీ పైన పెట్టలేదుకదా,

పానాదర్థశ్చ కామశ్చ ధర్మశ్చ పరిహీయతే (వా.రా. 4346-3.)

మద్యపానంవల్ల ధర్మార్థకామాలు నశిస్తాయి.

పాపం కృత్వానుతప్యేత.

పాపం చేస్తే పశ్చాత్తాపపడాలి.

పాపాత్మనాం పాపశతేన కింవా?

పాపాత్ములకు వందపాపాలు ఒకలెక్కా?

పాపాయ పరపీడనమ్.

పరులను బాధిస్తే పాపం కలుగుతుంది.

పాపీ చిరాయుః.

పాపాత్ముడు చిరకాలం జీవిస్తాడు.

పాపీ పాపేన హన్యతే.

ఎవని పాపం వాణ్ని నశింపజేస్తుంది.

పాపే రతిం మా కృథాః (సు.త్రి. 2-77)

పాపకార్యాలపై ప్రీతిని చూపకు.

పావకా నః సరస్వతీ.

మన విద్య పవిత్రమైన భావాలను వ్యాప్తిచేయుగాక!

పావకో లోహసంగేన ముద్గరై రభిహన్యతే.

లోహంతో పాటు నిప్పుకూడా సుత్తెల దెబ్బలు తింటుంది.

పిండముత్సృజ్య కరం లేఢి.

అన్నపుముద్దను వదలి వట్టి చేతిని నాకుతున్నాడు.

పిండే పిండే మతిర్భిన్నా

పుర్రెకో బుద్ధి.

పితుర్దశగుణం మాతా. (వ.ధ.సూ.)

తండ్రి కన్న తల్లి పదిరెట్లు గొప్ప.

పితుర్దశ శతం మాతా గౌరవేణాతిరిచ్యతే (వ.స్మృ. 284)

తండ్రికంటె తల్లి వేయిరెట్లు గౌరవించదగింది.

పితృదేవో భవ (తైత్తి)

తండ్రిని దేవునిగా భావించు.

పిత్తం యది శర్కరయా శామ్యతి కోఽర్థః పటోలేన?

శర్కరతోనే పైత్యం శాంతిస్తున్నప్పుడు ఇక పొట్లకాయ ఎందుకు?

పిత్తేన దూనే రసనే సితాపి తిక్తాయతే (నై.చ.)

పైత్యం ఉన్నప్పుడు శర్కరకూడా నాలుకకు చేదుగానే ఉంటుంది.

పిధాతుం శక్యుయాద్ద్వారం పురస్య న నృణాం ముఖమ్. (పా.లో. 308)

నగరద్వారాన్నైనా మూసివేయవచ్చు కాని జనుల నోళ్లను మూసివేయలేం.

పిపాసితైః కావ్యరసో న పీయతే

దప్పిగొన్న వాళ్లు కావ్యరసం తాగరు కదా?

పిశాచానాం పిశాచభాషయైవ ఉత్తరం దేయమ్.

పిశాచాలకు పిశాచభాషలోనే సమాధానం చెప్పాలి. (మొండివానికి మొండి సమాధానమే చెప్పాలి.)

పీడయన్ భృత్యవర్గం హి ఆత్మా సమపకర్షతి (శు.నీ. 2-401)

సేవకులను బాధించేవాడు తనకు హాని తెచ్చుకుంటాడు.

పీయూషేఽపి హి భేషజభావోపహతే భవత్యరుచిః (ఆ.సప్త.)

మందుగా ఇస్తే అమృతమైన కూడా అరుచి ఏర్పడుతుంది.

పుత్రః శత్రురపండితః

చదువుకోని పుత్రుడు తండ్రికి శత్రువు.

పుత్రాదపి ధనభాజాం భీతిః

ధనవంతులకు పుత్రులవల్ల కూడా భయమే.

పుత్రాదిచ్ఛేత్ పరాజయమ్.

తండ్రి పుత్రునినుండి పరాజయాన్ని కోరుకోవాలి.

పుత్రోత్సవే మాద్యతి కా న హర్షాత్? (కు.సం.11-17)

పుత్రుడు జన్మించినపుడు ఏ తల్లి సంతోషంతో ఉప్పొంగిపోదు?

పురాణమిత్యేవ న సాధు సర్వమ్ (మాళ.మి. 1-2)

పాతదైనంతమాత్రాన ప్రతిదీ ఉత్తమమైనది కాదు.

పుష్కరే స్నాతమాత్రస్య సర్వమేవ ప్రణశ్యతి (మ.భార. 3-)

పుష్కరాలసమయంలో స్నానం చేసినంతమాత్రాన్నే పాపాలన్నీ నశిస్తాయి.

పూర్వే వయసి తత్కుర్యాద్యేన వృద్ధః సుఖం వసేత్ (మ.భార. 5-3)

వార్ధకంలో సుఖాన్ని కలిగించే పనులనే యౌవనంలో చేయాలి.

పృచ్ఛన్ పృచ్ఛన్ జనాన్ పాంథశ్చీనదేశమపి వ్రజేత్ (పా.లో. 134)

అడుగుతూ అడుగుతూ చైనాదేశానికి కూడా పోవచ్చు.

పృథివ్యాం త్రీణి రత్నాని అన్నమాపః సుభాషితమ్.

అన్నం, జలం, సుభాషితం—ఈ మూడూ విలువైన రత్నాలు.

పేశలం హి సతీమనః.

స్త్రీల మనస్సు సుకుమారమైనది.

ప్రకృష్టస్య ప్రేమ్ణః స్ఖలితమవిషహ్యం హి భవతి. (రత్నా. 3-15)

గాఢమైన ప్రేమ భగ్నమైతే భరించటం కష్టం.

ప్రకృత్యా హ్యమణిః శ్రేయాన్నాలంకారశ్చ్యుతోపలః (కిరా. 15-15)

రత్నాలు పోయిన అలంకారం కన్నా రత్నం లేని అలంకారమే శ్రేష్ఠం.

ప్రక్షాళనాద్ధి పంకస్య పరమస్పర్శనం వరమ్.

బురదను తొక్కి కడుక్కోవడంకంటె దూరంగా ఉండటమే మేలు. (అడుసు తొక్కనేల, కాలు కడుగనేల!)

ప్రణామాంతః సతాం కోపః.

వెద్దలకోపం నమస్కారంతో శాంతిస్తుంది.

ప్రతీక్షతే జాతు న కాలమార్తిః

కష్టాలు కాలానికి వేచి ఉండవు.

ప్రత్యక్షే కిమనుమానమ్?

ప్రత్యక్షప్రమాణమే ఉండగా అనుమానప్రమాణమెందుకు?

ప్రత్యక్షే తు కవౌ లోకః సావజ్ఞః సుమహత్యపి (కా.మీ. 10-౯)

సన్నిహితంగా ఉన్నకవి ఎంతగొప్పవాడైనా ఆతనిపై లోకం అనాదరమే చూపుతుంది.

ప్రథమం మేఘరాజిర్దృశ్యతే. పశ్చాద్విద్యుల్లతా (విక్ర.)

మొదట మేఘాల వరస ఆతరువాత మెరవుతీగ కనిపిస్తుంది.

ప్రథమకబళే మక్షికాపాతః

మొదటిముద్దలోనే ఈగ పడింది.

ప్రద్వేషో బహుమానో వా సంకల్పాదుపజాయతే (స్వ.ద. 1-7)

రాగమైనా, ద్వేషమైనా మనఃసంకల్పంవల్లనే కలుగుతుంది.

ప్రధ్వంసినీ క్రూరసమాహితా శ్రీః (మ.భార. 5-4-)

ఇతరులను బెదిరించి నంపాదించిన నంపద త్వరలోనే నశిస్తుంది.

ప్రభవతి శుచిర్బింబగ్రాహే మణిర్న మృదాం చయః. (ఉ.చ; మ.చ.)

నిర్మలమైన రత్నమే ప్రతిబింబాన్ని గ్రహించగలుగుతుంది కాని మట్టిముద్ద గ్రహించజాలదు కదా!

ప్రభుచిత్తమేవ హి జనోఽనువర్తతే (శి.వ. 15-41)

జనులు ప్రభువుల అభిప్రాయాలనే అనుసరిస్తారు.

ప్రభుప్రసాదో హి తనోతి పౌరుషమ్ (ప్ర.చం. 2-224)

ప్రభువు అనుగ్రహం శక్తిని కలిగింపజేస్తుంది.

ప్రభుప్రసాదో హి ముదే న కస్య? (కు.సం.)

ప్రభువుల అనుగ్రహం ఎవరికి ఆనందాన్ని కలిగించదు?

ప్రభూతేఽపి ధనే తుష్టో దరిద్రః సోఽస్తి శాశ్వతమ్. (బు.చ. 26-60)

ఎంతధనం ఉన్నా తృప్తిలేనివాడు ఎప్పుడూ దరిద్రుడే.

ప్రభూణాం హి విభూత్యంధా ధావత్యవిషయే మతిః (క.సా. 3-3-138)

సంపదలవల్ల కన్నుగానని ప్రభువుల బుద్ధి అనుచితకార్యాలపై ప్రసరిస్తుంది.

ప్రమాణం పరమం శ్రుతిః (మ.భార.)

వేదమే పరమప్రమాణం.

ప్రమాదో ధీమతామపి.

బుద్ధిమంతులకుకూడా పొరపాట్లు వస్తూ ఉంటాయి.

ప్రయోజనమనుద్దిశ్య న మందోఽపి ప్రవర్తతే

ప్రయోజనం లేనిదే మూర్ఖుడు కూడా ఏ పనికీ పూనుకోడు.

ప్రయోజనాపేక్షితయా ప్రభూణాం ప్రాయశ్చలం గౌరవమాశ్రితేషు(కు.సం.3-1)

ప్రభువులు ప్రయోజనాన్ని అపేక్షించేవాళ్లు కనుక వాళ్లకు ఆశ్రితులపై ఉండే గౌరవభావం తాత్కాలికమైనదే.

ప్రసిద్ధమూర్ధ్వజ్వలనం హవిర్భుజః.

ఊర్ధ్వముఖంగా ప్రజ్వరిల్లడం అగ్నికి సహజగుణం.

ప్రాఙ్ముఖోఽన్నాని భుంజీత (ఆ.ధ.సూ. 1-31-1)

తూర్పుముఖంగా కూర్చొని భోజనం చేయాలి.

ప్రసూతాంతం హి యౌవనమ్.

యౌవనం ప్రసవం వరకే.

ప్రాణపరిత్యాగేనాపి రక్షణీయాః సుహృదసవః (కాదం.)

ప్రాణాలు పోయినా సరే స్నేహితుని ప్రాణాలు రక్షించాలి.

ప్రాణాయామః పరం బలమ్.

ప్రాణాయామం చక్కని బలకారి.

ప్రాణినాం హి నికృష్టాపి జన్మభూమిః పరా ప్రియా. (క.సా.)

జన్మనిచ్చిన భూమి గొప్పది కాకపోయినా దానిని మానవుడెంతగానో ప్రేమిస్తాడు.

ప్రాణాంతికే వివాహే చ వక్తవ్యమనృతం భవేత్ (మ.భార.3-209-3)

ప్రాణాపాయస్థితిలోనూ, వివాహసందర్భంలోనూ అసత్యమాడవచ్చు.

ప్రాణేభ్యోఽపి హి ధీరాణాం ప్రియా శత్రుప్రతిక్రియా. (క.సా. 1-4-125)

ధీరులకు ప్రాణాలకన్నా శత్రుప్రతీకారమే ప్రియమైనది.

ప్రాతారత్నం ప్రాతరిత్వా దధాతి (ఋగ్వే. 1-125-1)

ప్రొద్దున్నే లేచేవాళ్లు రత్నాలను పొందుతారు.

ప్రాప్తకాలం తు నీతిజ్ఞ ఉత్తిష్ఠేత్ కృష్ణసర్పవత్ (హితో. 3)

నీతిజ్ఞుడు సమయం వచ్చినప్పుడు నల్లతాచువలె విజృంభించాలి.

ప్రాప్తే తు షోడశే వర్షే పుత్రం మిత్రవదాచరేత్.

పదహారు సంవత్సరాలు నిండిన కుమారునితో తండ్రి మిత్రునివలె వ్యవహరించాలి.

ప్రాప్తేఽపి సోమయాజిత్వే సంబిత్వం నైవ ముంచతి.

సోమయాగం చేసినప్పటికీ సంబిత్వం మాత్రం పోలేదు.

ప్రాకృతాని తేజాంస్యప్రాకృతే జ్యోతిషి శామ్యంతి.

సామాన్యమైన తేజస్సు మహాతేజస్సులో అణగిపోతుంది.

ప్రాయః శ్వశ్రూస్నుషయోర్దృశ్యతే న సౌహృదం లోకే.

సాధారణంగా లోకంలో అత్తాకోడళ్లకు సౌహార్దం కనిపించదు.

ప్రాయః సమానవిద్యాః పరస్పరయశః పురోభాగాః (మాళ. 1-20)

సమానంగా చదువుకున్నవాళ్లు సాధారణంగా పరస్పరకీర్తి ప్రతిష్ఠల్లో తప్పులెన్నుకుంటుంటారు.

ప్రాయః స్వం మహిమానం క్షోభాత్ ప్రతిపద్యతే జంతుః (అ.శా. 6-31.)

సాధారణంగా క్షోభ కలిగినప్పుడే మానవుడు తన శక్తిని ప్రదర్శిస్తాడు.

ప్రాయేణ భార్యాదౌశ్శీల్యం స్నేహాంధో నేక్షతే జనః

మోహాంధుడు తన భార్య చెడునడతను పరికించడు.

ప్రాయేణ శ్రీమతాం లోకే భోక్తుం శక్తిర్న విద్యతే (మ.భార. 5-5-51)

సాధారణంగా లోకంలో ధనం ఉన్నవాళ్లకు కడుపునిండా భోజనం చేసే శక్తి ఉండదు.

ప్రాయేణ సామగ్ర్యవిధౌ గుణానాం పరాఙ్ముఖీ విశ్వసృజః ప్రవృత్తిః
(కు.సం. 3-28)

సాధారణంగా అన్నిగుణాలనూ బ్రహ్మ ఏఒక్కరిలో కూర్చడు.

ప్రాయేణ స్వసుఖాన్వేషీ పరార్థవిముఖో జనః (క్షేమేంద్రుడు)

ఎప్పుడూ తన సుఖంకోసమే తహతహపడేవాడు సాధారణంగా ఇతరుల సుఖాన్ని పట్టించుకోడు.

ప్రాయేణ భూమిపతయః ప్రమదా లతాశ్చ యః పార్శ్వతో వసతి తం పరివేష్టయంతి

సాధారణంగా లతలు, స్త్రీలు, రాజులు ప్రక్కన ఎవరుంటే వాళ్లనే ఆశ్రయిస్తారు.

ప్రాయేణాశ్రయగౌరవేణ లభతే హీనోఽపి మానార్హతామ్. (విశ్వ.చం 904)

పెద్దల ఆశ్రయముంటే సాధారణంగా నీచుడు కూడా గౌరవాన్ని పొందుతాడు.

ప్రాయో గచ్ఛతి యత్ర భాగ్యరహితస్తత్రైవ యాంత్యాపదః (సు.త్రి.)

అదృష్టం లేనివాణ్ని సాధారణంగా ఆపదలు వెంటాడుతూ ఉంటాయి

ప్రారబ్ధముత్తమగుణా న పరిత్యజంతి. (సు.త్రి.)

ప్రారంభించిన పనిని ఉత్తములెప్పుడూ వదలిపెట్టరు

ప్రాసాదశిఖరస్థోఽపి కాకః కిం గరుడాయతే ?

ఎత్తైనమేడపై కూర్చున్నంతమాత్రాన కాకి గరుడపక్షి ఔతుందా?

ప్రియం చ నానృతం బ్రూయాత్ (మ.స్మృ. 4-138)

ప్రియమైనా అసత్యాన్ని పలుకగూడదు.

ప్రియవాక్యస్య న ప్రియః?

ప్రియంగా మాట్లాడేవాణ్ని ఎవరు ఇష్టపడరు?

ప్రియా హి ప్రాణినాం దారాః

ప్రాణులకు భార్య అంటే ఎంతో ప్రేమ.

ప్రియే శుభాని కర్మాణి ద్వేష్యే పాపాని చైవ హి (మ.భార. 5-7-)

ఇష్టమైనవాని పనులు మంచివిగానూ, ఇష్టం కానివాని పనులు చెడ్డవిగానూ కనిపిస్తాయి..

ప్రియోఽపి భవతి ద్వేష్యః పరుషామీరయన్ గిరమ్. (మ.భార.

కఠినంగా మాట్లాడితే ఎంత మిత్రుడైనా శత్రువౌతాడు.

ప్రేక్షతామప్రదాయ న భుంజీత.

ఎదురుగా ఉన్న వాళ్ళకు పెట్టకుండా తినగూడదు.

బంధనభ్రష్టో గృహకపోతకో బిడాలికాలోకే పతితః (మాళ.మి.)

పంజరంనుండి తప్పించుకున్న పెంపుడుపావురం పిల్లికంతల్లో పడింది.

బధిరాన్మందకర్ణః శ్రేయాన్.

పూర్తి చెవిటికంటే కొంచెం వినబడేవాడు మెరుగు.

బలవతీ ద్వంద్వానాం ప్రవృత్తిః

సుఖదుఃఖాదిద్వంద్వాల ప్రవృత్తి చాలా బలమైనది.

బలవదపి శిక్షితానామాత్మన్యప్రత్యయం చేతః (అభి.శా. 1-2)

ఎంత నేరిమి గలవాళ్లకైనా తమపై విశ్వాసముండదు.

బలవానింద్రియగ్రామో విద్వాంసమపి కర్షతి (మ.స్మృ. 2-215)

బలీయమైన ఇంద్రియాలు విద్వాంసుణ్ణి కూడా ఆకర్షిస్తాయి.

బలీ బలం వేత్తి న వేత్తి నిర్బలః

బలవంతునికే కాని బలహీనునికి బలాన్ని గురించి తెలుస్తుందా?

బలీయసీ కేవలమీశ్వరేచ్ఛా.

భగవంతుని ఇచ్ఛ చాలా బలీయమైనది.

బహు కృత్వాపి మన్యంతే స్వల్పమేవ మహాశయాః.

గొప్పవాళ్లు ఇతరులకు తామెంత గొప్పఉపకారం చేసినా కొద్దిదిగానే భావిస్తారు.

బహుదోషా హి శర్వరీ (మృచ్ఛ. 1-58)

రాత్రివూట ఎన్నో అనర్థాలు ఎదురౌతాయి.

బహుభాషిణో న శ్రద్దధాతి లోకః (కాదం. 6ఆ.)

లోకం వాచాలుల మాటలను పట్టించుకోదు.

బహుభ్యః శ్రోతవ్యమ్, బహుధా శ్రోతవ్యమ్.

చాలామందినుండి వినాలి. చాలా రీతులుగా వినాలి.

బహుమిత్రకరః సుఖం వసతే (మ.భార. 3-313-67)

చాలామంది మిత్రులు ఉన్నవాడు సుఖంగా ఉంటాడు.

బహురత్నా వసుంధరా.

భూమి అనేక రత్నాలకు నిలయం.

బహూనామప్యసారాణాం మేళనం కార్యసాధనమ్.

బలహీనులైనా చాలామంది కలిస్తే కార్యాన్ని సాధించవచ్చు.

బహ్వారంభో లఘుక్రియా.

మొదట పెద్దగా కనిపిస్తుంది. చివరికి సూక్ష్మంగా ముగుస్తుంది.

బహ్వాశ్చర్యా హి మేదినీ.

లోకంలో ఎన్నో వింతలు జరుగుతూఉంటాయి.

బాలః పాయసదగ్ధో దధ్యపి ఫూత్కృత్య భక్షయతి.

వేడిపాయసం తాగి నోరు కాల్చుకున్న బాలుడు పెరుగును కూడా ఊదు కొని తాగుతాడు.

బాలవృద్ధేభ్యః అన్నమదత్వా న భుంజీత (ధ.సిం.)

పిల్లలకూ, వృద్ధులకూ పెట్టనిదే భుజించగూడదు.

బాలాదపి సుభాషితమ్. (మ.స్మృ. 2-238)

బాలుడైనా మంచిమాట పలికితే గ్రహించాలి.

బాలానాం రోదనం బలమ్.

చిన్నపిల్లలకు ఏడుపే బలం.

బుద్ధిః కర్మానుసారిణీ

బుద్ధి కర్మానుసారంగా ప్రవర్తిస్తుంది.

బుభుక్షితం న ప్రతిభాతి కించిత్.

ఆకలితో కడుపు మాడుతున్నవానికి ఏమీ తోచదు.

బుభుక్షితః కిం ద్వికరేణ భుంక్తే ?

ఎంత ఆకలైనా రెండు చేతుల్తో తింటారా?

బుభుక్షితః కిం న కరోతి పాపమ్?

ఆకలిగొన్నవాడు ఏ పాపం చేయతలపెట్టడు?

బుభుక్షితస్య కిం నిమంత్రణాగ్రహః

ఆకలిగొన్నవాణ్ని బలవంతంగా భోజనానికి ఆహ్వానించాల్సిన అవసరం లేదు.

బుభుక్షితైర్వ్యాకరణం న భుజ్యతే.

ఆకలిగొన్నవాళ్లు వ్యాకరణాన్ని భుజించరు.

బ్రాహ్మే ముహూర్తే బుధ్యేత (మ.స్మృ. 4-92)

బ్రాహ్మముహూర్తంలో నిద్రనుండి మేల్కోవాలి.

భక్షితేఽపి లశునే న రోగశాంతిః

ఉల్లిగడ్డ తిన్నా రోగం తగ్గలేదు.

భక్ష్యమాణో నిరాదాయః సుమేరుపి హీయతే

ఆదాయమేమీ లేకుండా తింటూ కూర్చుంటే మేరువన్వతంకూడా తరిగి పోతుంది.

భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః ! (యజు.)

ఓ దేవతలారా! ఎప్పుడూ మంగళకరమైన మాటలే విందుముగాక!

భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః! (యజు.)

ఎప్పుడూ మంగళకరమైన వాటినే చూతుముగాక!

భక్షితేఽపి లశునే న శాంతో వ్యాధిః

ఉల్లిగడ్డ తిన్నా వ్యాధి తగ్గలేదు.

భయే సీమా మృత్యుః

మరణమే భయానికి అవధి.

భవంతి గోమాయుసఖా న దంతినః

ఏనుగులు నక్కలతో స్నేహం చేయవుగదా!

భవంతి నింబాః ఖలు కాకభోజనాః

కాకులకు వేపపండ్లు భోజనం.

భవ్యా న ద్విరుచ్చారయంతి వాచమ్. (హ.చ.)

ఉత్తములకు రెండు నాలుకలుండవు.

భస్మీభూతస్య దేహస్య పునరాగమనం కుతః ?

భస్మమైపోయిన దేహం మళ్లీ ఎలా పుడుతుంది!

భాగ్యం ఫలతి సర్వత్ర న విద్యా న చ పౌరుషమ్.

అదృష్టమే అంతటా ఫలిస్తుంది కాని విద్యాపౌరుషాలు కావు.

భావస్థిరాణి జననాంతరసౌహృదాని (అభి.శా. 5-2)

జన్మాంతరంలోని స్నేహం మనస్సుల్లో స్థిరంగా నిలుస్తుంది.

భావ్యస్య నాశః కుతః? (సు.త్రి. 1-98)

జరుగనున్నది జరుగకుండా ఎలా ఉంటుంది?

భాషాసు రమ్యా గైర్వాణీ.

భాషలన్నింటిలో సంస్కృతభాష అందమైనది?

భిక్షార్థం భ్రమతే నిత్యం నామ కింతు ధనేశ్వరః ?

పేరేమో కుబేరుడు. కాని రోజూ బిచ్చంకోసం తిరుగుతుంటాడు.

భిక్షుకం భిక్షుకో దృష్ట్వా శ్వానవద్ఘుర్ఘురాయతే

ఒక బిచ్చగాడు మరో బిచ్చగాణ్ని చూచి కుక్కలాగా మొరుగుతాడు.

భిక్షుణా కక్షనిక్షిప్తః కిమిక్షుర్నీరసో భవేత్?

చెరుకుగడ భిక్షగాని చంకలో ఉన్నంతమాత్రాన తీపిని కోల్పోతుందా?

(ర.వం. 6.30)

భిన్నరుచిర్హి లోకః

జనులకు వేరువేరు అభిరుచులు ఉంటాయి.

భిషజ్మమాస్తీతి విచింత్య భక్షయేదకారణాత్కో హి విచక్షణో విషమ్.

(పం.తం. 3-1-11)

వైద్యుడున్నాడు కదా అని విచక్షణుడెవడైనా అకారణంగా విషంతింటాడా?

భుక్త్వా రాజవదాసీత.

భోజనం చేసి రాజు మాదిరిగా కూర్చోవాలి.

భుక్త్వా శతపదం వ్రజేత్.

అన్నం తిన్నతరువాత వంద అడుగులు నడవాలి.

భూయోఽపి సిక్తః పయసా ఘృతేన వ నింబవృక్షో మధురత్వమేతి.

పాలతోనూ, నేతితోనూ తడిపినా వేపచెట్టుకు తీయదనం వస్తుందా?

భేకోఽపి పాదప్రసారణాయ చేష్టతే.

కప్పకూడా కాళ్లు చాచడానికి ప్రయత్నం చేస్తుంది.

(సు.నీ. 6)

భూభృత్కటకసంస్థోఽపి సారమేయో న సింహతి

రాజప్రాసాదంలో ఉన్నంత మాత్రాన కుక్క సింహమౌతుందా?

(బు.న. 26-59)

భూమావపి సుఖం శేతే తుష్టో నాన్యస్త్రివిష్టపే.

తృప్తి ఉన్నవాడు భూలోకంలోనైనా సుఖంగానే ఉంటాడు. తృప్తి లేనివాడు మాత్రం స్వర్గంలోనైనా సుఖంగా ఉండలేడు.

భోగే రతిం మా కృథాః (సు.త్రి)

భోగాలపై ఆసక్తిని చూపకు.

భోగో భూషయతే ధనమ్.

అనుభవించడమే ధనానికి అలంకారం.

భ్రష్టస్య కా వా గతిః ?

భ్రష్టుడైనవానికి మార్గమేముంటుంది?

మండూకా యత్ర వక్తారస్తత్ర మౌనం హి భూషణమ్.

కప్పలు వక్తలుగా ఉన్నచోట మౌనంగా ఉండడమే అలంకారం.

మందాయంతే న ఖలు సుహృదామభ్యుపేతార్థకృత్యాః (మే.సం. 1-42)

ఉత్తములు తామంగీకరించిన మిత్రకార్యాన్ని నెరవేర్చటంలో ఆలస్యం చేయరు

మణినా భూషితః సర్పః కిమసౌ న భయంకరః?

మణిచే అలంకరింపబడిన సర్పం భయాన్ని కలిగించకుండా ఉంటుందా?

మణిరేవ మహాశాణఘర్షణం నతు మృత్కణః

రత్నమే ఒరిపిడిరాయిరాపిడిని సహించగలుగుతుంది. కాని మట్టి సహించ లేదు కదా!

మణిర్మూర్ధ్ని గళే బాహౌ పాదపీఠేఽపి శోభతే.

శిరస్సు, కంఠం, హస్తాలు, పాదపీఠం—వీటిలో రత్నం ఎక్కడ ఉన్నా శోభిస్తుంది.

మతిః పరిణమంతీ పురుషముదాత్తయతి న వయః. (బా.రా. 9అం.)

సంస్కారవంతమైన బుద్ధి పురుషుణ్ని ఉదాత్తుడిగా తీర్చి దిద్దుతుంది. కాని వయస్సు కాదు.

మతిరేవ బలాద్గరీయసీ

శరీరబలంకన్నా బుద్ధిబలమే గొప్పది.

మత్తకుంజరసంఘాతం భినత్త్యేకోఽపి కేసరీ

మదించిన ఏనుగులగుంపును ఒకేఒక సింహం నశింప జేయగలుగుతుంది.

మత్స్య ఏవ మత్స్యం గిలతి. (శత.బ్రా.)

చేపే చేపను మింగగలుతుంది.

మద్యపస్య కుతః సత్యమ్!

మద్యం తాగేవాడు సత్యం పలుకుతాడా?

మద్యపాః కిం న జల్పంతి?

మద్యం తాగేవాళ్లు వాగనిది ఏమిటి?

మధు తిష్ఠతి జిహ్వాగ్రే హృదయే తు హాలాహలమ్.

నాలుక చివరేమో తేనె. హృదయంలో మాత్రం హాలాహలవిషం.

మధునా కోటరస్థేన నింబః కిం మధురాయతే?

తొర్రలో తేనెతెట్టె ఉన్నంతమాత్రాన వేపచెట్టుకు తియ్యదనం అబ్బుతుందా?

మధురాం త్వీరయన్వాచమపి శత్రుః ప్రియో భవేత్ (మ.భార.)

తీయగా మాట్లాడితే శత్రువుకూడా మిత్రుడౌతాడు.

మధ్వపి నానవదంశం స్వదతే

నంజుడు లేనిదే మధువైనా రుచించదు.

మనఃపూతం సమాచరేత్.

మనస్సును పవిత్రంగా ఉంచాలి.

మన ఏవ మనుష్యాణాం కారణం బంధమోక్షయోః

మానవుల బంధమోక్షాలకు మనస్సే కారణం.

మనసి చ పరితుష్టే కోఽర్థవాన్ కో దరిద్రః ? (సు.త్రి. 3-53)

మనస్సు సంతోషాన్ని పొందినప్పుడు ధనికుడెవడు? దరిద్రుడెవడు?

మనః సత్యేన శుద్ధ్యతి.

మనస్సు సత్యంతో శుద్ధిని పొందుతుంది.

మనస్యేకం వచస్యేకం కర్మణ్యేకం మహాత్మనామ్ (హితో.)

మహాత్ముల మనస్సు, వాక్కు, చేత ఒకే విధంగా ఉంటాయి.

మనస్వీ కార్యార్థీ న గణయతి దుఃఖం న చ సుఖమ్. (సు.త్రి. 1-85)

కార్యార్థియైన ధీరుడు సుఖదుఃఖాలను లెక్కించదు.

మనోరథానామగతిర్న విద్యతే

కోరికలకు అడ్డు అంటూ ఉండదు.

మనో హి జన్మాంతరసంగతిజ్ఞమ్.

మానవుల మనస్సు జన్మాంతరసంబంధాన్నిబట్టి ప్రవర్తిస్తుంది.

మనో హి హేతుః సర్వేషామింద్రియాణాం ప్రవర్తనే.

మనస్సును బట్టే ఇంద్రియాలు ప్రవర్తిస్తాయి.

మరణం ప్రకృతిః శరీరిణాం వికృతిర్జీవితముచ్యతే బుధైః (ర.వం.)

మరణించటమే ప్రాణులకు సహజం. జీవించడమే అసహజం అని పండితుల తలంపు.

మరణాంతాని వైరాణి (వా.రా. 6)

శత్రుత్వం మరణంతో నశిస్తుంది.

మర్దనం గుణవర్ధనమ్.

మర్దనంవల్ల మంచిగుణం పెరుగుతుంది.

మలయాచలమధ్యాస్తే చందనం న వనే వనే

చందనవృక్షం మలయపర్వతంపై ఉంటుంది కాని ప్రతిఅడవిలో ఉండదు.

మలయేఽపి స్థితో వేణుర్వేణురేవ న చందనమ్.

మలయపర్వతంపై వున్నా వెదురు వెదురే కాని చందనం కాదు.

మలయాచలసంపర్కాన్న వేణుశ్చందనాయతే.

మలయపర్వతంపై పుట్టినంతమాత్రాన వెదురు చందనవృక్షం కాలేదుకదా!

మలయే భిల్లపురంధ్రీ చందనతరుమింధనం కురుతే

మలయపర్వతంపై నివసించే ఆటవికస్త్రీలు చందన వృక్షాన్నే వంటచెరుకుగా వాడుకుంటారు.

మహతి దర్పణే మహన్ముఖమ్.

అద్దం పెద్దదైతే ముఖం కూడా పెద్దదిగా కనిపిస్తుంది.

మహాగజాః పలాయంతే మశకానాం తు కా కథా?

పెద్ద పెద్ద ఏనుగులే పరుగెత్తుతుంటే దోమలసంగతి చెప్పాలా?

మహాజనస్య సంసర్గః కస్య నోన్నతికారకః?

గొప్పవాళ్ల సహవాసం ఎవరికి ఉన్నతిని కలిగించదు?

మహాజనో యేన గతః స పంథాః (మ.భార. 3-313-71)

పెద్దలు నడిచిన తోవే శరణ్యం.

మహాన్ మహత్యేవ కరోతి విక్రమమ్.

గొప్పవాడు గొప్పవాణ్నే ఢీకొంటాడు.

మహానపి ప్రసంగేన నీచం సేవితుమిచ్ఛతి.

గొప్పవాడుకూడా ఒకానొక సందర్భంలో నీచుణ్ని సేవిస్తాడు.

మహాపకారాయ రిపోర్వివృద్ధిః (కిరా. 16-24)

శత్రువు అభివృద్ధి అపకారాన్ని కలుగజేస్తుంది.

మహిషీ ప్రసవోన్ముఖీ, మహిషో మదనాతురః

గేదె ఈనడానికి సిద్ధంగా వుంది. దున్న దానిపై ఎక్కబోతుంది.

మహాభాష్యం వా పాఠయేత్, మహారాజ్యం వా పాలయేత్.

మహాభాష్యమైనా పాఠం చెప్పాలి, మహారాజ్యమైనా పాలించాలి.

మహీయాంసః ప్రకృత్యా మితభాషిణః (శి.వ. 2-13)

మహాత్ములు సహజంగా మితభాషులు.

మా కశ్చిద్దుఃఖభాగ్భవేత్.

ఎవ్వరికీ దుఃఖం కలుగకుండుగాక!

మా కురు ధనజనయౌవనగర్వం హరతి నిమేషాత్కాలః సర్వమ్. (భ.గో.)

ధనబలం, జనబలం, యౌవనబలం-వీటితో గర్వించకు. కాలం వీటిని నిమిషంలో హరించివేస్తుంది.

మా గృధః కస్య స్విద్ధనమ్

ఎవరి ధనాన్నీ ఆశించకు.

మాతాపితృభ్యాం శప్తః సన్ న జాతు సుఖమశ్నుతే (క.సా.)

తలిదండ్రులచే శపింపబడ్డవానికి సుఖం ఉండదు.

మాతా పృథివ్యా మూర్తిశ్చ

తల్లి భూదేవిస్వరూపురాలు.

మాతా భూమిః పుత్రోఽహం పృథివ్యాః (అథ.వే.)

భూదేవి నా తల్లి. నేను ఆ భూదేవి పుత్రుణ్ణి.

మాతా పృథివీ మహీయమ్ (ఋగ్వే.)

ఈ విస్తృతమైన భూమి మన తల్లి.

మాతా శత్రుః పితా వైరీ యేన బాలో న పాఠితః (హితో.)

చదువు చెప్పించని తలిదండ్రులు కుమారులకు శత్రువులే.

మా తుషాగ్నిరివానర్చిర్ధూమాయస్వ జిజీవిషః (మ.భార. 5-133-14)

జ్వాల లేకుండా పొగమాత్రమే వచ్చే ఊకనిప్పుమాదిరిగా బ్రతకడం కోరకూ.

మాతృజంఘా హి వత్సస్య స్తంభీభవతి బంధనే. (హితో.)

దూడను కట్టివేయడానికి ఒక్కొక్కప్పుడు తల్లిపాదమే స్తంభం కావలసి వస్తుంది.

మాతృదేవో భవ (తైత్తి.)

తల్లిని దేవతామూర్తిగా భావించు.

మాత్సర్యరాగోపహతాత్మనాం హి స్ఖలంతి సాధుష్వపి మానసాని (కిరా. 3-53)

రాగద్వేషాలతో నిండినవాళ్లు సజ్జనులకుకూడా అపకారం చేస్తారు.

మానం హి మహతాం ధనమ్.

మహానుభావులకు అభిమానమే ధనం.

మానే మ్లానే కుతః సుఖమ్?

అభిమానమే పోయింతరువాత ఇక సుఖమెక్కడిది?

మాయాచారో మాయయా వర్తితవ్యః (శి.వ.)

మోసగానితో మోసంతోనే వ్యవహరించాలి.

మారణాయ గృహీతో ఒంగచ్ఛేదం స్వీకరోతి.

ఉరిశిక్ష వేయబడ్డవాడు అంగచ్ఛేదానికి అంగీకరిస్తాడు

మార్గారబ్ధాః సర్వయత్నాః ఫలంతి. (ప్ర.యౌ. 1-18)

సరియైన మార్గంలో ప్రారంభించిన ప్రయత్నాలన్నీ ఫలిస్తాయి.

మార్దవే బహవో దోషాః

మృదువుగా ఉంటే అన్నీ నష్టాలే.(మెత్తనివాణ్ని చూస్తే మొత్తబుద్ధి ఔతుంది.)

మాలతీమల్లికామోదం ఘ్రాణం వేత్తి న లోచనమ్.

జాజిమల్లెల సువాసన ముక్కుకు తెలుస్తుంది కాని కంటికేం తెలుస్తుంది?

మాలతీగంధగుణవిత్ దర్భే న రమతే అళిః.

మాలతీపుష్పపు సువాసన ఆస్వాదించిన తుమ్మెద దర్భపైన క్రీడిస్తుందా?

మాలతీ మధురాస్తీతి మధుపః కేన శిక్ష్యతే?

మాలతీపుష్పం మధురంగా ఉంటుందని తుమ్మెదకు ఎవరు నేర్పినారు?

మా స్మ శోకే మనః కృథాః (మ.భార. 5-4)

మనస్సులో శోకానికి తావీయకూడదు.

మితం చ సారం చ వచో హి వాగ్మితా (నై.చ.)

మితంగా, సారవంతంగా మాట్లాడడమే వాగ్మిలక్షణం.

మిత్రలాభమనులాభసంపదః. (కిరా.)

మిత్రలాభం ధనలాభంకన్నా తక్కువేమీ కాదు.

మిథిలాయాం ప్రదీప్తాయాం న మే దహ్యతి కించన

మిథిల కాలిపోతే నాదేం పోయింది?

మిథ్యావాదం న కారయేత్ (చాణ. 97)

అసత్యవాదం చేయగూడదు.

మిత్రేణ సహ యో భుంక్తే తతో నాస్తీహ పుణ్యవాన్.

మిత్రునితో పాటు భోజనం చేసేవానికంటే ఈ లోకంలో మరో పుణ్యవంతుడుండడు.

ముఖే ముఖే సరస్వతీ.

ప్రతివాని నోట నరస్వతి ఉంటుంది. (సరస్వతి ఒకరిసొత్తు కాదు.)

ముగ్ధాని లబ్ధ్వా పుష్పాణి ముండితః కిం కరిష్యతి? (సభా. శ.13)

బోడితలవాడు అందమైన పువ్వులు ఏం చేసుకుంటాడు?

మునిర్మనుతే, మూర్ఖో ముచ్యతే.

ముని తపస్సు చెస్తే మూర్ఖునికి మోక్షం లభిస్తుందా?

మునీనాం చ మతిభ్రమః

మహర్షులకు కూడా మతిభ్రమ కలుగుతుంది.

మురారిపదచింతా చేత్తదా మాఘే మతిం కురు.

1. మురాంతకుడైన విష్ణుమూర్తి పాదాలపై ఆసక్తిఉంటే పావటితలపెట్టకు.
2. మురారికవి ప్రయోగించిన శబ్దాలపై ఆనక్తి ఉంటే ముందు మాఘకావ్యం చదువు.

మురారేస్తృతీయః పంథాః

మురారికవిది విలక్షణమైన మార్గం.

ముసలః కిసలాయతే,

రోకలి చిగిరించినట్లు.

ముహూర్తం జ్వలితం శ్రేయో న చ ధూమాయితం చిరమ్. (మ.భార.5-133-15)

చాలా సేపు పొగచూరుతూఉండంకన్నా క్షణకాలమైనా ప్రజ్వరిల్లడం మెరుగు.

మూఢః పరప్రత్యయనేయబుద్ధిః (మాళ.మి. 1-2)

మూర్ఖుడెప్పుడూ ఇతరులనే అనుసరిస్తాడు.

మూఢో హి మదనేన ఆయాస్యతే.

మూర్ఖుడే కామంతో బాధపడతాడు.

మూర్ఖస్య కిం శాస్త్రకథాప్రసంగైః?

మూర్ఖునికి శాస్త్రప్రసంగాలతో ఏం ప్రయోజనం?

మూర్ఖస్య నాస్త్యౌషధమ్.

మూర్ఖునికి మందు లేదు.

మూర్ఖా న ద్రష్టవ్యాః

మూర్ఖులను చూడగూడదు.

మూలాభావే కుతః శాఖా ?

మూలమే లేదు. కొమ్మ ఎక్కడుంటుంది?

మృతం డుండుభమాసాద్య కాకోఽపి గరుడాయతే.

చచ్చిన బల్లి దొరికినంతమాత్రాన్నే కాకి కూడా గరుడపక్షి వలె ప్రతాపం చూపుతుంది

మృతకల్పా హి రోగిణః (మ.భార. 5-4)

రోగాలతో బాధపడేవాళ్లు మరణించినవాళ్లతో సమానం.

మృత్యోః సర్వత్ర తుల్యతా

మృత్యుదేవత అందరినీ సమానంగానే చూస్తుంది.

మోఘమన్నం విందతే అప్రచేతాః (ఋగ్వే. 10-117)

ఔదార్యం లేనివాడు వ్యర్థంగా భోజనం చేస్తున్నట్లు.

మోదేత సాధురపి వృశ్చికసర్పహత్యామ్. (మ.భాగ.)

పాములను, తేళ్లను చంపితే సజ్జనులు కూడా హర్షిస్తారు.

మౌక్తికం న గజే గజే.

ప్రతి ఏనుగు కుంభస్థలంలో ముత్యాలు ఉండవు.

మౌనం సర్వార్థసాధకమ్.

మౌనం అన్నింటిని సాధిస్తుంది.

మౌనమర్ధాంగీకారః

మౌనంగా ఉంటే సగం అంగీకరించినట్లే.

మౌనేన కలహో నాస్తి.

మౌనంగా ఉంటే కలహమే రాదు.

మ్లేచ్ఛా మా భూమేత్యధ్యేయం వ్యాకరణమ్. (మ.భాష్య. 1అ.)

మ్లేచ్ఛులం (అపభాషులం) కాకుండా ఉండడానికి వ్యాకరణశాస్త్రం చదువుకోవాలి.

యం యం పశ్యసి తస్య తస్య పురతో మా బ్రూహి దీనం వచః (సు.త్రి.1-50)

కనిపించిన ప్రతివాని ఎదుట దీనంగా మాట్లాడకు.

యః కారయతి స కరోత్యేవ.

కార్యాన్ని చేయించగలిగినవాడు స్వయంగా చేయగలడు కూడా.

యః క్రియావాన్ స పండితః (మ.భార. 3-313-64)

ఆచరించి చూపేవాడే పండితుడు.

య ఏవ కరోతి స ఏవ భుంక్తే.

కర్మను ఆచరించినవాడే ఫలితాన్ని అనుభవిస్తాడు.

యతః సత్యం తతో ధర్మః

సత్యమున్నవైపే ధర్మముంటుంది.

యతో ధర్మస్తతో జయః. (మ.భార. 5)

ధర్మమున్నవైపే విజయం.

యతో హి కక్షస్తత ఏవ వహ్నిః (ర.వం. 6-30)

పొగ ఉన్నవైపే అగ్ని వ్యాపిస్తుంది.

యత్నే కృతే యది న సిద్ధ్యతి కోఽత్ర దోషః (పం.తం. 1-392)

ప్రయత్నం చేసినా కార్యసిద్ధి కలుగకపోతే మన దోషమేముంది?

యత్ర చౌరా న విద్యంతే తత్ర కిం స్యాన్నిరీక్షకైః?

దొంగలులేనిచోట చౌకీదార్లు ఏం చేస్తారు?

యత్ర నార్యః ప్రపూజ్యంతే తత్ర తిష్ఠంతి దేవతాః (మ.స్మృ. 3-56)

స్త్రీలు గౌరవింపబడేచోట దేవతలు ప్రసన్నులై ఉంటారు.

యత్ర శ్రియస్తత్ర నను ద్విషంతః (ఆ.చూ. 3-27)

సంపదలున్నచోట తప్పక శత్రువులుంటారు.

యథా దేశస్తథా వేశః

ఏదేశంలో ఆ అలంకారం.

యథా బీజం తథాంకురః

విత్తునుబట్టి మొక్క.

యథా రాజా తథా ప్రజాః

రాజును బట్టి ప్రజలు.

యథార్థవాదీ లోకవిరోధీ

నిజం చెప్పేవాడు లోకానికి శత్రువు.

యథా స్త్రీణాం తథా వాచాం సాధుత్వే దుర్జనో జనః (ఉ.చ. 1-5)

స్త్రీలమంచితనం, మాటల మంచితనం-వీటివిషయంలో లోకమెప్పుడూ దుష్టం గానే ప్రవర్తిస్తుంది.

యది హృదయమశుద్ధం తస్య సర్వం విరుద్ధమ్.

హృదయం పవిత్రంగా లేనివానికి అన్నీ విరుద్ధంగానే కనిపిస్తాయి.

యదశ్వేన హృతం పురా, తత్పశ్చాద్గర్దభః ప్రాప్తుం కేనోపాయేన శక్నుయాత్.

గుర్రంతీసుకుపోయినదాన్ని ఏఉపాయంతోనైనా గాడిద తీసుకరాగలదా?

యదేవోపనతం దుఃఖాత్సుఖం తద్రసవత్తరమ్ (విక్ర. 3-21)

కష్టపడడంవల్ల వచ్చిన సుఖమే ఆనందాన్ని కలిగిస్తుంది.

యద్యదాచరతి శ్రేష్ఠస్త దేవేతరో జనః. (భ.గీ.)

ఉత్తములాచరించే దానినే ఇతరులు ఆచరిసారు.

యద్భావ్యం తద్భవతి, నాత్ర విచారహేతుః

కామన్నది ఔతుంది. అందుకు విచారించవలసిన అవసరం లేదు.

యద్యదాత్మని చేచ్ఛేత తత్ పరస్యాపి చింతయే (మ.భార. 5-83-72)

తనకోసం వేటివి కావాలని కోరుకుంటాడో అవి ఇతరులకు కూడా కావాలని కోరుకోవాలి.

యమస్య కరుణా నాస్తి తస్మాజ్జాగృత జాగృత.

యమధర్మరాజుకు దయ ఉండదు. కనుక ఎప్పుడూ జాగ్రత్తతో ఉండండి.

యమను జీవేత్తం నాపవదేత్. (చా.నీ.)

ఎవని ఉప్పు తిన్నామో వాణ్ణి గురించి చెడుగా మాట్లాడరాదు.

యవాః ప్రకీర్ణా న భవంతి శాలయః (మృచ్ఛ. 4-17)

యవలు విత్తితే శాలిధాన్యం మొలవదు కదా!

యశః పుణ్యం చ దానేన.

దానంవల్ల యశస్సూ, పుణ్యమూ లభిస్తాయి.

యశోఽర్థే ధర్మసేవనమ్.

యశస్సుకోసం ధర్మాన్ని సేవించాలి.

యశోధనానాం హి యశో గరీయః

యశోధనులు యశస్సునే గొప్పగా భావిస్తారు.

యస్య నాస్తి పుత్రో న తస్య పుత్రస్య క్రీడనకాని క్రియంతే

పుత్రులే లేనివాని పుత్రునికోసం ఆటవస్తువులు ఎవరైనా తయారుచేస్తారా!

యస్య యదిష్టం తదేవ తస్య ధనమ్

ఎవరికేది ఇష్టమో అదే వాళ్లకు ధనం.

యస్యాగమః కేవలజీవికాయై తం జ్ఞానపణ్యం వణిజం వదంతి.

(మాళ.మి. 1-17)

కేవలం ఉదరపోషణకోసం విద్యను అమ్మేక నేవాడు జ్ఞానంతో వ్యాపారం చేసే వ్యాపారి.

యాంతి న్యాయప్రవృత్తస్య తిర్యంచోఽపి సహాయతామ్.

న్యాయమార్గంలో నడిచేవానికి పశుపక్ష్యాదులు కూడా సహాయపడతాయి.

యాదృశో యక్షస్తాదృశో బలిః.

యక్షునికి తగిన బలి.

యాచకో యాచకం దృష్ట్వా శ్వానవద్ఘుర్ఘురాయతే

ఒక యాచకుడు మరో యాచకుణ్ని చూచి కుక్కమాదిరిగా అరుస్తాడు.

యాచకో యాచకస్య శత్రుః

ఒక యాచకుడు మరో యాచకునికి శత్రువు.

యాచనాంతం హి గౌరవమ్.

'దేహి' అని యాచించనంతవరకే గౌరవముంటుంది

యాఞ్చా మోఘా వరమధిగుణే నాధమే లబ్ధకామా (మే.సం. 1-6)

నీచుణ్ని యాచించి ఫలాన్ని పొందడంకంటె గొప్పవాణ్ని యాచించి వైఫల్యాన్ని పొందడం శ్రేష్ఠం.

యాదృశీ మాతా తాదృశీ పుత్రీ.

తల్లి చాలు పిల్లకు తప్పుతుందా?

యాన్యనవద్యాని కర్మాణి తాని సేవితవ్యాని, నో ఇతరాణి (తైత్తి.)

నలుగురు నిందించే పనులు చేయగూడదు. ప్రశంసించే పనులే చేయాలి.

యావజ్జీవం సుఖం జీవేదృణం కృత్వా ఘృతం పిబేత్

జీవించినంతకాలం సుఖంగా జీవించు అప్పుచేసైనా నెయ్యి తాగు.

యావత్తైలం తావద్వ్యాఖ్యానమ్.

దీపంలో తైలమున్నంతవరకే వ్యాఖ్యానం. (పిండికొద్దీ రొట్టె)

యావద్భ్రియేత జఠరం తావత్స్వత్వం హి దేహినామ్ (మ.భాగ.)

శరీరపోషణకు అవసరమైనంతవరకే జనులకు తమ ధనంపైన అధికారం.

యుక్తియుక్తం వచో గ్రాహ్యం బాలాదపి శుకాదపి.

యుక్తియుక్తంగా ఉంటే చిలుకపలుకైనా, చిరంజీవి పలుకైనా గ్రహించాల్సిందే

యుద్ధకాలే శస్త్రాభ్యాసః

యుద్ధకాలంలో శస్త్రవిద్యను అభ్యసించినట్లు.

యువైవ ధర్మశీలః స్యాత్.

యౌవనంలో ఉన్నప్పుడే మానవుడు ధర్మశీలుడు కావాలి.

యేన కేన ప్రకారేణ ప్రసిద్ధః పురుషో భవేత్

ఏదోవిధంగా ప్రసిద్ధిని పొందాలి.

యే ... చ భోక్తవ్యం గ్రహణీదోషపీడితాః (మ.భార. 3-209-16)

కొందరికి తినడానికి ఎంతో ఉంటుంది. కాని అతిసారరోగంతో బాధపడుతూ దాన్ని అనుభవించలేకపోతారు.

రక్షంతి పుణ్యాని పురాకృతాని

పూర్వజన్మలో చేసుకున్న పుణ్యం రక్షిస్తుంది.

రజ్జుచ్ఛేదే కే ఘటం ధారయంతి? (స్వప్న. 6-10)

చేదతాడు తెగిపోతే కుండను బావిలో పడకుండా ఎవరాపగలరు?

రజ్జుస్స్నేహేన కిం తస్య త్యజతః కుంజరోత్తమమ్? (వా.రా. 2-37-3)

ఏనుగునే వదలుకుంటున్నప్పుడు ఇక దాని తాడుమీద మమకారమెందుకు?

రత్నం రత్నం, తృణం తృణమ్.

రత్నం రత్నమే. గడ్డిపోచ గడ్డిపోచే.

రత్నవ్యయేన పాషాణం కో ను రక్షితుమర్హతి? (క.సా.)

రాతిని రక్షించుకోవడానికి ఎవడైనా రత్నాన్ని వదులుకుంటాడా?

రత్నాకరే యుజ్యత ఏవ రత్నమ్.

రత్నాకరమైన సముద్రంలో రత్నాలు పుట్టడం ఉచితమే.

రత్నాఢ్యమపి కుర్వీత మూర్ధ్ని కః పాదమండనమ్? (జా.హ. 10-35)

రత్నాలు పొదిగిన ఆభరణం కదా అని ఎవడైనా కాలికి ధరించే ఆభరణాన్ని తలపై ధరిస్తాడా?

రసపాకానభిజ్ఞో ఽపి భోక్తా వేత్తి న కిం రసమ్? (యశ.చం.)

రసవంతంగా వంటకాలు చేయటం తెలియనంత మాత్రాన భోక్తకు వంటరుచి తెలియక పోతుందా?

రాజా కాలస్య కారణమ్ (మ.భార; శాంతి. 69-79)

కాలపరిణామాలకు రాజే కారణం.

రాజా ప్రకృతిరంజనాత్ (ర.వం.)

ప్రజలను సంతోషపరచేవాడే రాజు.

రాజ్ఞో విప్రతికూలస్థో న జాతు సుఖమేధతే (వా.రా. 3-40-26)

రాజుకు ప్రతికూలంగా ఉన్న వాడు ఎప్పుడూ సుఖంగా ఉండలేడు.

రామాయ స్వస్తి, రావణాయ స్వస్తి

రామునికి శుభం రావణునికి శుభం.

రామో ద్విర్నాభిభాషతే (వా.రా. 2418-30)

శ్రీరామునికి రెండు నాల్కలు లేవు.

రాష్ట్రాని పై పేశః

ప్రజలే రాష్ట్రం.

రాహుముఖేఽపి శశినః కిరణా అమృతమేవ ముంచంతి.

చంద్రుడు రాహుగ్రస్తుడైనా అమృతకిరణాలనే ప్రసరింపజేస్తాడు.

రాసభః కురుతే కర్మ సుఖం భుంక్తే తు సైంధవః. (పా.లో. 167)

గాడిదేమో చాకిరి చేస్తుంది. గుర్రమేమో హాయిగా తింటుంది.

రిక్తః సర్వో భవతి హి లఘుః పూర్ణతా గౌరవాయ (మే.సం. 1-20)

ఏమీలేనివాణ్ణి చులకనగా చూస్తారు. అన్నీ ఉన్నవాణ్ణి గౌరవంగా చూస్తారు.

రిక్తహస్తో న పశ్యేత్తు రాజానం భిషజం గురుమ్.

రాజు, వైద్యుడు, గురువు-ఈ ముగ్గురిదగ్గరికు వట్టిచేతులతో పోగూడదు.

రిక్తోఽపి చ ధనే తుష్టో ధనికః సోఽస్తి శాశ్వతమ్. (బు.చ. 26-60)

ధనం లేకపోయినా తృప్తి ఉన్నవాడు ఎప్పుడూ ధనికుడే.

రుచిః ప్రయాతి మందాగ్నేః క్షీరేణాత్యంతమందతామ్. (సు.త్రి. 2-12)

జఠరాగ్ని మందగించినవానికి పాలు ఇస్తే జఠరాగ్ని ఇంకా మందగిస్తుంది.

రుధిరాదానాదధికం దునోతి కర్ణే క్వణన్మశకః (ఆ.సప్త.)

చెవిదగ్గర ధ్వనిచేసే దోమ రక్తంపీల్చినదానికన్నా ఎక్కువ బాధిస్తుంది.

రూపాభిమానం త్యజ కాలలేహ్యమ్.

అందం శాశ్వతం కాదు. అందువల్ల దానిమీది అహంకారాన్ని వదలుకో.

రోచనార్థా ఫలశ్రుతిః

ఫలశ్రుతి అభిరుచిని పెంచడంకోసం.

రోహణాచలలాభే రత్నసంపదః

రోహణాచలమే లభించిన తరువాత అందులోని రత్నాలన్నీ లభించినట్లే.

లంఘనం పరమౌషధమ్.

ఉపవాసం చక్కని మందు.

లక్ష్మీవంతో న జానంతి ప్రాయేణ పరవేదనామ్.

సాధారణంగా ధనవంతులకు ఇతరుల బాధలు తెలియవు.

లజ్జామేకాం పరిత్యజ్య త్రిలోకవిజయీ భవేత్

ఒక్క సిగ్గును వదిలేస్తే ముల్లోకాలనూ జయించవచ్చు.

లతాయాం పూర్వలూనాయాం ప్రసూనస్యాగమః కుతః? (ఉ.చ. 5అం.)

తుంచివేసిన లతకు పూలు పూస్తాయా?

లలాటలిఖితా రేఖా పరిమార్ష్టుం న శక్యతే

నొసట రాసిన రాతను తుడిచివేయడం సాధ్యంకాదు.

లాభాల్లోభః ప్రవర్తతే.

సంపద రాగానే లోభమేర్పడుతుంది.

లింగం ప్రణమంతి బుధాః కాకః పునరాసనీకురుతే.

విజ్ఞులేమో శివలింగాన్ని నమస్కరిస్తారు. కాకిమాత్రం దాన్ని ఆసనంగా చేసుకుంటుంది.

లిఖితమపి లలాటే ప్రోజ్ఝితుం కః సమర్థః? (హితో.)

నొనట రాసిన రాతను ఎవడు తప్పించుకోగలడు?

లుబ్ధానాం యాచకో రిపుః

లోభులకు యాచకుడు శత్రువు.

లోకః ప్రయాగవాసీ కూపస్నానం సదా చరతి.

ప్రయాగలో ఉన్నవాళ్లుకూడా రోజూ బావిలోనే స్నానం చేస్తారు.

లోకపీడాకరం కర్మ న కర్తవ్యం విచక్షణైః (శు.నీ.)

సమాజానికి బాధ కలిగించే పనులను బుద్ధిమంతులు చేయగూడదు.

లోకాః సమస్తాః సుఖినో భవంతు.

సమాజంలోని ప్రజలందరూ సుఖంగా ఉందురుగాక!

లోకేఽత్ర యావన్మూఢాః స్యుస్తావన్నైకోఽవ్యజీవకః (పా.లో. 274)

లోకంలో మూఢులున్నంతవరకూ ఏ ఒక్కడూ బ్రతుకుదెరువు లేకుండా ఉండడు.

లోకో భిన్నరుచిః

ఒక్కొక్కరికి ఒక్కొక్క రుచి.

లోచనాభ్యాం విహీనస్య దర్పణః కిం కరిష్యతి? (హితో.)

కళ్లే లేనివానికి అద్దమెలా ఉపయోగపడుతుంది?

లోప్త్రేణ గృహీతస్య కుంభీరకస్యాస్తి వా ప్రతివచనమ్? (విక్ర. 2అం.)

దొంగిలించిన వస్తువుతోపాటు పట్టుబడిన దొంగ ఏం సమాధానం చెప్పగలడు?

లోభః పాపస్య కారణమ్.

లోభం పాపానికి హేతువు.

లోభశ్చేదగుణేన కిమ్?

లోభం ఉంటే ఇక వేరే దుర్గుణంతో పని లేదు.

వక్తా శ్రోతా చ యత్రాస్తి రమంతే తత్ర సంపదః

చెప్పేవాడూ, వినేవాడూ ఉన్నచోట సంపదలు విహరిస్తాయి.

వక్తి జన్మాంతరప్రీతిం మనః స్నిహ్యాదకారణమ్.

కారణంలేకుండానే మనస్సులో కలిగే స్నేహం జన్మాంతరప్రీతిని తెలియజేస్తుంది.

వచనే కా దరిద్రతా

మాటల్లో దారిద్ర్యమెందుకు?

వజ్రం వజ్రేణ భిద్యతే

వజ్రాన్ని వజ్రంతోనే కోయాలి.

వదతి హి సంవృతిరేవ కామితాని.

దాచిపెట్టడమే మనస్సులోని కోరికలను తెలియజేస్తుంది.

వనం వా గేహం వా సదృశముపశాంతస్య మనసః (బా.రా.3అం.)

ఆశ లేనివానికి అడవైనా, ఇల్లైనా ఒకటే.

వనే వా హర్మ్యే వా సమకరనిపాతో హిమకరః (సౌం.ల. 57)

చంద్రుడు అడవిలోనూ, ప్రాసాదంలోనూ తన కిరణాలను సమంగానే ప్రసరింపజేస్తాడు.

వపురాఖ్యాతి భోజనమ్.

తినే భోజనాన్ని శరీరమే తెలుపుతుంది.

వరం కృతధ్వస్తగుణాదత్యంతమగుణః పుమాన్ (కిరా. 15-15)

దుర్గుణాలకు లోబడిన గుణవంతునికన్నా సహజంగా గుణహీనుడైనవాడే మెరుగు.

వరం దారిద్ర్యమన్యాయప్రభవాద్విభవాదిహ.

అన్యాయంగా సంపాదించిన ఐశ్వర్యంకంటె దారిద్ర్యమే మేలు.

వరం ప్రాణత్యాగో న పునరధమానాముపగమః (సు.త్రి.)

అధములను సేవించడంకన్నా చావడం మేలు.

వరం భిక్షాశిత్వం న చ పరధనాస్వాదనసుఖమ్. (సు.త్రి.)

పరుల ధనం తింటూ బ్రతకడంకన్నా బిచ్చమెత్తి జీవించడం మంచిది.

వరం సాంశయికాన్నిష్కాదసాంశయికః కార్షాపణః

సంశయాస్పదమైన బంగారునాణెంకన్నా నిశ్చితంగా లభించే కర్షమెత్తు వెండినాణెం మెరుగు.

వరం హి మానినో మృత్యుర్న దైన్యం స్వజనాగ్రతః (క.సా.3-5-22)

తమవాళ్లయెదుట దైన్యంతో బ్రతకడంకన్నా చావడం ఉత్తమం.

వరమద్య కపోతః శ్వో మయూరాత్.

రేపటి నెమలికన్నా ఈరోజుటి పావురం మెరుగు.

వర్తమానేన కాలేన వర్తయంతి విచక్షణాః

బుద్ధిమంతులు కాలాన్నిబట్టి ప్రవర్తిస్తారు.

వసంతకాలే సంప్రాప్తే కాకః కాకః పికః పికః

వసంతకాలం రాగానే కాకి కాకే. కోకిల కోకిలే.

వాక్శల్యోఽస్తు న నిర్హర్తుం శక్యో హృదిశయో హి నః (మ.భార. 5-2-)

వాగ్బాణం హృదయంలో నాటుకుంటుంది. కనుక దాన్ని తొలగించడం సాధ్యం కానిపని.

వాగ్భూషణం భూషణమ్. (సు.త్రి.)

వక్కాణి వాక్కే నిజమైన అలంకారం.

వాచః కర్మాతిరిచ్యతే.

మాటలకన్నా చేతలు మేలు.

వాతాధికా హి పురుషాః కవయో భవంతి.

వాతరోగం ప్రకోపించినవాళ్లే కవులౌతారు (ఇది కుకవులవిషయంలో చెప్పిన సూక్తి)

వామశీలా హి జంతవః. (కిరా. 11-24)

జనుల స్వభావం కుటిలమైనది

వారాంగనేవ నృపనీతిరనేకరూపా.

రాజనీతి వారాంగనవలె అనేకరూపాలను ధరిస్తూ ఉంటుంది.

వికారహేతౌ సతి విక్రియంతే యేషాం న చేతాంసి త ఏవ ధీరాః(కు.సం.1-59)

మనోవికారాన్ని కలిగించే కారణాలు ఉన్నా ఎవరి మనస్సులు చలించవో వాళ్లే ధీరులు.

విక్రీతే కరిణి కిమంకుశే వివాదః ?

ఏనుగునే అమ్మివేసిన తరువాత అంకుశం గురించి తగవెందుకు?

విక్రీయంతే న ఘంటాభిర్గావః క్షీరవివర్జితాః

పాలివ్వని ఆవును దాని గంటలకు మురిసిపోయి ఎవడైనా కొంటాడా?

విచిత్రరూపాః ఖలు చిత్తవృత్తయః (కిరా.)

మానవుల చిత్తవృత్తులు అనేకరీతులుగా ఉంటాయి.

విదేశే బంధులాభో హి మరావమృతనిర్ఝరః (క.సా.)

విదేశంలో బంధువులుండడం మరుభూమిలో అమృతం ప్రవహించినట్లు.

విద్యయా చ విద్యానాం పరీవాదక్రోశాన్ వర్జయేత్. (ఆ.ధ.సూ. 2-2-13)

ఒక విద్యను మరోవిద్యతో పోల్చి నిందించడం కూడదు.

విద్యయాఽమృతమశ్నుతే (ఈశా.)

విద్యవల్ల అమృతత్వాన్ని పొందుతాడు.

విద్యయా సహ మర్తవ్యం కుశిష్యాయ న దాపయేత్.

దుష్టుడైన శిష్యునికి విద్యను ఉపదేశించడంకంటె ఆవిద్యతోపాటు మరణించడం మేలు.

విద్యాతురాణాం న సుఖం న నిద్రా.

విద్యయందు ఆసక్తిగలవారు సుఖాలను, నిద్రను లెక్కచేయరు.

విద్యా దదాతి వినయమ్. (హితో.)

విద్య వినయాన్ని ఇస్తుంది.

విద్యా యోగేన రక్ష్యతే (మ.భార. 5-2.)

విద్యను నిరంతరపరిశ్రమతో రక్షించుకోవాలి.

విద్యా రూపం విరూపాణామ్.

కురూపులకు విద్య అందాన్ని కూరుస్తుంది.

విద్యావతాం భాగవతే పరీక్షా.

విద్యావంతులను భాగవతంలో పరీక్షించాలి.

విద్యావిహీనః పశుః (సు.త్రి. 1-19)

విద్య రానివాడు పశువు.

విద్యాహీనం హతం కులమ్.

విద్యలేని వంశం దండగ.

విద్యాహీనం గురుం త్యజేత్.

విద్యరాని గురువును విసర్జించాలి.

విధౌ శిరఃస్థే కుటిలే కుతః శ్రీః ? (విశ్వ. చం. 618)

ప్రతికూలమైన విధి నెత్తి మీద కూర్చున్నప్పుడు సంపద ఎట్లా లభ్యమౌ తుంది?

విద్వత్తా దుర్లభా లోకే. (ఆర్య. 87)

పాండిత్యం సంపాదించడం కష్టం.

విద్వాన్ న భాతి పురుషశ్చ నిరక్షరేషు.

చదువుకోని వాళ్ళమధ్య విద్వాంసుడు శోభించడు.

విద్వాన్ సర్వత్ర పూజ్యతే.

విద్వాంసుడు అంతటా గౌరవింపబడుతాడు.

విద్వానేవ విజానాతి విద్వజ్జనపరిశ్రమమ్.

విద్వాంసుల శ్రమ విద్వాంసులకే తెలుస్తుంది.

విద్వేషః కస్య పీయూషే ?

అమృతాన్ని ఎవడు ద్వేషిస్తాడు.

విద్యైకా పరమా తృప్తిః (మ.భార. 5-1-57)

విద్య ఒక్కటే ఉత్తమమైన తృప్తిని ఇస్తుంది.

వినాశకాలే విపరీతబుద్ధిః

వినాశకాలం ఆసన్నమైనప్పుడు విపరీతబుద్ధులు కలుగుతుంటాయి.

వినిపతితానాం నరాణాం ప్రియకారీ దుర్లభో భవతి (మృచ్ఛ. 10-15)

ఆపన్నులను ఆదుకొని మేలుచేసేవాళ్లు చాలా అరుదుగా ఉంటారు.

వినేతురద్రవ్యపరిగ్రహోఽపి బుద్ధిలాఘవం ప్రకాశయతి. (మాళ.మి 1అం.)

అయోగ్యుణ్ణి శిష్యునిగా గ్రహించడం ఆచార్యుని తెలివితక్కువతనాన్ని వెల్లడిస్తుంది.

విపది న దూషితాతిభూమిః. (కిరా.)

ఆపత్కాలంలో మర్యాదను ఉల్లంఘించడం దోషం కాదు.

విపది హంత సుధాపి విషాయతే.

ఆపత్కాలంలో అమృతంకూడా విషమౌతుంది,

విభవైః కిన్ను మూర్ఖస్య కాష్ఠస్యాభరణైరివ? (క.సా. 1-6-143)

కర్రకు చేసే అలంకారంమాదిరిగా మూర్ఖుని వైభవం వ్యర్థమే కదా?

విభూషణం మౌనమపండితానామ్. (సు.త్రి. 1-6)

మూర్ఖులకు మౌనమే అలంకారం.

విరళాః కవయో లోకే సరళాలాపపేశలాః. (మ.వి. 1-22)

సరళమైన మాటలతో మృదువుగా కవిత్వం చెప్పేవాళ్లు లోకంలో అరుదుగా ఉంటారు.

వివక్షితం హ్యనుక్తమనుతాపం జనయతి.

చెప్పదలచుకున్నది చెప్పకపోతే బాధాకరంగా ఉంటుంది.

వివాహశ్చ వివాదశ్చ సమయోరేవ శోభతే.

వివాహమైనా, వివాదమైనా ఒక అంతస్తువాళ్లకే శోభిస్తుంది.

వివేకభ్రష్టానాం భవతి వినిపాతః శతముఖః (సు.త్రి. 1-9)

పెక్కుభంగులు వివేకభ్రష్ట సంపాతముల్.

విశి రాజా ప్రతిష్ఠితః (యజు.)

రాజు స్థితి ప్రజలపై ఆధారపడి ఉంటుంది.

విశుద్ధోఽపి జ్వలత్యగ్నిర్వాత్యాయోగేన కా కథా? (క.సా. 3-3-122)

వట్టినిప్పు కూడా మండుతుంది. ఇక దానికి గాలికూడా తోడైతే చెప్పాలా?

విషమమపి పశ్యతి సమం పర్వతశిఖరమారూఢః

పర్వతశిఖరం ఎక్కినవానికి మిట్టపల్లాలు కూడా చౌకంగానే కనిపిస్తాయి.

విషమప్యమృతం క్వచిద్భవేదమృతం వా విషమీశ్వరేచ్ఛయా (ర.వం. 8-46)

భగవంతుని సంకల్పంవల్ల ఒక్కోచోట విషం అమృతంగానూ, అమృతం విషంగానూ మారవచ్చు.

విషవృక్షోఽపి సంవర్ధ్య స్వయం ఛేత్తుమసాంప్రతమ్ (కు.సం. 2-)

పెంచిన విషవృక్షాన్నైనా స్వయంగా కొట్టివేయడం యుక్తం కాదు.

విషస్య విషమౌషధమ్.

విషానికి విషమే ఔషధం.

వృత్తతస్తు హతో హతః (మ.భార. 3-313-63)

నచ్ఛీలం లేనివాడు మరణించిన వానితో సమానం.

వృత్తేన హి భవత్యార్యో న ధనేన న విద్యయా (మ.భార. 5-90-53)

సచ్ఛీలంవల్లనే మానవుడు ఆర్యుడౌతాడు. ధనంవల్లకానీ, విద్యవల్లకానీ కాదు.

వృద్ధబుద్ధిరనాగతం పశ్యతి. (మహా.చ. 6అం)

పెద్దల బుద్ధి ముందుచూపు గలది.

వృద్ధా నారీ పతివ్రతా

వృద్ధస్త్రీ పతివ్రత.

వృద్ధిమిష్టవతో మూలమపి తే నష్టమ్.

వృద్ధిని కోరుతుంటే మూలమే నశించిపోయింది.

వృశ్చికభియా పలాయమాన ఆశీవిషముఖే నిపతితః

తేలుకు భయపడి పరుగెత్తుతూ పామునోటిలో పడిందట.

వృషభకలహే వత్సపాదభంగః

ఆబోతుల కుమ్ములాటలో లేగదూడకాళ్లు విరిగినాయి.

వైద్యే, మిత్రే నిరంతరా కథా

వైద్యునితోనూ, మిత్రునితోనూ ముచ్చటకు అంతుండదు.

వ్యాధితస్యౌషధం పథ్యం నీరుజస్య కిమౌషధైః? (హితో.)

వ్యాధి ఉన్నవానికి ఔషధం హితకారి కాని వ్యాధిలేనివానికి దానితో ఏం ప్రయోజనం?

శక్యాశక్యపరిసంఖ్యానశూన్యాః ప్రాయేణ స్వార్థతృషః (హ.చ. 3ఆ.)

స్వార్థంపై ఆత్యాశకలవాళ్లు సాధారణంగా సాధ్యాసాధ్యాలను విచారించరు.

శతం దద్యాన్న వివదేత్.

నూరిచ్చైనా సరే వివాదం మానుకోవాలి.

శతం విహాయ భోక్తవ్యమ్.

ఎన్ని పనులున్నా పనిలి ముందు భోజనం చేయాలి.

శత్రోరపి గుణా వాచ్యాః

శత్రువులోనైనా సరే మంచిగుణాలు ఉంటే ప్రశంసించాలి.

శత్రోరపి న పాతనీయా వృత్తిః. (చా.నీ. 6-80)

శత్రువు బ్రతుకుచెరువునైనా సరే నాశనం చేయగూడదు.

శనైః శైలోఽపి చూర్ణ్యతే

మెల్లిమెల్లిగా పర్వతాన్నైనా పొడిచేయవచ్చు.

శరీరం క్షణవిధ్వంసి కల్పాంతస్థాయినో గుణాః

శరీరం క్షణభంగురమైనది. గుణాలు కల్పాంతంవరకూ ఉండేవి,

శరీరం వ్యాధిమందిరమ్.

శరీరం వ్యాధులకు నిలయం.

శరీరమాద్యం ఖలు ధర్మసాధనమ్. (కు.సం.5-33)

శరీరమే ముఖ్యమైన ధర్మసాధనం.

శాంతిఖడ్గః కరే యస్య కిం కరిష్యతి దుర్జనః? (మ.భార. 5-1-55)

శాంతిఖడ్గం చేతఉన్నవాణ్ణి దుష్టుడు ఏం చేయగలుగుతాడు ?

శాకాయ వా స్యాల్లవణాయ వా స్యాత్

శాకానికో, లవణానికో ఉపయోగపడుతుంది. (కొద్ది లాభాన్నైనా ఉపేక్షించ గూడదు.)

శామ్యేత్ ప్రత్యపకారేణ నోపకారేణ దుర్జనః (కు.సం. 2-)

నీచుడు ఉపకారంతో కాక అపకారంతోనే శాంతిస్తాడు.

శాస్త్రం సునిశ్చితధియామపి చింతనీయమ్.

ఎంత మేధావులైనా శాస్త్రాన్ని తరచూ మననం చేస్తూనే ఉండాలి.

శాస్త్రం హి నిశ్చితధియాం క్వ న సిద్ధిమేతి? (శి.వ. 5-47)

నిశ్చితబుద్ధిగలవాళ్ల పాండిత్యం ఎక్కడ సాఫలాన్ని పొందదు?

శాస్త్రపూతం వదేద్వాక్యమ్.

శాస్త్రబద్ధమై పవిత్రమైన వాక్కునే పలకాలి.

శాస్త్రాణ్యధీత్యాపి భవంతి మూర్ఖాః

శాస్త్రాలు చదివికూడా మూర్ఖులౌతారు.

శాస్త్రేషు హీనాః కవయో భవంతి.

శాస్త్రపాండిత్యం లేనివాళ్లు కవులౌతా(రా?)రు.

శిక్షతే క్షౌరకర్మాయం స్నిగ్ధే ఖర్వాటమూర్ధని. (హా.లో.)

నున్నని బట్టతలపై క్షౌరం చేయడం నేర్చుకుంటున్నాడట.

శిరో నాస్తి శిరోవ్యథా.

తలే లేదు. తలనొప్పట.

శిలాపి తనుతాం యాతి ప్రపాతేనార్ణసో ముహుః. (బు.చ. 26-63)

నీళ్ల తాకిడికి శిలకూడా అరిగి చిన్నదౌతుంది.

శివమస్తు సర్వజగతః.

లోకానికంతకూ మంగళమగుగాక!

శిష్యాపరాధే గురోర్దండః

శిష్యుడు తప్పుచేస్తే గురువును దండించాలి.

శీర్షే సర్పో, దేశాంతరే వైద్యః

తలపైన పాము ఎంతోదూరంలో వైద్యుడు.

శీలం పరం భూషణమ్. (సు.త్రి. 1-83)

శీలమే ఉత్తమమైన అలంకారం.

శీలం ప్రధానం పురుషే (మ.భార. 5-2-48)

పురుషునికి శీలమే ప్రధానం.

శీలం హి విదుషాం ధనమ్.

విద్వాంసులకు శీలమే ధనం.

శుచి మనో యద్యస్తి తీర్థేన కిమ్?

మనస్సు శుచిగా ఉంటే ఇక తీర్థాల్లో స్నానమెందుకు?

శుద్ధా హి బుద్ధిః కిల కామధేనుః.

పవిత్రమైన బుద్ధి కామధేనువే.

శుభకృన్న హి సీదతి.

మంచిపనులు చేసేవాడు కష్టాల్లో ఎప్పుడూ చిక్కుకోడు.

శుభస్య శీఘ్రమశుభస్య కాలహరణమ్.

శుభకార్యానికి త్వరగా పూనుకోవాలి. అశుభకార్యానికి ఆలస్యం చేయాలి.

శుష్కవైరం వివాదం చ న కుర్యాత్ కేనచిత్సహ.

అనవసరంగా ఎవ్వరితోనూ శత్రుత్వంకాని, వివాదంకాని పెట్టుకోగూడదు.

శూరస్య మరణం తృణమ్.

వీరునికి మరణం గడ్డిపోచతో సమానం.

శేషం కోపేన పూరయేత్.

సమాధానం చెప్పలేనప్పుడు కోపంతో పూరించాలి.

శ్మశానశూలస్య న యూపసత్క్రియా (కు.సం. 5-73)

శ్మశానంలో పాతే కర్రకు యూపస్తంభానికి లభించే గౌరవం లభించదు. కదా!

శ్రద్దధానః శుభాం విద్యామాదదీతావరాదపి.

పవిత్రమైన విద్యను చిన్నవానినుండైనా శ్రద్ధతో నేర్చుకోవాలి.

శ్రద్ధాళుర్భ్రాతురంగాని చందనేష్వప్యరోచకీ. (అ.రా. 7-142)

సోదరుని ఆలింగనభాగ్యాన్ని పొందినవాడు చందనాదులను కూడా ఒల్లడు.

శ్రయేన్మహాంతం మహత్త్వాయ.

గొప్పదనంకోసం గొప్పవాణ్ని ఆశ్రయించాలి.

శ్రియం చ వా ఏష సంవిదం చ గృహాణామశ్నాతి యః పూర్వోఽతిథేరశ్నాతి (అథ.వే. 9-6-3)

ఇంటికివచ్చిన అతిథికంటే ముందుగానే భోజనం చేసే వ్యక్తి లక్ష్మిని, జ్ఞానాన్ని పోగొట్టుకుంటాడు.

శ్రియం హ్యవినయో హంతి జరా రూపమివోత్తమమ్. (మ.భార. 5-2-12)

ముసలితనం సౌందర్యాన్ని హరించినట్లుగా అవినయం సంపదను హరిస్తుంది.

శ్రీమతామాపదః కుతః?

శ్రీమంతులకు ఆపదలెక్కడివి?

శ్రుతమఫలం దుర్వినీతస్య (ఆర్య 110)

వినయం లేనివాని విద్య వ్యర్థం.

శ్రుతేన కిం యో న చ ధర్మమాచరేత్

ధర్మాన్ని ఆచరించనప్పుడు పాండిత్యముండి ఏం ప్రయోజనం ?

శ్రేయసి కేన తృప్యతే? (శి.వ. 1-29)

ఎంత అభ్యుదయం కలిగినా ఎవరికి తృప్తి ఉంటుంది?

శ్రేయాంసి బహువిఘ్నాని.

మంచిపనులకు అన్నీ విఘ్నాలే.

శ్రేయాన్ స్వధర్మో విగుణః

చెడ్డదైనా స్వధర్మమే శ్రేష్ఠమైనది.

శ్లోకః న ఏవ సుభగశ్చిత్తం సక్తం హి యత్ర రసికస్య (విశ్వ.చం. 590)

సహృదయుని మనస్సును ఆకర్షించిన శ్లోకమే హృద్యమైనది.

శ్వః కార్యమద్య కుర్వీత (మ.భార.;శాంతి; 175-15)

రేపటిపనిని ఈ రోజే చేయాలి.

శ్వా యది క్రియతే రాజా స కిం నాశ్నాత్యుపానహమ్?

కుక్కను రాజు చేస్తే అది చెప్పులు నాకటం మానుతుందా?

షట్కర్ణో భిద్యతే మంత్రః

ముగ్గురికి తెలిస్తే రహస్యం దాగదు.

షణ్ణాం రసానాం లవణం ప్రధానమ్.

ఆరురసాల్లో ఉప్పు ప్రధానమైనది.

సంగః కస్య హి న స్వదేత మనసే మాధ్వీకమృద్వీకయోః? (విశ్వ.చం. 4)

తేనె, ద్రాక్ష–ఈరెంటి మేళవింపు ఎవరికి రుచించదు?

సంగచ్ఛధ్వం సంవదధ్వం సం వో మనాంసి జానతామ్. (ఋగ్వే.)

ఏకసూత్రంపై నడవండి. ఏకసూత్రంగా ఆలోచించండి.

సంతోషతుల్యం ధనమస్తి నాన్యత్. (పం.తం.)

సంతృప్తితో సమానమైన ధనం ఉండదు.

సంతోషాన్న పరం సుఖమ్.

సంతోషంకన్నా ఉత్తమమైన సుఖం లేదు.

సందీప్తే భవనే తు కూపఖననం ప్రత్యుద్గమః కీదృశః? (సు.త్రి. 3-75)

ఇల్లు కాలిపోతూఉన్నప్పుడు బావి తవ్వే ప్రయత్నం చేస్తే ఎట్లా ఉంటుంది?

సంపత్తౌ చ విపత్తౌ చ మహతామేకరూపతా.

సంపద వచ్చినా, ఆపద వచ్చినా మహాత్ములు ఒకరీతిగానే ఉంటారు.

సంపత్సంపదం, విపద్విపదమనుబధ్నాతి (కాదం.)

సంపదవెంట సంపదా, ఆపదవెంట ఆపదా వస్తూఉంటాయి.

సంపన్నతరమేవాన్నం దరిద్రా భుంజతే సదా (మ.భార. 5-2-50)

దరిద్రులెప్పుడూ ధనికులకన్నా మంచి భోజనమే చేస్తారు.

సంపూర్ణకుంభో న కరోతి శబ్దమ్.

నిండుకుండ శబ్దం చేయదు.

సంప్రధార్య చ కుర్వీత న వేగేన సమాచరేత్ (మ.భార. 5-2-)

ఏ పనినైనా బాగా నిర్ణయించుకొని చేయాలి. తొందరపాటుతో చేయ గూడదు.

సంభావితస్య చాకీర్తిర్మరణాదతిరిచ్యతే.

నలుగురిలో గౌరవం ఉన్నవానికి అప్రతిష్ఠకన్నా మరణమే మేలు.

సంవాదినో్య మేధావినాం బుద్ధయః.

ప్రతిభావంతుల ఆలోచనల్లో పోలికలుంటాయి.

సంవృతాన్యేవ శోభంతే శరీరాణి కులాని చ. (క్షేమేంద్రుడు)

శరీరమూ, కులమూ (కులకళంకమూ) దాచిఉంచినపుడే శోభిస్తాయి.

సంశయాత్మా వినశ్యతి. (భ.గీ.)

ఎప్పుడూ అనుమానపడేవాడు చెడిపోతాడు.

సంసారోఽయమతీవ విచిత్రః. (భ.గో.)

ఈ ప్రపంచం చాలా విచిత్రమైనది.

సగోత్రాయ దుహితరం న ప్రయచ్ఛేత్ మాతుశ్చ యోనిసంబంధేభ్యః (ఆ.ధ.సూ.)

సగోత్రికునికి, తల్లిద్వారా సంబంధంకలవానికి కన్యను ఈయగూడదు.

సజ్జనారాధనం ధనమ్.

సజ్జనులను ఆరాధించడమే సంపద.

స జాతో యేన జాతేన యాతి వంశః సమున్నతిమ్.

వంశగౌరవాన్ని కలిగించేవాని జన్మమే సార్థకమైన జన్మం.

సతాం సద్భిః సంగః కథమపి హి పుణ్యేన భవతి. (ఉత్త.చ; మహా.చ.)

ఏదో ఒక పుణ్యవిశేషం వల్లకాని సజ్జనులకు సజ్జనులతో సమాగమం కలుగదు.

సతాం హి ప్రియంవదతా కులవిద్యా (హ.చ. 1ఆ.)

అందరితో ప్రియంగా మాట్లాడడం సజ్జనులకు కులవిద్య.

సతాం హి వాణీ గుణమేవ భాషతే (కిరా. 14-11)

సజ్జనులు మంచిని గురించే మాట్లాడుతారు.

సతి కుడ్యే చిత్రమ్.

గోడ ఉంటేనే బొమ్మ గీయడం.

సతి మిత్రే ధనాధీశే చర్మ ప్రావరకో హరః

కుబేరుడు స్నేహితుడైనా శివునికి చర్మమే వస్త్రం.

సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్ (మ.స్మృ. 4-138)

సత్యం పలకాలి. ప్రియం పలకాలి.

సత్యం వద. (తైత్తి.)

సత్యమే పలుకు.

సత్యమేవ జయతే నానృతమ్. (ముండకో.)

సత్యమే జయిస్తుంది. అసత్యం జయించదు.

సత్యాన్న ప్రమదితవ్యమ్. (తైత్తి.)

సత్యమార్గంనుండీ తప్పగూడదు.

సత్రే భుక్తిర్మఠే నిద్రా.

సత్రంలో భోజనం. మఠంలో నిద్ర.

సత్సంగతిః కథయ కిం న కరోతి పుంసామ్?

సత్సాంగత్యంవల్ల మానవులకు కలగని లాభమేమిటో చెప్పండి.

సదర్పో హ్యురగః కీటైర్బహుభిర్నశ్యతే ధ్రువమ్. (హితో. 3-95)

ఎంత బలంకల సర్పమైనా చలిచీమలకు చిక్కి తప్పక చస్తుంది.

సద్యః ఫలతి కవిత్వమ్.

కవితావిద్య వెంటనే ఫలిస్తుంది.

సద్యః ఫలతి సంగీతమ్.

సంగీతవిద్య వెంటనే ఫలిస్తుంది.

సద్విద్యా యది కిం ధనైః?

చక్కని విద్య ఉంటే ఇతరసంపదలతో ప్రయోజనమేమిటి?

సన్నిమిత్తే వరం త్యాగో వినాశే నియతే సతి (హితో. 1-47)

నాశం తప్పనిసరి ఐనప్పుడు మంచికోసం త్యాగం చేయడం మంచిది.

న పుత్రో యస్తు భక్తిమాన్. (వం.తం. 1-15)

తల్లిదండ్రులపై భక్తి గలవాడే పుత్రుడు.

సమానశీలవ్యసనేషు సఖ్యమ్.

ఒకే స్వభావం, ఒకే అలవాటు ఉన్నవాళ్లకే స్నేహం కుదురుతుంది.

సమూలం వృక్షముత్పాట్య శాఖాశ్ఛేత్తుం కుతః శ్రమః?

చెట్టునే సమూలంగా నరికిన తరువాత కొమ్మలను నరికివేయడం ఏమంత కష్టం?

సర్పో దశతి కాలేన దుర్జనస్తు పదే పదే

సర్పం ఎప్పుడో ఒకప్పుడు కాటేస్తుంది కాని దుర్జనుడు మాటిమాటికీ కాటేస్తుంటాడు.

సర్వం బలవతః పథ్యమ్.

బలవంతునికి అన్నీ పథ్యమే.

సర్వం శూన్యం దరిద్రస్య (మృచ్ఛ. 1అం.)

దరిద్రునికి లోకమంతా శూన్యమే.

సర్వః ఖలు భవతి లోకః సుఖసంస్థితానాం చింతాయుక్తః (మృచ్ఛ. 10-15)

లోకంలో అందరూ క్షేమంగా ఉన్నవాళ్లను గురించే ఆలోచిస్తారు.

సర్వః ప్రాయో భజతి వికృతిం భిద్యమానే ప్రతాపే (మహా.చ. 2-4)

అధికారం పోయినప్పుడు తరచుగా అందరూ మారిపోతారు.

సర్వః సగంధేషు విశ్వసితి. (అభి.శా. 5అం)

ప్రతివాడూ తనవాళ్లను నమ్ముతాడు.

సర్వః ప్రియః ఖలు భవత్యనురూపచేష్టః (శి.వ. 5-6)

తమమాదిరిగా ప్రవర్తించేవాళ్లంటే జనులకు చాలా ఇష్టం.

సర్వః సర్వత్ర నందతు (విక్ర.)

అందరూ అంతటా ఆనందంతో ఉందురుగాక!

సర్వః స్వార్థం సమీహతే (శి.వ.)

ప్రతివాడూ స్వప్రయోజనాన్నే కోరుకుంటాడు.

సర్వజ్ఞస్యాప్యేకాకినో నిర్ణయాభిగమో దోషాయ

సర్వజ్ఞుడైనా ఒంటరిగా నిర్ణయం తీసుకోవడం తప్పు.

సర్వత్ర సుఖీ భవతు లోకః (క.సా.)

జనులందరికీ అంతటా సుఖం కలుగుగాక !

సర్వత్ర సంపదః సంతు నశ్యంతు విపదః సదా (క.భా. 1-25)

అంతటా సంపదలు విలసిల్లుగాక ! ఆపదలెల్లప్పుడు నశించుగాక !

సర్వత్రౌదరికస్య అభ్యవహార్యమేవ విషయః (వి.క్ర.)

తిండిపోతు ఎప్పుడూ తిండిని గురించే ఆలోచిస్తాడు.

సర్వథా సుకరం మిత్రం దుష్కరం ప్రతిపాలనమ్ (వా.రా. 4432-7)

మిత్రులను సంపాదించుకోవటం సులభమే కాని రక్షించుకోవడం కష్టం.

సర్వమతిమాత్రం దోషాయ (ఉత్త.చ. 6అం.)

అవధి మించితే ఏదైనా చేటుకే.

సర్వముత్పాది భంగురమ్ (హితో.)

పుట్టిన ప్రతిదీ గిట్టేదే.

సర్వశూన్యా దరిద్రతా (వి.చ.)

దారిద్ర్యంతో బాధపడేవానికి అంతా శూన్యమే.

సర్వస్తరతు దుర్గాణి

అందరూ దుఃఖాలను అధిగమింతురుగాక!

సర్వారంభాస్తండులప్రస్థమూలాః

మానవుని ప్రయత్నాలన్నీ నాలుగుమానికల బియ్యంకోసమే (కోటివిద్యలు కూటికొరకే)

సర్వే గుణాః కాంచనమాశ్రయంతి. (సు.త్రి.)

అన్నిగుణాలు ధనాన్ని (ధనమున్న వాణ్ణి) ఆశ్రయిస్తాయి,

సర్వే జనాః సుఖినో భవంతు!

జనులందరికీ సుఖం కలుగుగాక!

సర్వే జనాః స్వజనం ప్రశంసంతి. (జా.పరి. 1అం)

అందరూ తమవాళ్లనే పొగడుతుంటారు.

సర్వే భద్రాణి పశ్యంతు

అందరికీ శుభాలు కలుగుగాక!

సర్వేషు సౌఖ్యేష్వశనం ప్రధానమ్.

అన్నిసౌఖ్యాలలో భోజనసౌఖ్యం ప్రధానమైనది.

సర్వో వా ఏష జగ్ధపాప్మా యస్యాన్నమశ్నాతి. (అథ.వే. 9-5-8)

ఎవని అన్నాన్ని ఇతరులుకూడా అనుభవిస్తారో వాని పాపాలన్నీ తొలగి పోతాయి.

సహసా విదధీత న క్రియామ్ (కిరా.2-30)

తొందరపడి ఏ పని చేయగూడదు.

సహస్రాధికమూల్యో హి హస్తీ జీవన్ మృతోఽపి వా (పా.లో. 52)

ఏనుగు చచ్చినా, బ్రతికినా వెయ్యిరూపాయలకు పైగానే విలవచేస్తుంది.

సహస్రేషు చ పండితః.

వేలమందిలో ఒక పండితుడుంటాడు.

స హి భవతి దరిద్రో యస్య తృష్ణా విశాలా.

అంతులేని ఆశలు ఉన్నవాడే దరిద్రుడు.

సాక్షః పురుషః వరేణ చేన్నీయతే మార్గమక్షిభ్యాం న పశ్యతి.

ఇతరులు తనకు దారిచూపుతూ తీసుకుపోతూ ఉంటే కన్నులున్నా మార్గాన్ని చూడడు.

సాక్షరా విపరీతాశ్చేద్రాక్షసా ఏవ కేవలమ్.

చదువుకున్నవాళ్లకు విపరీతబుద్ధి పుడితే రాక్షసులే ఔతారు. (సాక్షరా శబ్దాన్ని తలక్రిందులుచేస్తే రాక్షసా అని ఔతుంది.)

సాక్షిమన్న్యాసో నిర్యాతయితవ్యః (స్వ.ద. ౯అం)

న్యాసాన్ని (deposit దాచిపెట్టిన వస్తువును) సాక్షులముందు తిరిగి ఇవ్వాలి.

సాగరముజ్ఝిత్వా కుత్ర వా మహానద్యవతరతి? (అభి.శా.౭అం.)

మహానది సముద్రానికి తప్ప మరెక్కడికి చేరుకుంటుంది?

సాధవో న హి సర్వత్ర

అంతటా సజ్జనులుండరు.

సాధుః కస్య న సమ్మతః? (క్షేమేంద్రుడు)

సజ్జనుడంటే ఎవరు ఇష్టపడరు.

సాధూనాం దుర్జనాద్భయమ్.

దుర్జనులవల్ల సజ్జనులకు భయం ఉంటుంది.

సాధ్వాచారః సాధునా ప్రత్యుపేయః (మ.భార. 5-5)

మంచివానితో మంచితనంతో వ్యవహరించాలి.

సానుకూలే జగన్నాథే విప్రియః సుప్రియో భవేత్

భగవంతుడు అనుకూలంగా ఉంటే శత్రువుకూడా మిత్రుడౌతాడు.

సాహిత్యసంగీతకళావిహీనః సాక్షాత్పశుః పుచ్ఛవిషాణహీనః (సు.త్రి. 2-12)

సంగీతసాహిత్యకళలు తెలియనివాడు తోక, కొమ్ములు లేని పశువే.

సా విద్యా యా విముక్తయే.

ముక్తిని ప్రాప్తింపజేసేదే నిజమైన విద్య.

సింహోఽపి కార్యే సంప్రాప్తే ప్రవర్తేత సృగాలవత్ (హి.లో. 83)

అవసరమైనప్పుడు సింహంకూడా నక్కమాదరిగా ప్రవర్తించాలి.

సిక్తమూలస్య వృక్షస్య ఫలం శాఖాసు దృశ్యతే

వేరుకేమో నీళ్లుపోయడం, కొమ్మలకేమో పండ్లు రావడం.

సిద్ధమన్నం పరిత్యజ్య భిక్షామటతి దుర్మతిః

అవివేకి సిద్ధాన్నం వదలిపెట్టి బిచ్చమెత్తుకోవడానికి పోతాడు.

సుకవితా యద్యస్తి రాజ్యేన కిమ్?

మంచి కవితాసంపద ఉంటే రాజ్యసంపద ఎందుకు?

సుకృతీ గతాయుః

పుణ్యాత్ములు కొద్దికాలమే జీవిస్తారు.

సుఖం హి దుఃఖాన్యనుభూయ శోభతే (మృచ్ఛ. 1-10)

దుఃఖాలను అనుభవించినతరువాత కలిగే సుఖమే ఆనందాన్ని కలిగిస్తుంది.

సుఖదుఃఖే మనుష్యాణాం చక్రవత్ పరివర్తతః (మ.భార;శాంతి. 174-19)

మానవుల సుఖదుఃఖాలు చక్రంమాదిరిగా తిరుగుతూ ఉంటాయి.

సుఖముపదిశ్యతే పరస్య (కాదం.)

ఇతరులకు ఉపదేశించటం సులభం.

సుఖస్య దుఃఖస్య న కోఽపి దాతా.

సుఖానికీ, దుఃఖానికీ ఎవరూ కారకులు కారు.

సుఖాభిలాషీ స్త్రీస్వభావః

సుఖాలు కోరుకోవటం స్త్రీస్వభావం.

సుఖార్థినః కుతో విద్యా?

సుఖం కోరేవానికి విద్య ఎట్లా అబ్బుతుంది?

సుఖార్థీ వా త్యజేద్విద్యాం విద్యార్థీ వా త్యజేత్సుఖమ్. (మ.భార. 5-8-)

సుఖం కావాలనుకుంటే విద్యను వదులుకోవాలి. విద్య కావాలనుకుంటే సుఖాన్ని వదులుకోవాలి.

సుతప్తమపి పానీయం శమయత్యేవ పావకమ్.

మసలే వేడినీళ్లుకూడా నిప్పును చల్లార్చగలుగుతాయి.

సుతసంభవే యౌవనవినాశనం న ఖలు ఖేదాయ (ఆ.సప్త.)

సంతానంవల్ల కలిగే యౌవనవినాశం బాధను కలిగించదు.

సుదుర్లభాః సర్వమనోరమా గిరః (కిరా. 14-5)

అందరినీ సంతోషపెట్టేట్లుగా మాట్లాడడం కష్టం.

సుపుత్రః సప్తమో రసః

మంచికుమారుడు ఏడవ రసం.

సుప్రజ్ఞమపి చేచ్చూరమృద్ధిర్మోహయతే నరమ్.

ఐశ్వర్యం ఎంత బుద్ధిమంతుడైన ధీరుడైనా మోహంలో పడవేస్తుంది.

సులభాపరాధః పరిజనో నామ (ప్ర.నా. 1అం.)

సేవకులు తరచూ ఏదో తప్పు చేస్తూనే ఉంటారు.

సులభం ప్రతిజన్మ జీవితం హృదయం ధర్మరతం హి దుర్లభమ్.

(జా హ. 4-42)

ప్రతిజన్మలోనూ మానవుడిగా జన్మించవచ్చు. కాని ధర్మబుద్ధిగల హృదయంతో జన్మించడం కష్టం.

సులభా రమ్యతా లోకే దుర్లభం హి గుణార్జనమ్ (కిరా. 11-11)

అందాన్ని సులభంగా పొందవచ్చు. కాని గుణాలను ఆర్జించడం చాలా కష్టం.

సుశిక్షితోఽపి సర్వ ఉపదేశదర్శనే న నిపుణో భవతి. (పి.క్ర.)

ఎంత సుశిక్షితులైనా బోధించగల నైపుణ్యం అందరికీ ఉండదు.

సేతౌ సైకతలింగేన వినష్టం తామ్రభాజనమ్.

సముద్రస్నానానికి వెళ్లి ఇతరులను చూసి తానకూడా ఇసుకతో లింగాన్ని చేస్తూ తన రాగిచెంబు పోగొట్టుకున్నాడట.

సేవాధర్మః పరమగహనః (సు.త్రి. 1-57)

సేవాధర్మం చాలా కష్టమైనది.

సేవాదానం తు నిష్ఫలమ్.

పని చేయించుకొని దానంచేయడంవల్ల ఫలితం ఉండదు.

సేవావృత్తేః పరమిహ పరం పాతకం నాస్తి కించిత్ (యశ.చం. 1ఆ.)

పరులసేవ చేస్తూ బ్రతకడంకన్నా మరో పాపం ఉండదు.

సోత్సాహస్య హి లోకేషు న కించిదపి దుర్లభమ్ (వా.రా. 4-1-121)

లోకంలో ఉత్సాహవంతునికి దుర్లభమైనదంటూ ఉండదు.

సోఽర్థో యో హస్తే (గా.సప్త.)

చేతిలో ఉన్న ధనమే ధనం.

స్తోత్రం కస్య న తుష్టయే?

ప్రశంస ఎవరికి ఆనందాన్ని కలిగించదు?

స్త్రియః శ్రియో గృహస్యోక్తాః (మ.భార. 5-6-11)

స్త్రీ ఇంటికి లక్ష్మి.

స్త్రీ పుంవచ్చ ప్రభవతి యదా తద్ధి గేహం వినష్టమ్

స్త్రీ పురుషునిలాగా ప్రవర్తిస్తే ఆ ఇల్లు నాశనమైనట్లే.

స్త్రీవిత్తమధమాధమమ్.

స్త్రీమూలంగా వచ్చే ధనం మరీ తుచ్ఛమైనది.

స్త్రీషు కష్టోఽధికారః. (విక్ర. 3-1)

స్త్రీలపై అధికారం నెరపడం కష్టం.

స్థానస్థితః కాపురుషోఽపి సింహః

మంచి స్థానంలో ఉంటే అల్పుడుకూడా సింహమౌతాడు.

స్థితస్య గతిశ్చింతనీయా

ఉన్నదానికి మార్గమాలోచించాలి.

స్నిగ్ధజనసంవిభక్తం హి దుఃఖం సహ్యవేదనం భవతి (అభి.శా. 3అం.)

తన దుఃఖాన్ని స్నేహితులు పంచుకున్నప్పుడు దానిని భరించవచ్చు.

స్థిరతరాణి యశాంసి, న జీవితమ్. (సు.త్రి. 41)

కీర్తి స్థిరమైనది. జీవితం కాదు.

స్పర్ధయా వర్ధతే బుద్ధిః

స్పర్ధవల్ల బుద్ధి పెరుగుతుంది.

స్యాద్వపుః సుందరమపి శ్విత్రేణైకేన దుర్భగమ్.

శరీరం ఎంత అందంగా ఉన్నా ఒక్క బొల్లిమచ్చతో ఎంతో వికారంగా కనిపిస్తుంది.

స్రజమపి శిరస్యంధః క్షిప్తాం ధునోత్యహిశంకయా

గుడ్డివాడు తన తలపై పడిన పూలమాలనుకూడా పాము అనుకొని తీసి వేస్తాడు.

స్రవంతి హి సురాభాండాత్ సురాయా ఏవ బిందవః (పం.లో. 38-2)

కల్లుకుండనుండి కల్లుచుక్కలే పడతాయి.

స్వం వ్రణమక్షి న పశ్యతి శశిని కళంకం నిరూపయతి.

తన కంటిలోని కురుపును చూడలేడుకాని చంద్రునిలోని కళంకాన్నిమాత్రం చూడగలడు.

స్వకే గేహే కుక్కురో౽పి తావచ్చండో భవతి. (మృచ్ఛ. 1అం.)

తన యింట్లో కుక్క కూడా ప్రతాపం చూపుతుంది.

స్వగృహే పాయసం త్యక్త్వా భిక్షామటతి దుర్మతిః

తెలివిమాలినవాడు తన యింట్లో ఉన్న పాయసాన్ని వదలిపెట్టి బయట బిచ్చమెత్తుకోవటానికి పోతాడు.

స్వగృహే పూజ్యతే మూర్ఖః

మూర్ఖుడు తన యింట్లోనే గౌరవింపబడతాడు.

స్వదేశే పూజ్యతే రాజా

రాజు తనదేశంలో పూజింపబడుతాడు.

స్వధర్మే నిధనం శ్రేయః, పరధర్మో భయావహః (భ.గీ.)

స్వధర్మాన్ని అనుసరిస్తూ మరణించినా మేలే. పరధర్మం మాత్రం భయంకరం.

స్వభావసుందరం వస్తు న సంస్కారమపేక్షతే

సహజంగానే సుందరమైన వస్తువుకు అలంకారం అవసరం లేదు.

స్వయంవిచారశూన్యో హి ప్రసిద్ధ్యై రజ్యతే జనః (యశ.చం.)

స్వయంగా ఆలోచించే శక్తి లేనివాళ్లు కేవలం ప్రసిద్ధివల్ల ఆనందిస్తారు.

స్వర్థే కో వా న పండితః ?

అవసరం పడనప్పుడు అందరూ ప్రజ్ఞావంతులే.

స్వాజ్ఞానజ్ఞానినో విరళాః (వై.శ;నీల.)

తమ అజ్ఞానాన్ని తెలుసుకోగలిగినవాళ్లుమాత్రం చాలాతక్కువగా ఉంటారు.

స్వాధ్యాయప్రవచనాభ్యాం న ప్రమదితవ్యమ్. (తైత్తి.)

అధ్యయనాధ్యాపనవిషయాల్లో ఏమరుపాటు కూడదు.

స్వాధ్యాయాన్మా ప్రమదః. (తైత్తి.)

స్వాధ్యాయవిషయంలో ఏమరుపాటు కూడదు.

స్వాపతేయకృతే మర్త్యాః కిం కిం నామ న కుర్వతే?

మానవులు డబ్బుకోసం ఏమేం చేయరు?

స్వామినాధిష్ఠితః శ్వాపి కిం న సింహాయతే ధ్రువమ్. (హితో. 3-95)

ప్రభువు తనను వాహనంగా గ్రహిస్తే కుక్కకూడా సింహమౌతుంది

స్వార్థాత్సతాం గురుతరా ప్రణయిక్రియైవ (విక్ర. 4-31)

సజ్జనులకు స్వార్థంకన్నా మిత్రకార్యమే మిన్న.

హంతి విద్యామనభ్యాసః

మననం చేయకపోతే విద్య నశించిపోతుంది.

హతం జ్ఞానం క్రియాహీనమ్.

ఆచరణంలేని కేవలజ్ఞానం వ్యర్థం.

హత్వా నృణాం సహస్రం పశ్చాద్వైద్యో భవేత్ సిద్ధః. (క.వి. 9-4)

ఎంతోమందిని చంపితేగాని మంచివైద్యుడు కాలేడు.

హరిం భయార్తాః ప్రపద్యంతే

ఆపద వచ్చినప్పుడే జనులు భగవంతుణ్ని శరణు వేడుకుంటారు.

హసద్భిః క్రియతే కర్మ రుదద్భిరనుభూయతే.

నవ్వుతూ ఏవో పనులు చేస్తారు. ఏడుస్తూ వాటి ఫలితాలను అనుభవిస్తారు.

హస్తసంయతో, ముఖసంయతః, ఇంద్రియసంయతః స ఖలు మనుష్యః

(మృచ్ఛ. 8-47)

కాయసంయమం, వాక్సంయమం, ఇంద్రియసంయమం—ఈ మూడూ ఉన్న వాడే మనుష్యుడు.

హస్తస్పర్శో హి మాతౄణామజలస్య జలాంజలిః (ప్ర.నా. 3-12)

మాతృదేవి హస్తస్పర్శ దప్పిగొన్నవానికి నీటిదోసిలివంటిది.

హితం మనోహారి చ దుర్లభం వచః (కిరా. 1-4)

హితకరమూ, మనోహరమూ ఐన వాక్కు దుర్లభం.

హితమర్థం న విదంతి దైవదష్టాః? (మ.సు.సం.21)

దైవం వక్రించినవాళ్లకు హితమేదో తెలియదు.

హిమవతి దివ్యౌషధయః శీర్షే తు సర్పః సమావిష్టః

తలపై సర్పం కూర్చుంది. హిమవత్పర్వతంపైనేమో ఓషధులున్నాయి.

హిమవద్గంతుకామస్య సాగరాగమనోపమమ్.

హిమవత్పర్వతానికి వెళ్లదలచుకొని సముద్రంవైపు వచ్చినాడట.

హిరణ్యమేవార్జయ నిష్ఫలా గుణాః

ధనమే సంపాదించు. గుణాలు వ్యర్థమే.

హీనసేవా న కర్తవ్యా కర్తవ్యో మహదాశ్రయః

నీచులను సేవించగూడదు. గొప్పవాళ్లనే ఆశ్రయించాలి.

హుతం చ దత్తం చ తథైవ తిష్ఠతి. (క.భా. 1-22)

హోమమూ, దానమూ నాశంలేనివి.

హృతనయనో హి విషాదీ న విషాదీ భవతి జాత్యంధః

కండ్లు పోగొట్టుకున్నవానికే దుఃఖంకానీ పుట్టుగుడ్డికి దుఃఖమెక్కడిది?

❀❀

సంకేతసూచి

అ.రా.	అనర్ఘరాఘవం
అ.శా.; అభి.శా.	అభిజ్ఞానశాకుంతలం
అప్ప; అప్ప.దీ.	అప్పయదీక్షితులు
అభి.మా.	అభినవరత్నమాల
ఆ.చూ.	ఆశ్చర్యచూడామణి
ఆ.గృ.సూ.	ఆపస్తంబగృహ్యసూత్రాలు
ఆ.ధ.సూ.	ఆపస్తంబధర్మసూత్రాలు
ఆ.స.	ఆర్యాసప్తశతి
ఈశో.	ఈశోపనిషత్తు
ఉ.చ., ఉత్త.చ	ఉత్తరరామచరితం
ఋగ్వే.	ఋగ్వేదం
క.సా.	కథాసరిత్సాగరం
క.భా.	కర్ణభారం
క.వి.	కళావిలాసం
కాదం.	కాదంబరి
కిరా.	కిరాతార్జునీయం
కు.సం.	కుమారసంభవం
గ.పు.	గరుడపురాణం
చ.సం.	చరకసంహిత
చా.నీ., చా.నీ.సా.	చాణక్యనీతిసారం
చారు.	చారుచర్య

జా.ప.	జానకీపరిణయం
జా.హ.	జానకీహరణం
తం.వా.	తంత్రవార్తికం
తై.త్తి.	తైత్తిరీయోపనిషత్తు
ధ.సిం.	ధర్మసింధువు
ధమ్మ.	ధమ్మపదమ్
నీల.	నీలకంఠదీక్షితుడు
నై.చ.	నైషధీయచరితం
పం.తం.	పంచతంత్రం
ప.స్మృ.	పరాశరస్మృతి
పా.లో.	పారసీకలోకోక్తయః
పు.స్మృ.	పులస్త్యస్మృతి
ప్ర.చం.	ప్రబోధచంద్రోదయం.
ప్ర.నా.	ప్రతిమానాటకం
ప్ర.యౌ.	ప్రతిజ్ఞాయౌగంధరాయణం
బా.రా.	బాలరామాయణం.
బు.చ.	బుద్ధచరితం
బృహదా.	బృహదారణ్యకోపనిషత్తు.
భ.గీ.,	భగవద్గీత
భ.గో.,భజ.	భజగోవిందం.
భా.వి.	భామినీవిలాసం
మ.భార.,మ.భా.	మహాభారతం.
మ.భాగ.	మహాభాగవతం.

మ.భాష్య.	మహాభాష్యం.
మ.వి.	మధురావిజయం.
మ.స్తో.	మహిమ్నస్తోత్రం.
మ.స్మృ.	మనుస్మృతి.
మహా.చ.	మహావీరచరితం.
మా.పు.	మార్కండేయపురాణం.
మా.మా.	మాలతీమాధవం
మాళ.మి.	మాళవికాగ్నిమిత్రం.
ముండకో.	ముండకోపనిషత్తు.
ము.రా.	ముద్రారాక్షసం.
మృ.క; మృచ్ఛ.	మృచ్ఛకటికం.
మే.సం.	మేఘసందేశం.
యజు.	యజుర్వేదం
యశ.చం.	యశస్తిలకచంపువు
యోగ.	యోగవాసిష్ఠం.
ర.వం.	రఘువంశం.
వ.ధ.సూ.	వసిష్ఠధర్మసూత్రాలు
వా.ప.	వాక్యపదీయం.
వా.రా.	వాల్మీకిరామాయణం
వి.చ.	విక్రమార్కచరితం
విక్ర.	విక్రమోర్వశీయం
వి.స్మృ.	విష్ణుస్మృతి
విశ్వ.చం.	విశ్వగుణాదర్శచంపువు
వై.శ.	వైరాగ్యశతకం.

శత.బ్రా.	శతపథబ్రాహ్మణం.
శా.ప.	శార్ఙ్గధరపద్ధతి.
శి.వ.,శిశు.వ.	శిశుపాలవధ
స.ప.మా.	సమయోచితపద్యమాలిక
సభా.శ.	సభారంజనశతకం
సు.త్రి.	సుభాషితత్రిశతి (భర్తృహరి)
సు.నీ.	సుభాషితనీవి.
సూ.ము.	సూక్తిముక్తావళి
సౌం.ల.	సౌందర్యలహరి.
స్కాంద.	స్కాందపురాణం
స్వ.ద.	స్వప్నవాసవదత్తం.
హ.చ.	హర్షచరితం.
హితో.	హితోపదేశం.

—